నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## విలేకరులు కావలెను

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ..

పాల్వంచ రూరల్, పినపాక, మణుగూరు రూరల్, కొత్తగూడెం టౌన్,

నోట్ : అనుభవం కలిగిన వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.

జిల్లా బ్యూరో ఇంచార్జ్ మహమ్మద్ షఫీ, సెల్ : 9704743255

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...




శుక్రవారం 2, మే 2025 8 పేజీలు





# శ్రామికవర్గాన్ని రక్షించేది 'ఎర్ర జెండానే'

- ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ 'మేడే'
- చికాగో అమరవీరుల స్పూర్తితో కార్మిక, కర్షకులు రాజ్యాధికారంకోసం పోరాడాలి
- కమ్యూనిస్టులు బలపడితేనే పేదవర్గాలకు న్యాయం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- కొత్తగూడెంలో రెపరెపలాడిన 'అరుణ పతాక'
- సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు
- అరుణమయమైన కొత్తగూడెం పురవీధుల
- 283 కేంద్రాల్లో ఎగిరిన ఎర్రజెండా

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కార్మిక క్షేత్రాలు, కార్మిక వాడలు, ఉద్యోగ క్షేత్రాలు, బస్తీలు, గ్రామాల్లో ఎర్రజెండా రెపరెపలాడింది. సిపిఐ, అనుబంధ ప్రజాసంఘాలు, ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా 283 కేంద్రాల్లో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయాలు, విద్యానగర్ బైపాస్ రోడ్డు, గ్రామపంచాయతి కార్యాలయం, ఆటో, హమాలీ, సింగరేణి ప్రధాన కార్యాలయం, రైతుబజార్, భవన నిర్మాణ కార్మికుల అడ్డా తదితర ప్రధాన సెంటర్లలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మేడే జెండాను ఆవిష్కరించారు, చికాగో అమరవీరులకు నివాలులర్పించారు.

# వైద్య సిబ్బంది సేవా దృక్పథంతో పని చేయాలి

- ప్రజలకు వేగవంతంగా మెరుగైన వైద్యసేవలు అందించాలి
- గ్రామాలలో సాధారణ కాన్పులను ప్రోత్సహించేందుకు గర్భిణులకు అవగాహన కల్పించాలి
- రఘునాధపాలెం గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



ఖమ్మం, మే -01: పల్లె దవాఖానా ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వారి పట్ల సేవా దృక్పథంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం రఘునాధపాలెం మండల కేంద్రంలోని పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాధమిక వైద్యసేవలు, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణమొదలగు వివిధ అంశాలను కలెక్టర్ పరిశీలించారు.

2లో

# ఖమ్మం జిల్లా క్రీడా రంగానికి నూతన శోభ

- ఖమ్మం పటేల్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్
- నేడు భూమి పూజ చేయనున్న మంత్రి తుమ్మల
- అంతర్జాతీయ ప్రమాణాలతో ట్రాక్ నిర్మాణం
- రూ. 8.50 కోట్లతో ట్రాక్ నిర్మాణానికి శ్రీకారం
- క్రీడా సదుపాయాలు దిశగా తుమ్మల అడుగులు
- జాతీయ అంతర్జాతీయ క్రీడలకు వేదిక కానున్న ఖమ్మం
- ఖమ్మం యువత,క్రీడాకారుల్లో ఆనందోత్సాహాలు



6లో

# అంబేద్కర్ అందించిన హక్కులు కాపాడుకోవాలి : ఎమ్మెల్యే మట్టా

రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్




5లో

# శ్రామికవర్గాన్ని రక్షించేది 'ఎర్ర జెండానే'








మొదటి పేజీ తరువాయి




ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ మేడే అని అన్నారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పనివిధానంకోసం జరిగిన సమ్మె సందర్భంగా పాలకులు, యాజమాన్యం జరిపిన కాల్పుల్లో మరణించిన కార్మికుల రక్తంతో తడిసిందే ఈ ఎర్రజెండాఅని పేర్కొన్నారు. వారి అమరత్వంతోనే ఎనిమిది గంటల పనివిధానంతోపాటు అనేక కార్మిక చట్టాలు, హక్కులు ఏర్పడ్డాయని, చికాగో అమరుల స్ఫూర్తితో భారతదేశంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా జరిగిన ఉద్యమాలకు ఏలికలు దిగిరాక తప్పలేదన్నారు. బ్రిటీష్ రాజ్యంలో, ఆ తర్వాత





స్వతంత్ర భారతంలో పోరాడి, త్యాగాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను ఏకమొత్తంగా బిజెపి ప్రభుత్వం రద్దు చేసే కుట్రలకు పాల్పడుతోందని విమర్శించారు. చట్టసభల్లో ఉన్న మందబలంతో కార్మిక, ఉద్యోగ, ప్రజా, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని, లాభాల్లో నడుస్తున్న సింగరేణి గనులు, రవాణా, టెలికాం, రైల్వే, బ్యాంకులు, ఎలసి, రక్షణ రంగం, ఇస్రో లాంటి తదితర ప్రభుత్వరంగ సంస్థలను కూడా ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు అప్పణంగా కట్టబెట్టిందని విమర్శించారు. ప్రజల కోసం కాకుండా ఆర్థిక బకాసురులకు, ఆర్థిక నేరగాళ్ళగా మోడీ ప్రభుత్వం కొమ్ముకాస్తోందని ఆరోపించారు. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు ెం చ్ ్చ గొ డ్ ు త్ ా పబ్బంగడుకుంటుందేతప్ప దేశ ప్రజలకు మోడీ ప్రభుత్వం చేసింది శూన్యమని అన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అంతం చేసేలా బిజెపి వ్యవహరిస్తోందని, దీన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని, సామ్రాజ్యవాద శక్తుల చేతిలో మగ్గుతున్న శ్రమకవర్గాన్ని రక్షించేది ఎర్ర జెండానేని అన్నారు. 139వ మేడే స్ఫూర్తితో ప్రజాస్వామ్య రక్షణ, కార్మిక హక్కులు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే పోరాటాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, జి నగేష్, కందుల భాస్కర్, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి, పొలమూరి శ్రీనివాస్, దీటి లక్ష్మీపతి, బానోత్ గోవిందు, వంగ వెంకట్, అహీమ్, రమణమూర్తి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, మాచర్ల శ్రీనివాస్, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, ధర్మరాజు, యూసుఫ్, నేరెళ్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, లక్ష్మి, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి, షాహీన్, బత్తుల సత్యనారాయణ, నేరెళ్ల రమేష్, ఆరెల్లి కృష్ణ, అబ్బులు, జహీర్, విజయలక్ష్మి, సప్పిడి కోటేశ్వరరావు, షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

# చాతకొండ 6 వ బెటాలియన్ క్యాంపును సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-** లక్ష్మీదేవి పల్లి మండలం చాతకొండ 6 వ బెటాలియన్ ను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. ఈ సందర్శన లో భాగంగా కలెక్టర్ నూతనంగా శిక్షణ పొందిన ఎస్ డి ఆర్ ఎఫ్ ( స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ) 100 మంది సభ్యులతో కూడిన బృందంతో ముచ్చటించి ఆపదల సమయంలో వారు చేపట్టే చర్యలను మరియు వారి వద్ద ఉన్న పరికరాలను పరిశీలించి వాటిని ఏ విధంగా ఉపయోగించాలో అడిగి తెలుసుకున్నారు. అనంతరం బెటాలియన్ లో నూతనంగా నిర్మించిన ఓపెన్ జిమ్ ను పరిశీలించి తగు సూచనలు చేశారు. బెటాలియన్లు నూతనంగా ఏర్పాటు చేసిన మట్టితో ఇటుకల తయారు (సిఎస్ఇబి) యంత్రములు పరిశీలించి, ప్రయోగాత్మకంగా మట్టి ఇటుకలతో రోడ్డు తయారీ చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. బెటాలియన్ అభివృద్ధి పనుల గురించి బెటాలియన్ అసిస్టెంట్ కమాండర్ అబ్దుల్ రషీద్ మరియు బెటాలియన్ ఉన్నత అధికారులతో కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై డీఎస్పీ విచారణ

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలో రాయపూడి రాజేష్ ని చౌటుగూడెంనికి చెందిన రాయల సతీష్ కులం పేరుతో దూషించాడని బాధితుని ఫిర్యాదు మేరకు అశ్వాపురం సిఐ గూడ అశోక్ రెడ్డి కేసు నమోదు చేశారు. ఈ కేసు పై గురువారం మణుగూరు డిఎస్పి వంగా రవీందర్ రెడ్డి సంఘటన ప్రదేశానికి చేరుకొని ఫిర్యాదుదారునిని, సాక్షుల వాంగ్మూలం మేరకు విచారించి కేసు దర్యాప్తు చేపట్టారు. ఆయనతోపాటు అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఐదు శాతం ఆస్తి పన్ను తగ్గింపును మే 7 వరకు పెంచిన ప్రభుత్వం

## ఇల్లందు కమిషనర్ చింత శ్రీకాంత్



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు పట్టణంలోని ఇండ్ల యజమానులు తమ ఆస్తి పన్నులను ఏప్రిల్ 30 లోపు ఐదు శాతం తగ్గింపుతో చెల్లించుకోవచ్చని ప్రకటించిన ప్రభుత్వం మళ్లీ వారం రోజులపాటు పెంచిందని, దాని ప్రకారం మే 7 వరకు అవకాశం ఉంటుందని ఇల్లందు మున్సిపల్ కమిషనర్ చింతా శ్రీకాంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ చెల్లింపులకు సంబంధించి ఎర్లీ బ్రైడ్ స్కీం ద్వారా ఈ అవకాశాన్ని కల్పించిందని ఆయన పేర్కొన్నారు. సెలవు దినములో కూడా మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడ మైందని, కావున పట్టణ ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో చెల్లించి ఇల్లందు పట్టణ అభివృద్ధికి తోడ్పడ గలరని ఆయన కోరారు.

# వైద్య సిబ్బంది సేవా దృక్పథంతో పని చేయాలి

మొదటి పేజీ తరువాయి




పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు అందించనున్న వైద్య సేవలు, ఔషధ వివరాలను, గర్భిణులకు అందించు వైద్య సేవలు, రాబోయే వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు, స్థానికంగా వచ్చే రోగాలు వాటి పై వైద్య సిబ్బంది చేపట్టే నివారణ చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, డాక్టర్లు, సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి, పల్లె దవాఖానలో, ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న సేవల గురించి గ్రామ ప్రజలకు వివరించాలని, వారితో మమేకమై ప్రభుత్వపరంగా అందిస్తున్న వైద్య సేవలపై భరోసా కల్పించాలని, గ్రామ పరిధిలో ఉన్న గర్భిణీలు అనీమియాతో బాధపడకుండా ఐరన్ టాబ్లెట్లు విధిగా అందించాలని, ఏఎన్ఎంలు దగ్గర ఉండి గర్భిణీలు క్రమం తప్పకుండా ఐరన్ టాబ్లెట్లు వేసుకునే విధంగా చూడాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ప్రవర్తన విధానం మరింత మెరుగ్గా ఉండాలని,మనం ప్రజలకు సేవ చేయడం కోసం ఉన్నామనే ఆలోచనా విధానంతో పని చేయాలని, పేషెంట్లతో మర్యాదగా ప్రవర్తించడం, సేవా దృక్పథంతో పని చేయడం వైద్య శాఖలో చాలా అవసరమని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడానికి వీలు లేదని, ఆసుపత్రి సిబ్బంది సకాలంలో హాజరు కావాలని అన్నారు. ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల గురించి, ఎన్ని సాధారణ, సిజేరియన్ ఆపరేషన్లను చేసింది అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని, ఈ దిశగా మొదటి నుండే గర్భిణిలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని, ప్రసవం దగ్గరికి వచ్చిన గర్భిణీ మహిళను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేయాలని అన్నారు.మందుల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసుకొని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్కడా మందుల కొరత ఉండటానికి వీల్లేదని అన్నారు. ఆనతరం 108 అంబులెన్స్ ను పరిశీలించి సిబ్బందితో కలెక్టర్ మాట్లాడారు. ప్రజలకు వారు ప్రాథమికంగా అందించే చికిత్స విధానం అడిగి తెలుసుకున్నారు. ఇంక ఏమైనా వసతులు, వైద్య అవసరాలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మీరు రోగులకు అందించే సహాయం ఎంతో విలువైనదని వారిని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్యాధికారులు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# టీబీజీకేఎస్, టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

### జెండాను ఎగరవేసిన జాఫర్ హుస్సేన్



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం, టిఆర్ఎస్ పట్టణ కమిటీల ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు జాఫర్ హుస్సేన్ మేడే జెండాను ఎగరవేశారు. అనంతరం జాఫర్ హుస్సేన్, ఉద్యమ నాయకులు సిలివేరి సత్యనారాయణ మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో రాష్ట్రంలోని శ్రామికుల హక్కులను కాపాడుతూ ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల పట్ల చూపించిన చిత్తశుద్ధిని గుర్తు చేశారు. కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం ఆలోచించి ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేసిందని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కార్మికులు సంతోషంగా ఉన్నారని వారికి వైద్య జీవిత బీమా వంటి పథకాలతో పాటు కార్పోరేట్ దవాఖానాలో చికిత్సలు అందించారని గుర్తు చేశారు. వారసత్వ ఉద్యోగాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి అంటే దానికి కారణం భారత రాష్ట్ర సమితి అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. అంతేకాకుండా కార్మికుల కోసం గృహ లోన్లతో పాటు, దేశానికి వెలుగులు అందిస్తున్న కార్మికుల శ్రమని గుర్తించి వారి కోసం ఎన్నో సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు. పారిశ్రామిక అభివృద్ధిలో తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలబెట్టామని రాష్ట్రంలో నూతన పారిశ్రామిక విధానాలను అమలు చేసి ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించిన ఘనత తొలి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ది అని అన్నారు. బంగారు తెలంగాణ లక్ష్యంగా పనిచేస్తూ కార్మికుల సంక్షేమం కోసం పాటుపడిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని భవిష్యత్తులో రాష్ట్రంలో రానున్నది గులాబీ ప్రభుత్వమేనని రాష్ట్రంలోని కార్మికుల సమస్య పట్ల కొట్లాడి పోరాడేది కేవలం గులాబీ జెండా అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ నాయకులు మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, లలిత్ కుమార్ పాసి, ఎస్.కె చాంద్ పాషా, సుందరగిరి శ్రీను, మద్ది.మల్లేష్ యాదవ్, బజారు సత్యనారాయణ, మూల గుండ్లు ఉపేందర్, వార రమేష్, రఘువీరా రెడ్డి, బోల్ల గోపి, ఎస్కె ఇమ్రాన్ పాల్గొన్నారు.

# కార్మిక చట్టాల పరిరక్షణ ఉద్యమ దినంగా 'మేడే' నిలవాలి

### ఏఐటీయూసీ నేతలు కే.సారయ్య నజీర్ అహ్మద్




**ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)-** పేదల పక్షాన నిలబడి వారి హక్కు సాధనకై పాలకులను నిలదీసే బలమైన గొంతుక ఎర్ర జెండా అని, ఎర్ర జెండా ఎంత బలపడితే పేదలకు, శ్రామిక వర్గానికి సరైన న్యాయం జరుగుతుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్, జిల్లా కార్యవర్గ సబ్యులు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బందం నాగయ్య అన్నారు. 139వ మేడే ఉత్సవాలను సిపిఐ, ఏఐటీయూసీ కార్యాలయంలో, గనులపై జెకెఓసి, సివిల్ డిపార్ట్మెంట్ ,ఎస్ అండ్ పీసీ,సింగరేణి హస్పిటల్ ,24 ఏరియా ,కొమరయ్యవిగ్రహం,మార్కెట్ యార్డ్ ,జిసిసి గోడౌన్ ,వార్షికోత్సవాల స్థూపం ,21 పిట్, విఠల్ రావు విగ్రహం, అష్టల్ స్థూపం వద్ద,పోలంప్లి రాజీవ్ నగర్ , బస్తిలలో,తదితర ప్రాంతాల్లో ఎర్ర జెండాలను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1986లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పనివిధానంకోసం జరిగిన సమ్మె ఉద్యమంలో పాలకులు, యాజమాన్యం జరిపిన కాల్పుల్లో మరణించిన కార్మికుల రక్తంతో తడిసిందే ఈ ఎర్రజెండా అని పేర్కొన్నారు. స్వతంత్ర భారతంలో పాలకులతో పోరాడి, త్యాగాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను ఏకమొత్తంగా బిజెపి ప్రభుత్వం రద్దు చేస్తోందని, మేడే స్ఫూర్తిగా సాధించుకున్న ఎనిమిది గంటల పనిదినాన్ని, యూనియన్లు ఏర్పాటు చేసుకునే హక్కును, సమ్మె చేసే హక్కును కూడా హరించి యాజమాన్యాలకు కార్మికుల శక్తిని దోచిపెట్టే కుట్రలకు పాల్పడుతోందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చట్టసభల్లో ఉన్న మందబలంతో కార్మిక, ఉద్యోగ, ప్రజా, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువస్తూ గోసపెడుతోందని, పోరాడి సాధించుకున్న 44 చట్టాలను యజమానులకు అనుకూలంగా నాలుగు కోడులుగా మార్పు చేసిందని అన్నారు. ప్రజలకోసం కాకుండా ఆర్థిక బకాసురులకు, ఆర్థిక నేరగాళ్ళగా మోడీ ప్రభుత్వం కొమ్ముకాస్తోందని విమర్శించారు. దేశ సంపద, కార్మిక చట్టాల పరిరక్షణ ఉద్యమ దినంగా దేశ వ్యాప్తంగా మేడేను జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్, , సిపిఐ మండల కార్యదర్శి ఉడుత ఐలయ్య,గుగులోత్ కృష్ణ ,టి వెంకటేశ్వరరావు ,ఫిట్ కార్యదర్శులు ,భుషణం, నూనె శ్రీనివాస్,చాంద్ పాష, ఎస్ రవి, హుస్సేన్, అనీత, నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, చిక్కా శ్రీనివాస్,23 వ వార్డు కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, హమాలి వర్కర్స్ యునియన్ నాయకులు చౌడపొయిన రామ్మూర్తి,బైరవెని సదానందం, మదు, బొల్లి కోమరయ్య,వడ్ల శ్రీనివాస్, జంగంపల్లి మోజెస్ ,మంచాల వెంకటేశ్వర్లు, బొప్పశెట్టి సత్యనారాయణ,బొడ రవి,షెక్ వళి,రవిశంకర్, మురహరి, సురేష్, దీన్ దయాల్, యాకుబ్ పాష, తదితరులు పాల్గొన్నారు.

# టియుసిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు







**ఇల్లందుటౌన్, సూర్య(మేజర్‌న్యూస్)-** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని 12 సెంటర్లలో 139 వ మేడే పండుగను ఘనంగా నిర్వహించింది. ఏరియా అధ్యక్షులు పాయం వెంకన్న అధ్యక్షతన జరిగిన టీయుసీఐ జెండాను జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి ఆవిష్కరించారు. హక్కులు హక్కులు సాధించి పెట్టి అమరులైన చికాగో అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్ర అరుణ,యాకుబ్ షావలి మాట్లాడుతూ 139 సంవత్సరాల క్రితం చికాగో అమలవీరుల ప్రాణ త్యాగంతో ప్రపంచ కార్మిక వర్గం తమ హక్కులను సాధించి అనుభవిస్తున్నదన్నారు. మోడీ ప్రభుత్వం దానికి భిన్నంగా కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా చట్టాలను తయారు చేస్తున్నదని, దానిలో భాగంగానే ఎనిమిది గంటల పని విధానంలో మార్పు చేసి 12 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టి నాలుగు లేబర్ కోడ్ లను రూపొందించిందన్నార. ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం పై పెరుగుతున్న పని భారానికి వ్యతిరేకంగా పోరాట బాట పట్టాల్సిన అవసరం ఉందని, దేశ కార్మిక వర్గమంతా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఒక తాటిపైకి వచ్చి మేడే స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడ్స్ వ్యతిరేకంగా ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఆర్ బోస్, ఎస్ డి రంజాన్ అయ్యోరి జోగయ్య టియుసిఐ ఇల్లందు ఏరియా అధ్యక్ష కార్యదర్శిలు పాయం వెంకన్న మల్లెల వెంకటేశ్వర్లు, వేముల గురునాథం కూనూరి వీరన్న బోళ్ళ సీతారాములు బొల్లి రవి కొత్తపల్లి రఘు భూక్య రాజేష్, రెడ్డే బోయిన గోపి గట్టు ఎలేందర్ ప్రేమ్ భారతి కుమార్, రమణ మాట్ల శ్రీను అరుణ యశోద, భూలక్ష్మి ఉమా మహేష్ సదా పప్పు నందు మోటం సంపత్ భాజ్య శీను రఫీ రాజు రాజమ్మ రెడ్డి బాబురావు, దూదిమెట్ల ఉమా లక్ష్మి సుమలత సాయి తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో దేశ ఐక్యతకు పోరాడుదాం - సిపిఎం

### ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య జయంతి వేడుకలు






**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** మేడే స్ఫూర్తితో దేశ ఐక్యత కోసం పోరాడుదామని సిపిఎం పార్టీ శ్రేణులు మేడే సందర్భంగా విజ్ఞప్తి చేశారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకవస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన,ప్రజల్లో మతోన్మాదం తో తీసుకవస్తున్న ప్రజల చీలికపై ప్రజలను మేడే స్ఫూర్తిని నింపి ఐక్యంగా నిలబెట్టాలని కార్మిక వర్గం ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ లు అన్నారు. సిపిఎం ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యలయం వద్ద మేడే జెండా ఆవిష్కరణ, పుచ్చలపల్లి సుందరయ్య జయంతి ని ఘనంగా నిర్వహించారు. వినోభా నగర్, సుందరయ్య నగర్, సుభాష్ నగర్, 21పిట్, స్టేషన్ బస్తీ, 13,14 బస్తిలు,దేవులపల్లి యాకయ్య నగర్, సున్నం రాజయ్య నగర్లలో మేడే పండుగ జెండా ఆవిష్కరణ లు ఘనంగా జరగాయన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నష్టం చేసే అన్ని రకాల విధానాలు ఆపాలని కార్మికుల పక్షాన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మెరుగైన వేతనాల కోసం చట్టాలు చేయాలని అన్నారు. నరేంద్ర మోడీ మూడవసారి అధికారంలోకి వచ్చాక పెట్టుబడిదారులకు సేవ చేస్తూ కార్మిక వర్గానికి నష్టం చేసే విధానాలన్నీ తీసుకొస్తున్నాడని వీటిపై పోరాడుతామని దేశంలో రాష్ట్రంలో ధరలు నియంత్రంచలేని పాలకులు అధికారంలో ఉన్నారని అందువల్లే నేడు కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని తెలిపారు. కేరళలో ధరల అదుపు చేసే విధంగా 18 రకాల నిత్యవసర వస్తువులను పౌరసరఫరాల శాఖ ద్వారా అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం గొప్పలకు పోయి అదానికోసం అంబానీ కోసం పనిచేస్తుందే తప్ప కార్మిక వర్గానికి చేసింది ఏమీ లేదని విమర్శించారు. ఈ కార్యక్రమం లో తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, సుల్తానా, సంధ్య, రాము, సర్వన్, లక్ష్మి, మాదారపు వెంకటేశ్వర్లు, కొడెం బోస్, అబ్బాస్, మరియ, విజయ్, రాజమౌళి, కడారి వెంకటమ్మ, సోమ కృష్ణ, శీలం వెంకయ్య, మమత, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై, లివింగ్ వేతనాల సాధనకై పోరాడుదాం !

### టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్




**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)-** పాల్వంచలో టీయుసీఐ కార్యాలయం వద్ద, అలాగే జి సి సి గోడౌన్ వద్ద అంతర్జాతీయ కార్మిక దినోత్సవం అయిన 139వ మే డే సందర్భంగా ఆర్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన టీయుసీఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్, టీయుసీఐ పాల్వంచ ఏరియా కమిటీ అధ్యక్షుడు వేల్పుల రమేష్ జండాలను ఎగురవేయడం జరిగింది, అనంతరం కార్మికులను ఉద్దేశించి టియూసిఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్ మాట్లాడుతూ 139 సంవత్సరాలకు పూర్వం కార్మికులను కట్టు బానిసలుగా చేసి, వెట్టి చాకిరీ చేపిస్తున్న సమయంలో కడుపు మండిన కార్మిక వర్గం 8 గంటల పని దినం కోసం అమెరికా దేశంలో చికాగో నగరంలో కార్మిక వర్గం సమ్మె చేస్తే, సమ్మె చేస్తున్న కార్మిక వర్గంపై ఆనాటి ప్రభుత్వం కాల్పులు జరిపి 8 మంది కార్మికులను చంపిందన్నారు. చికాగో అమరవీరుల అమరత్వం తో ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం ఆగ్రహ జ్వాలలతో 8 గంటల పని దినం కై నినదించి పోరాడారన్నారు. కార్మిక వర్గ పోరాటాలకు భయపడిన ప్రభుత్వాలు, యాజమాన్యాలు కార్మికులకు ఎనిమిది గంటల పని దినం, కొన్ని హక్కులు, సౌకర్యాలు అనివార్యంగా కల్పించడం జరిగింది అన్నారు. ఆనాటి కార్మిక వర్గం రక్త తర్పణంతో హక్కులు, సౌకర్యాలు సాధిస్తే నేడు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను, సౌకర్యాలను కాలరాయడానికి పూనుకుందన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి 8 గంటల పనిదినం, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు తదితర హక్కులను కాలరాయడానికి పూనుకుందన్నారు. మేడే పోరాటస్ఫూర్తితో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై, లివింగ్ వేతనాలు సాధనకై పోరాడాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కల్లూరి కిషోర్,టియూసిఐ పాల్వంచ ఏరియా కమిటీ నాయకులు కుంజా భాస్కర్, పర్మి శివ,నాగేంద్ర,శ్రీను,చంద్రశేఖర్ శ్రీహరి, వెంకటేష్ శివ,సుధాకర్, వివిధ విభాగాల కార్మికులు పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలి కమటం వెంకటేశ్వరావు



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) -** మండలపరిధిలోని మొండికుంట గ్రామంలో మేడే139వ వారోత్సవాలను సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మే డే స్ఫూర్తితో హక్కులు నిలబెట్టుకోవడం కోసం అదనపు సౌకర్యాల కోసం మరింత ఉధృతంగా ఐక్య పోరాటాలు చేయడమే మన ముందున్న కర్తవ్యమని ఒక కార్మిక వర్గ పార్టీగా సిపిఐ పార్టీ కార్మిక హక్కుల కోసం నిలబడుతుందన్నారు. భారతదేశ కార్మికులు రానున్న కాలంలో క్లిష్ట పరిస్థితులు ఎదుర్కోబోతున్నారని భారత రాజ్యాంగం కల్పిస్తున్న ప్రాథమిక హక్కులు ప్రజాస్వామ్యం లౌకికతత్వం స్ఫూర్తి దెబ్బతిస్తుందన్నారు. ప్రధానంగా రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కు పని హక్కు సమిష్టి తత్వం నీరుగారు స్తుందని, మతసామరస్యాన్ని దెబ్బతీసి కార్మిక వర్గంలో చీలికలు తీసుకువచ్చి పెట్టుబడిదారులకు ప్రయోజనం కలిగిస్తుందని ఈ నేపథ్యంలో మేడే సందర్భంగా పలు అంశాలను పరిశీలించాలని అన్నారు. మేడే అంటే అందరికీ గుర్తుకొచ్చేది ఎనిమిది గంటల పనీధినం కోసం జరిగిన పోరాటం ఆనాడు 1886 మే 1 నుండి 4వ తేదీ వరకు చికాగో నగర నా ఎనిమిది గంటల పని కోసం కార్మికులు పోరాడుతుంటే పోలీసు కాల్పులు బాంబు దాడులు నాయకుల ఉరీ తీతలతో ఏరిపెక్కిన ఎర్రజెండా విశ్వవ్యాప్తంగా ప్రతిఘటన పోరాటలు తీవ్రం చేసింది 8 గంటల పని దినం సాధించుకుంది కొన్ని గంటల తగ్గింపు కోసం చేసే పోరాటం నిజమైన వర్గ పోరాటం అని కారల్ మార్క్స్ నొక్కి చెప్తారు. అందుకే పెట్టుబడి దారి వర్గం ఆనాటి నుండి నేటి వరకు పనిగంటలు పెంచి కార్మికుల శ్రమలు దోచుకోవాలని లాభాలు గడించాలని రోజుల్లో కార్మిక వర్గం రైతాంగం మేడే స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లు ఆశా, సర్వ కృష్ణ, చుంచు వీరాలు, దండి నగేష్, తిప్పారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కళ్యాణ్, నాగులు మీరా, కొమరయ్య, శ్రీను, రాము, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.


# అంకంపాలెం ఆశ్రమ పాఠశాల విద్యార్థినీలు విజయకేతనం

## స్కూల్ ఫస్ట్ లో మాడే మౌనిక..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) -** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం వెల్లడించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అంకంపాలెం ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలు విజయకేతనం ఎగరవేశారు. 575 మార్కులతో ప్రథమ స్థానంలో మాడే మౌనిక నిలువగా ద్వితీయ స్థానంలో సోయం స్రవంతి 569 మార్కులు సాధించింది. ఈ క్రమంలోనే ఇర్పా కావ్య 566, ఈసం సుధారాణి 561, జల్లి నాగేశ్వరి 559 మార్కులతో విజయ డంకా మ్రోగించారు. ఈ దిశలోనే ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి శారద విద్యార్థినిలపై ప్రత్యేక శ్రద్ధ వహించి చదువులు పట్ల ఎటువంటి అవకతవకలు లేకుండా విద్యార్థినీలను ఎప్పటికప్పుడు గైడ్ చేస్తూ విద్యార్థినీలు క్రమశిక్షణతో ఉండేలా ప్రత్యేక చొరవ తీసుకొని నేడు 10వ తరగతి పరీక్షలలో పాఠశాల విద్యార్థినీలు విజయం సాధించడంలో ప్రత్యేక పాత్ర పోషించిన ప్రధానోపాధ్యాయురాలు శారద, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను పలువురు అభినందిస్తున్నారు ఈ దిశలోనే పదో తరగతి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించి ఉన్న ఊరు కన్న తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన విద్యార్థినులను పాఠశాల సిబ్బంది అభినందించారు..

# మోరంపూడి వారి వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ జడ్పీటీసి పైడి వెంకటేశ్వరరావు



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )-** మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో గురువారం జరిగిన మోరంపూడి వారి వివాహ వేడుకలో జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. మోరంపూడి వెంకటేశ్వరరావు రజినీ దంపతుల కుమారుడు మురళీకృష్ణ వివాహ వేడుకలో పాల్గొని నూతన జంటకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. నూతన వధూవరులను ఆశీర్వదించిన వారిలో జడ్పీటిసి పైడితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఏం సి మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, మురహరి నాగరాజు ఉన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేద్దాం..

**పోరాటాలకు స్ఫూర్తి 'మేడే'..**

**కార్మిక రక్త కెరటం మన ఎర్రజెండా**

**కార్మికోద్యమాలకు పాలకులు తలవంచక తప్పదు**

**మేడే పోరాట స్ఫూర్తితో కార్మిక చట్టాలను కాపాడుకుంటాం**

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు**

**పాల్వంచ సీపీఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా 139 వ మే డే వేడుకలు**








పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)- కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేద్దామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. 139వ మే డే సందర్భంగా పాల్వంచ పట్టణ, మండల పరిధిలోని 60 సెంటర్లలో, ఏఐటియుసి అనుబంధ ప్రజాసంఘాలు కార్యాలయాల వద్ద అరుణ పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఎనిమిది గంటల పని విధానం కోసం చికాగో నగరాన ఉవ్వెత్తున సాగిన పోరాటంలో ఎందరో కార్మికులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేసారని అన్నారు. ఆనాటి పోరాటమే ఎనిమిది గంటల పని విధానంని, కార్మిక చట్టాలని, చికాగో అమరుల స్ఫూర్తితో నేటి పాలకుల పై పోరాటాలకు కార్మికలోకం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గానికి అనేక హామీలు గుప్పించిన అధికారంలోకి వచ్చినా కేంద్రంలోని బిజెపి సర్కార్ అధికారం చేపట్టిన తరవాత అనేక పోరాటాలుతో సాధించిన కార్మిక చట్టాలను సవరించి యాజమాన్యాలకు, కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఈ కుట్రలను కార్మిక వర్గం ఉద్యమాలతోనే తిప్పికొట్టి సంక్షేమ చట్టాలను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతన చట్టం, పారిశ్రామిక చట్టాలను సవరణ చేయడంతోపాటు సంస్కరణలు పేరుతో ఉద్యోగులను, కార్మికులను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారని, ప్రభుత్వాల దుశ్చర్యలను కార్మికువర్గ పోరాటంతో ఎదిరించి హక్కులను కాపాడుకోవాలని అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ చట్టసభల్లో ఉన్న మందబలంతో కార్మిక, ఉద్యోగ, ప్రజా, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని, లాభాల్లో నడుస్తున్న సింగరేణి గనులు, రవాణా, టెలికాం, రైల్వే, బ్యాంకులు, ఎలసి, రక్షణ రంగం, ఇస్రో లాంటి తదితర ప్రభుత్వరంగ సంస్థలను కూడా ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు అప్పణంగా కట్టబెట్టిందని విమర్శించారు. ప్రజల కోసం కాకుండా ఆర్థిక బకాసురులకు, ఆర్థిక నేరగాళ్ళగా మోడీ ప్రభుత్వం కొమ్ముకాస్తోందని ఆరోపించారు. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బంగడుకుంటుందేతప్ప దేశ ప్రజలకు మోడీ ప్రభుత్వం చేసింది శూన్యమని అన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అంతం చేసేలా బిజెపి వ్యవహరిస్తోందని, దీన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని, సామ్రాజ్యవాద శక్తుల చేతిలో మగ్గుతున్న శ్రమకవర్గాన్ని రక్షించేది ఎర్ర జెండానేని అన్నారు. 139వ మేడే స్ఫూర్తితో ప్రజాస్వామ్య రక్షణ, కార్మిక హక్కులు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే పోరాటాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం,జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, డీ సుధాకర్, వీ పద్మజ, సీపీఐ, ఏఐటియుసి నాయకులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, చెన్నయ్య, నరహరి నాగేశ్వరరావు, శనగరపు శ్రీనివాస్, మన్నెం వెంకన్న, ఉప్పుశెట్టి సునీల్ కుమార్, కోరే కృష్ణ, కాసర్ల రామారావు, శెట్టి చేరాలు, జకరయ్య బిక్కులాల్ కొంగర అప్పారావు వల్లపు యాకయ్య, నిమ్మల రాంబాబు, కుర్రు రమేష్, ఇరుకులపాటి సుధాకర్, కొత్త సురేష్, పెద్ద వెంకటరామయ్య, రంజిత్, చెంచలపురి శీను, వెంకన్న, శివరామకృష్ణ, దుర్గా, నాగలక్ష్మి, రవి, కిరణ్, సత్యనారాయణ, కృష్ణవేణి, ఎండి పాషా, నారుపోగు రామయ్య, రమేష్, వెంకన్న, ఆదినారాయణ, సూరజ్, సత్యనారాయణ, మంజునాథ్, ఈసం రవి, వేములపల్లి శీను, అమృత రావు, చందులాల్, జరుపుల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# వామపక్ష పార్టీలు,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవం




**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రం,పరిసర గ్రామ ప్రాంతాల్లో వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రపంచ కార్మికుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్ మే డే సందర్భంగా జెండా ఆవిష్కరించి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(టియుసిఐ) ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు139వ ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని 8 గంటల పని దినాన్ని సాధించేవరకు కార్మికులు ఐక్యతతో పోరాటం నిర్వహించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మే డే జెండాను యూనియన్ మండల గౌరవ అధ్యక్షురాలు తంబర్ల లక్ష్మి,అధ్యక్షులు భూక్య నాగు ఎగరవేసారు.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో మే డే వేడుకలను మండల పరిధిలోని అన్నారుపాడు,వీరభద్రపురం, పడమట నరసాపురం, జూలూరుపాడులలో జెండాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి బానోతు ధర్మ మాట్లాడుతూ 139 సంవత్సరాల క్రితం కార్మికులు తమ హక్కుల కొరకు పోరాడి అమరులయ్యారని,ఆశయం సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.మేడే పోరాట స్ఫూర్తితో తమ హక్కుల కోసం రైతాంగం కార్మికులు వ్యవసాయ కార్మికులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్ టియు జాజా కమిటీ ఆధ్వర్యంలో 139వ మే డే ను పురస్కరించుకుని మండల కార్యదర్శి వల్లోజు రమేష్ జెండా ఆవిష్కరణ చేసారు.అనంతరం రమేష్ మాట్లాడుతూ చికాగో అమరవీరుల సాక్షిగా సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తూ నూతన చట్టాలను తీసుకువచ్చిందని,44 లేబర్ చట్టాలను రద్దుచేసిన కేంద్ర బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని,కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్‌లను కార్మిక వర్గం పూర్తిగా వ్యతిరేకిస్తోందన్నారు. కార్మికులు సంఘటితంగా హక్కులను సాధించుకునేందుకు పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీలు,అనుబంధ ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను గురువారం బోనకల్ పోలీసులు పట్టుకున్నారు. ప్రస్తుతం ఇసుక తోలకాలకు ఎటువంటి అనుమతులు లేవు అయినప్పటికీ చింతకాని మండలం చిన్న మండవ మున్నేటి నుంచి గురువారం బోనకల్ మండలానికి ఇసుక తరలిస్తుండగా బోనకల్ శివారు ప్రాంతంలో స్థానిక పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎస్సై పొదిలి వెంకన్న కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# పనిచేసే వారికి ఎల్లవేళలా ప్రశంసలు లభిస్తాయి

**– పసుపులేటి పదవీ విరమణసభలో ఆర్టీసీ డి ఎం.**
**– ఘనంగా పసుపులేటి పదవి విరమణ.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
ప్రజల కోసం పనిచేసే వారికి అన్నివేళలా అన్ని వర్గాల నుంచి ప్రశంసలు లభిస్తాయని సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి అన్నారు.సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న పసుపులేటి సుబ్బారావు ఉద్యోగ విరమణ సభ స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో జరిగింది.అధికారులు, సిబ్బంది,బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆయన సేవలను ప్రశంసిస్తూ పూలమాలలు, శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు.విశ్వశాంతి స్కూల్ ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలోడిపో మేనేజర్ రాజ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ..గత 38 సంవత్సరా లుగాసుబ్బారావు ఆర్టీసీలో వివిధ హోదాలలో అంకితభావంతో సంస్థ అభివృద్ధికి అలుపెరగని కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. దీనికి ప్రతిఫలంగా 7 సార్లు ఆయన ఆర్టీసీ అధికారుల నుంచి అవార్డులు అందుకోవడం జరిగిందన్నారు.కుటుంబ బాధ్యతలు , ఉద్యోగ బాధ్యతలు విజయవంతంగా నిర్వహించడంతో పాటు ఆర్థికంగా వెనకబడిన తన బంధువుల పిల్లలకు ఆశ్రయం కల్పించి వారి ఉన్నత చదువులకు తోడ్పాటు అందించి తద్వారా వారు మంచి స్థానంలో నిలబడటానికి సుబ్బారావు, సుశీల దంపతులు చేసిన కృషిని అభినందించారు. సహాయ డిపో మేనేజర్ విజయ శ్రీ మాట్లాడుతూ ఆర్టీసీ కండక్టర్ గా, ఏడిసిగా, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్గా సుబ్బారావు సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఎంఎఫ్ సాహితి, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు. సుబ్బారావు నివాసంలో ఉన్నత విద్య ను అభ్యసించడం ద్వారా ప్రస్తుతం వివిధ హోదాలలో ఉన్న బంధువులు ఈ సందర్భంగా ఆయన సేవలను ప్రస్తావిస్తూ ఘనంగా సత్కరించారు.

## కళావతి బాయి ఆరోగ్య సమాచారం తెలుసుకున్న ఆర్ పి వి ఫౌండర్ సాధిక్ అలి..

**– నేనున్నానంటూ... అభయ మిచ్చిన సయ్యద్ సాధిక్ అలి..**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం రూరల్ మండలంకు చెందిన కళావతి భాయ్... కి డ్నీ, గుండె సంబంధిత వ్యాధి తో బాధపడుతున్నారు.. ఈ నేపథ్యంలో కళావతి భాయి కుటుంబ సభ్యులు...రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఫౌండర్ సయ్యద్ సాదిక్ అలి దృష్టికి తీసుకెళ్లగా ఖమ్మంలోని పలు ప్రైవేట్ హాస్పిటల్ లో చేర్పించి వైద్యం అందించారు.. అనంతరం.. మెరుగైన వైద్యం కోసం మమత వైద్యశాలలో చేరారు.ఆరోగ్య సమాచారాలను ఆమె కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకుని అడిగి తెలుసు కున్నారు.. అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు ఆయన మనో ధైర్యాన్నికల్పించారు. పరామర్శించిన వారిలో ఆర్ పి వి నేలకొండపల్లి అధ్యక్షులు సుభాని తదితరులు పాల్గొన్నారు..

## పదిలో ఆక్స్ ఫర్డ్ స్కూల్ విజయభేరి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
స్థానిక స్టేషన్ రోడ్ లోని ఆక్స్ ఫర్డ్ హైస్కూల్లో పదిలో తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి నట్లు ఆక్స్ ఫర్డ్ హైస్కూల్లో ప్రిన్సిపాల్ ప్రిన్సిపల్ జాఫర్ అలీ మతీన్ , మరియు వైస్ ప్రిన్సిపాల్ సిద్దిఖా అజీజ్ తెలిపారు . సాయి మణికంఠ 584 , విగ్నేష్ 580, రిమ్ష మేహవిష్ 565 , దీప్తిక 563, అనస్ 559, సంజన 557, నియ రోస్ 553 మార్కులు సాధించారని, తమ పాఠశాల పదవ తరగతి ఫలితా లలో 43 మంది విద్యార్థులకు 500 కంటే ఎక్కువ మార్కులు సాధిం చారని తెలిపారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను వారి తల్లిద ండ్రులను పాఠశాల యాజమాన్యం అభినందించారు .



## టెన్త్ లో కూసుమంచి మండలంలోనే హస్టల్ విద్యార్థి టాప్



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్**
కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల హస్టల్ లో ఉంటూ టెన్త్ పరీక్షలకు హాజరైన విద్యార్థి కూసుమంచి మండలంలోని అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినిగా నిలిచారు.మండలంలోని తొమ్మిది ప్రభుత్వ జెడ్పి హైస్కూళ్ళు ఉండగా అన్నింటిలోకల్లా కూసుమంచి జెడ్పి హైస్కూల్ లో చదివిన ఎస్సీ బాలికల హస్టల్ విద్యార్థిని సత్య నిశి మొత్తం 600 మార్కులకు గాను 547 మార్కులు సాధించి ప్రభుత్వ విద్యార్థుల్లో మండలంలోనే అగ్రశేణిగా నిలిచారు. కూసుమంచి మండలంలో జీళ్ళ చెర్వు, నేలపట్ల, చెగోమ్మ,మల్లేపల్లి,జక్కేపల్లి,ఈశ్వరమాధారం,నాయకన్ గూడెం,పాలేరు తోపాటు కూసుమంచి మండల కేంద్రంలో ప్రభుత్వ జెడ్పి హైస్కూళ్ళు ఉన్నాయి.ఈ 9 హైస్కూళ్లలో కూసుమంచి మండల కేంద్రంలోని జెడ్పి హైస్కూల్ విద్యార్థిని సత్య నిశీ మండలంలోనే టాపర్ గా నిలవడంతో ఆ విద్యార్థిని పలువురు అభినందించారు.ప్రభుత్వ బాలికల హస్టల్ లో ఉంటూ కష్టపడి మండలంలోనే టాపర్ గా నిలవడంతో ప్రశంసించారు.కూసుమంచి మండల కేంద్రంలోని జెడ్పి హైస్కూల్ లో మొత్తం132 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలు రాయగా అందులో 117 మంది ఉత్తీర్ణత సాధించారు.మండలం మొత్తంలో అత్యధిక మార్కులు సాధించిన అయిదుగురు విద్యార్థులు కూడా ఇదే హైస్కూల్ కు చెందడం గమనర్హం. సత్యనిశీ తో పాటు దీప అన్విత (544) ప్రణవి (525), సుహన(511), ప్రియాంక (504) అనే విద్యార్థులకు కూడా 500కు పైగా మార్కులు వచ్చాయి.కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల హస్టల్ లో మొత్తం 15మంది పదో తరగతి పరీక్ష కు హాజర్ కాగా అందులో14మంది ఉత్తీర్ణులయ్యారు.మండలంలోనే టాపర్ గా నిలిచిన సత్యనిశిని జెడ్పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి, ఎస్సీ బాలికల వసతి గ్రహ సంక్షేమ అధికారిణి జి వినోధ అభినందించారు.

## అంబేద్కర్ అందించిన హక్కులు కాపాడుకోవాలి- ఎమ్మెల్యే మట్టా

**– రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
ఏఐసీసీ పిలుపు మేరకు " జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ " కార్యక్రమం లో భాగంగా గా గౌరీగూడెం గ్రామం లో " రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర " ర్యాలీని సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గురువారం నాడు నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాట యోధుడు, అహింస మార్గదర్శి, జాతి పిత మహాత్మా గాంధీ జీ స్ఫూర్తి ని, గాంధీ జీ ఆశయ మార్గాలను నేడు వారిని స్మరించుకుంటూ భారత దేశం ప్రజలు పాటించాలి అని మరియు భారత రాజ్యాంగ నిర్మాత, మన హక్కులు మనకు కల్పించిన మహానుభావుడు డాక్టర్ బీ. ఆర్ అంబేద్కర్ ని గౌరవించుకుంటూ అంబేద్కర్ అందించిన హక్కులు కాపాడుకోవాలి అని, జై సంవిదాన్, జై కాంగ్రెస్ అంటు నినదించి, గ్రామ ప్రజలకు తెలియజేశారు.ఆనాటి నుండి ఈనాటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన, ప్రజలకు వివరించి బీజేపీ పార్టీ అవలంబిస్తున్న మత తత్వ విధానాలను ఈ దేశం లో మరియు తెలంగాణ రాష్ట్ర%ళీ% లో ప్రజలు అందరు తిరగబడాలి, పోరాడాలి అని పిలుపునిచ్చినారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్,సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, కొత్తూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు నరేంద్ర రెడ్డి, గొర్లమూరి రామ్మోహన్ రెడ్డి, కొత్తూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.


## మనస్థాపానికి గురై యువకుడు ఆత్మహత్య






**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**
మనస్థాపానికి గురై రావూరి రాము(28) అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన ఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలం కొండిగట్ల గ్రామానికి చెందిన రావూరి రాము పెనుబల్లి మండలం గంగదేవి పాడు గ్రామంలో వివాహ వేడుక నిమిత్తం అమ్మమ్మ ఇంటికి వచ్చాడు. ఈ క్రమంలో గ్రామంలో కిరాణా షాపు వద్ద భానోతు నరేష్, ఇస్లావత్ చక్రి అనువారు గతంలో జరిగిన గొడవ గురించి రావూరి రాముని అడుగుతున్న క్రమంలో మృతుడి మేనమామ అయిన దంతలపల్లి ప్రభాకర్ ఇంటికి తీసుకువెళ్లాడు. ఈ విషయంపై మనస్థాపం చెందిన రావూరి రాము పక్కనే ఉన్న మామిడి తోటలోకి గుర్తు తెలియని మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన మేనమామ ప్రభాకర్ కల్లూరు ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం ఖమ్మం తరలించగా పరిస్థితి విషమించి చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి మేనమామ దంతలపల్లి ప్రభాకర్ ఈ ఘటనపై వీఎం బంజర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఎస్సై కె. వెంకటేష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# ఖమ్మం జిల్లా క్రీడా రంగానికి నూతన శోభ

-ఖమ్మం పటేల్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్
-నేడు భూమి పూజ చేయనున్న మంత్రి తుమ్మల
-అంతర్జాతీయ ప్రమాణాలతో ట్రాక్ నిర్మాణం
-రూ. 8.50 కోట్లతో ట్రాక్ నిర్మాణానికి శ్రీకారం
-క్రీడా సదుపాయాలు దిశగా తుమ్మల అడుగులు
-జాతీయ అంతర్జాతీయ క్రీడలకు వేదిక కానున్న ఖమ్మం
-ఖమ్మం యువత,క్రీడాకారుల్లో ఆనందోత్సాహాలు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం నూతన శోభను సంతరించుకొనుంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావు చేతుల మీదుగా శుక్రవారం సాయంకాలం 5-00 గంటలకు సర్దార్ పటేల్ స్టేడియం వేదికగా అథ్లెటిక్ సింథటిక్ ట్రాక్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. రూ 8.50 కోట్ల వ్యయంతో క్రీడాకారుల యువత కోసం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ఈ ట్రాక్ నిర్మాణానికి అడుగులు పడ్డాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ ట్రాక్ నిర్మాణానికి కాంగ్రెస్ సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం జాతీయ అంతర్జాతీయ అథ్లెటిక్స్ కు వేదిక కానుంది.

**మౌలిక సదుపాయాల లక్ష్యంగా మంత్రి తుమ్మల అడుగులు..**

ఖమ్మం జిల్లా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక కృషి చేస్తున్నారు. దీనిలో భాగంగా సర్దార్ పటేల్ స్టేడియం తో పాటు మిగతా స్టేడియాలలో అన్ని మౌలిక వసతులు కల్పనకు చర్యలకు పూనుకున్నారు. ప్రప్రదమంగా ఖమ్మం జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో సర్దార్ పటేల్ స్టేడియంలో అత్యాధునికంగులతో జాతీయ ప్రమాణాలతో ఈ సింథటిక్ ట్రాక్ నిర్మాణం చేస్తున్నారు. క్రీడాకారులకు అవసరమైన అన్ని సదుపాయాలను సమకూర్చేందుకు ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నారు.

**క్రీడాకారుల్లో ఆనందోత్సాహాలు...**

ఖమ్మం జిల్లా కేంద్రంలో కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సింథటిక్ ట్రాక్ వల్ల క్రీడాకారులు మెరుగైన నైపుణ్యాలు మెలకువలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. యువత క్రీడాకారులకు సింథటిక్ ట్రాక్ మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపయోగపడుతుంది. శిక్షణకు వజ్రాయుధం లాంటి ఈ ట్రాక్ లక్షలాదిమంది క్రీడాకారులను తయారు చేసేందుకు ఉపయోగపడుతుందని క్రీడాభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ అంతర్జాతీయ క్రీడలకు వేదిక ఉండే ఈ సింథటిక్ ట్రాక్ అరుదుగా కనిపిస్తుంది. ఖమ్మం నగరంలో దీనిని ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు క్రీడాభిమానులు కృతజ్ఞతలు అర్షద్వానాలు వ్యక్తం చేస్తున్నారు.

**సింథటిక్ ట్రాక్ తో అద్భుత ప్రయోజనం....**

సింథటిక్ అథ్లెటిక్ నిర్మాణంతో జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడలకు వేదిక కానుంది. అథ్లెటిక్ శిక్షణ మరియు పోటీకి మన్నికైన, స్థిరమైన మరియు సురక్షితమైన ఉపరితలాన్ని కలిగి ఉంటుంది. ఇది వేగవంతమైన సమయాలకు, గాయాల ప్రమాదాలను తగ్గిస్తుంది. సింథటిక్ ట్రాక్లు అన్ని వాతావరణాలకు అనుకూలంగా ఉంటాయి, కనీస నిర్వహణ అవసరం మరియు వివిధ అథ్లెటిక్ కార్యకలాపాల కోసం రూపొందించబడతాయి.సహజమైన అథ్లెటిక్ ట్రాక్తో పోలిస్తే, సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్స్ అథ్లెట్ల కోసం మెరుగైన ఉపరితలాన్ని మరియు సౌకర్యాన్ని సింథటిక్ ట్రాక్ అందిస్తుంది.మట్టి ట్రాక్ లో practice చేసుకొని సింథటిక్ ట్రాక్ నందు పోటీలలో పాల్గొనినప్పుడు 1.5 to 2. సెకన్ల తేడాతో మెడల్స్ కోల్పోవటం జరుగుతుంది. అందువలన సింథటిక్ ట్రాక్ నందు అథ్లెటిక్స్ practice తప్పనిసరి. మట్టి ట్రాక్ నందు practice చేసుకొని జాతీయ స్థాయి నందు నేరుగా పాల్గొనటం వలన ప్రిలిమినరీ నందు బాగా చేసి ఫైనల్స్ అప్పుడు చేయలేక పతకము కోల్పోవటం జరుగుతుంది. అందువలన జిల్లా స్థాయి నుండి Athletics యొక్క practice కొరకు సింథటిక్ ట్రాక్ తప్పనిసరి అయినది.అంతే కాకుండా C.M CUP-2024 లో జరిగిన క్రీడా పోటీలలో రాష్ట్ర స్థాయి లోనే అథ్లెటిక్స్ నందు మన సర్దార్ పటేల్ స్టేడియం నందు శిక్షణ తీసుకున్న క్రీడాకారులు ఎక్కువ (12) బంగారు పతకాలు మన ఖమ్మం జిల్లా వాళ్ళు కావటం గమనార్హం. మన జిల్లా నుండి ఎక్కువ మంది Athletics నందు జాతీయ స్థాయి మరియు అంతర్జాతీయ స్థాయి లో పతకములు సాదించుటకు సింథటిక్ ట్రాక్ ద్వారా అనేక అవకాశాలు మెరుగుపడతాయి..

# రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్లి
-తాలు, తరుగు పేరిట కోతలు పెట్టి రైతులకు ఇబ్బందులు కలిగిస్తే ఉపేక్షించేది లేదు.
-ప్రతి కొనుగోలు కేంద్రంలో ధాన్యం శుభ్రపరిచే జల్లేడ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి
-విధుల పట్ల నిర్లక్షం వహించిన రఘునాథపాలెం ఏపియం పై చర్యలకు ఆదేశం.
-రఘునాథపాలెం మండలంలో క్షేత్రస్థాయిలో పర్యటించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**రఘునాథపాలెం, సూర్య మేజర్ న్యూస్ మే- 01:**
రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోళ్లు పూర్తిచేయాలని, తాలు లేకుండా, తేమ శాతం 17 కి రాగానే సీరియల్ ప్రకారం కాంటా వేసి లారీల ద్వారా ధాన్యం వెంటనే మిల్లులకి తరలించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్, రఘునాథపాలెం మండలంలో పర్యటించారు. పాపటపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మి గ్రామ సమైక్య ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో నిర్వహణ రిజిష్టర్లు, రైతులు తెచ్చిన ధాన్యం తేమశాతం, గన్నీ బ్యాగుల వివరాలు పరిశీలించారు. రైతులతో కలెక్టర్ ఏ రకం ధాన్యం తీసుకువచ్చారని అడిగగా, అర్ఎన్ 1504 తెలంగాణ సోనా రకం వడ్లు తీసుకువచ్చామని రైతులు సమాధానమిస్తూ, పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తేమశాతం తక్కువ వచ్చినా తూకం వేయట్లేదని, తాలు పేరున 6 నుంచి 8 శాతం కోత విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాతావరణం చూస్తే, ఎప్పుడు ఆకాల వర్షం వచ్చి, చేతికి వచ్చిన పంట నష్టపోతామని కొనుగోలు వేగవంతం చేయాలని కోరారు. ధాన్యం కొనుగోలు పై పలుమార్లు మిల్లర్లతో సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని, నాణ్యమైన ధాన్యం తేమ శాతం 17 రాగానే సీరియల్ ప్రకారం కాంటా వేసి లారీల ద్వారా ధాన్యం సేకరించాలని స్పష్టంగా తెలిపినట్లు, తాలు పేరుతో తరుగు తీస్తే సహించమని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో బోర్డు ఏర్పాటు చేసి టార్పాలిన్ పట్టాలు, గన్నీ బ్యాగులు ఎన్ని ఉన్నాయో, వివరాలు ఉంచాలని, ధాన్యం శుభ్రపరిచే జల్లేడ ఉండాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన విధులో నిర్లక్ష్యం చేసిన రఘునాథపాలెం ఏపిఎం పై తక్షణ చర్యలు తీసుకోవాలని డిఆర్డివో సన్యాసయ్యకు కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అకాల వర్షాల వల్ల నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. అవసరమైన మేర గన్ని బ్యాగులు, టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ పంటకు టార్ఫాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు.తేమ రాగానే ధాన్యం కాంటా వేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటి కప్పుడు ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించాలని, అవసరమైన వాహనాలు సన్నద్ధం చేసుకోవాలని ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.రైతులకు ఇబ్బందులు లేకుండా, సాఫీగా కొనుగోలు ప్రక్రియ కొనసాగేందుకు, నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని, తాలు లేకుండా ప్యాడీ క్లీనర్ ద్వారా శుభ్రం చేయాలని, నాణ్యత ప్రమాణాలు రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు.ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని సూచించారు. రవాణా సమస్య రాకుండా అవసరమైన లారీలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు . ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డేటా ఎంట్రీ చేయాలని అన్నారు.అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట మండల వ్యవసాయ అధికారి శివకుమార్, అంజలి రైతులు, సంబంధిత అధికారులు తదితరులు వున్నారు.




# మాంట్ ఫోర్ట్ హై స్కూల్ విజయభేరి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



స్థానిక గుట్టల బజార్ లోని మాంట్ ఫోర్ట్ హైస్కూల్లో పదిలో తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు స్థానిక ఖమ్మం జిల్లా గుట్టల బజార్ లోని మాంట్ ఫోర్ట్ హైస్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ జాన్ పాల్ , మరియు వైస్ ప్రిన్సిపాల్ జోష్ తెలిపారు . కె.నక్షత్ర 574 , బి.అక్సా 568 , సుమేరా తహరీన్ 562 , బి.అంజని 555 లు మార్కులు సాధించారు . విజేతలుగా నిలిచిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం అభినందించారు .

# పదిలో ప్రతిభ చాటిన యశస్విని

## -582 మార్కులు సాధించిన యశస్విని





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాల్టీ పరిధిలో సాయి ప్రభాత్ నగర్ 2 లో నివాసం ఉంటున్న భానోత్ వెంకన్న ,వినోద దంపతుల కూతురు యశస్విని జిల్లా స్థాయి లో తన ప్రతిభను చాటుకుంది.నిన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో మొత్తం 600 మార్కుల కు గాను 582 సాధించింది.ఖమ్మం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లొ విద్యను అభ్యసించిన యశస్విని తన దృఢమైన లక్ష్య సాధన,క్రమ శిక్షణతో ఈ అద్భుత మైన విజయాన్ని సొంతం చేసుకున్నది. విద్యార గంలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శిస్తూ జిల్లా స్థాయి లో మంచి మార్కు లు సాధించడం కాలని వాసులకు గర్వకారణం గా నిలిచింది.విజయానికి మూలస్తంభాలుగా యశస్విని యొక్క నిరంతర శ్రమ,పట్టుదల,తల్లి దండ్రుల ప్రోత్సాహం, గురువుల మార్గదర్శనం విశేషంగా పనిచేశాయి .తన కూతురు విజయాన్ని చూసి తల్లిదండ్రులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భం గా కాలని వాసులు,బంధువులు,స్నేహితులు,శ్రీ



చైతన్య టెక్నో స్కూల్ యాజాన్యం,ఉపాధ్యాయులు ఘనం గా అభినందించారు.ఇదే సందర్భంలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ డైరెక్టర్ శ్రీ విద్యా మేడమ్ యశస్విని ప్రత్యేకంగా అభిన దించి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి సత్కరి ంచారు. అలానే స్కూల్ ప్రిన్సిపల్ ,ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు మేడమ్ మాట్లాడుతూ యశస్విని భవిష్యత్ లో మరింత ఉన్నత స్థానాలు అదిరోహించాలి అని మనస్ఫూర్తిగా అభినందించారు. తనను ఆదర్శం గా తీసుకొని అందరూ విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకొని స్కూల్ కి మరియు తల్లి దండ్రుల కు మంచి పేరు తీసుకు రావలు అని అన్నారు.

# ఎరుపెక్కిన ఏదులాపురం...

## - ఎర్రజెండాల రెపరెపల నడుమ ఘనంగా మేడే 139 వ వేడుకలు

## - జెండాలు ఆవిష్కరించిన సిపిఐ నేతలు మొహమ్మద్ మౌలానా, దండి సురేష్







**ఖమ్మం రూరల్ సూర్య మేజార్ న్యూస్ :**

ఖమ్మం రూరల్ మండలంఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఏదుల ాపురం సిపిఐ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 139వ మేడే వేడుకలు ఎర్ర సంద్రాన్ని తలపించాయి . ఇందులో భాగంగా 500 ద్విచక్ర వాహనాలు, 30 ఆటోలతో ఎర్రజెండాల రెపరెపల నడుమ శ్రీరామ్ నగర్ నుంచి ప్రారంభమై వరంగల్ క్రాస్ రోడ్, ఆటోనగర్ ,ఏదులాపురం స్టేజి, ఆదిత్య నగర్, ఎదులాపురం ,తాళ్ళేసి తండా ,సత్యనారాయణపురం, ఇందిరమ్మ కాలనీ, నాయుడుపేటలలో డీజే మ్యూజిక్ తో అట్టహాసంగా సాగింది. ఈ సందర్భంగా పెద్దతండలో ఏర్పాటుచేసిన అరుణ పతాకాన్ని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా వరంగల్ క్రాస్ రోడ్ లో ఏర్పాటుచేసిన అరుణ పతాకాన్ని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ఆవిష్కరించారు. అలాగే ఏఐటియుసి ఆటో యూనియన్ అడ్డా వద్ద ఏర్పాటుచేసిన అరుణ పతాకాన్ని మౌలానా ఆవిష్కరించారు . ఎదులాపురం మున్సిపాలిటీ ఏఐటీయూసీ సిబ్బంది వరంగల్ క్రాస్ రోడ్ లో గద్దెను నిర్మించగా జిల్లా అధ్యక్షులు అనుముల నరేందర్ రెడ్డి ఆవిష్కరించారు . అనంతరం వరంగల్ క్రాస్ రోడ్డులో నిర్వహించిన ముగింపులో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, జిల్లా సమితి సభ్యులు, మండల సమితి సభ్యులు, యువజన సంఘం సభ్యులు ఎర్ర జెండా పాటకు ఉత్సాహంగా నృత్యాలు చేశారు . కదిలి వచ్చిన కామ్రేడ్స్... కమిట్మెంట్ సాక్షిగా సిపిఐ పార్టీ తన బలాన్ని మరో మారు నిలబెట్టుకుంది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్ , బానోతు రాంకోటి, మండల సమితి సభ్యులు కొనకటి కృష్ణారెడ్డి, గూడ బాబు రెడ్డి, వెంపటి సురేందర్, దండి రంగారావు, మామిడి శంకర్ రెడ్డి, ఘనపరపు వీరన్న ,వెంపటి రాము, మేళ్లచెరువు వీరబాబు, పొన్నెకంటి రామకృష్ణ బానోతు గద్ద, దేవా, పసుపులేటి లక్ష్మయ్య, ఐటీయూసీ నాయకులు రావుల శ్రీను , టేకుమట్ల శ్రీను, బద్దల లింగయ్య, ఏర్పుల బ్రహ్మం, యువజన సంఘం సభ్యులు మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, గణపరపు ఉపేందర్, మిరియాల నరుణ్ తేజ్ , సిపిఐ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణ ప్రసాద్ స్కూల్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత

## -విద్యార్థులను అభినందించిన స్కూల్ చైర్ పర్సన్ నిష్ఠాశర్మ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించిన శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పోలీస్ సంక్షేమ ఉన్నత పాఠశాల విద్యార్థులను స్కూల్ చైర్ పర్సన్ నిష్ఠాశర్మ అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు, ఉపాధ్యాయులు దిక్సూచి పాత్ర పోషించారని అన్నారు. పదవ తరగతి పరీక్షల్లో మొత్తం 54 మంది హాజరు కాగా 51 మంది విద్యార్థులు ఫస్ట్ క్లాస్ లో ఉత్తీర్ణత సాధించారని, ముగ్గురు ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఉపాధ్యాయులు బాధ్యతగా తీసుకొని మార్గనిర్దేశనం చేయడంతో వందశాతం ఉత్తీర్ణత సాధించారని కొనియాడారు.ఈ విజయాన్ని సాధించిన ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి




ఎదగాలని, నిరంతరం చదువులో కొత్త నైపుణ్యాలను అభ్యసిస్తూ, వ్యక్తిత్వ వికాసాన్ని సాధిస్తూ, సమాజానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను గుర్తించుకొని, వాటిని సాధించేందుకు గట్టి పట్టుదలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

## చిన్నారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



ఖమ్మం ఎదులా పురం మున్ని పాలి టీ, ఎదులాపురం సందురాయల. బుచ్చిరాములు (లేటు) కు మార్తె చిన్నారి రాయల. సంజ న(13) ఇటీవల యాక్సిడెంట్ కు గురై కాలు ఫ్రాక్చర్ అయి ఖమ్మం లోని ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స పొంది వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే స్పందించి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతు సహాయంగా 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.వారికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,ఎదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి,టేకుమట్ల.శ్రీను,మధు,సిద్దు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ పితృమూర్తికి నివాళి అర్పించిన పాలకుర్తి

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**



రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామంలో ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు పితృమూర్తి యరగర్ల పిచ్చయ్య ల చిత్ర పటానికి పలువురు ప్రముఖులు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు ఉన్నారు.

## కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో సీనియర్ కార్పెంటర్ లకు సన్మానం



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

కార్పెంటర్ అసోసియేషన్ ఖమ్మం కార్యాలయం ప్రాంగణంలో మేడే ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు . సంఘం అధ్యక్షులు బాణాల వీర బ్రహ్మాచారి , ప్రధాన కార్యదర్శి సోమ నాగరాజు కుమార్ , గౌరవ సలహాదారులు , కార్యవర్గ సభ్యులు ఖమ్మం నగర కార్పెంటర్స్ పాల్గొ న్నారు . ఈ సందర్భంగా కార్పెంటర్స్ అసోసియేషన్ ఖమ్మం నగరంలో సీనియర్ కార్పెంటర్లుగా కడార్ల సనారీ విశ్వేశ్వరా చారిని , నందిగామ నారాయణ చారిని సన్మానించుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వారు ప్రసంగిస్తూ కార్మికుల అవకాశాలు కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి వెళుతున్న సందర్భంగా ఎనిమిది గంటల పని దినాలు 12 గంటలకు పెంచేటటువంటి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు . ఇటువంటి ప్రయత్నాలని అడ్డుకోవడానికి నగరం లోని కార్మికులంతా కార్మిక సంఘాలకు సహకరిస్తూ సంఘాలను పటిష్ట పరచాలని కోరారు . నగర కార్పెంటర్స్ కు మేడే శుభాకాంక్షలు తెలియచేశారు .

# సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో 139వ మేడే వేడుకలు

## -అనుబంధ సంఘాలతో ప్రధాన రహదారిపై ర్యాలీ
## -కార్మికుల హక్కులను కాలరాస్తున్న పాలకులకు గుణపాఠం తప్పదు
## -సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**

ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా గురువారం జూలూరుపాడు మండల సమితి ఆధ్వర్యంలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.సిపిఐ అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని భగత్ సింగ్ కాలనీ,ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చంద్రుగొండ ఆటో అడ్డా, పాపకొల్లు ఆటో అడ్డ,గుండెపుడి,వెంగన్నపాలెం, పడమటి నర్సాపురం, మాచినపేట,కాకర్ల,పాపకొల్లు హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 139వ మే డే పతాకాన్ని సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ ఎగురవేసారు. అనంతరం అయన మాట్లాడుతూ 1886 మే 1న అమెరికా దేశంలోని చికాగో పట్టణంలో కార్మికులు తమ హక్కుల కోసం పోరాటం నిర్వహించారని,సమ్మె చేస్తున్న కార్మికులపై సాయుధ బలగాలు విరుచుకుపడి తుపాకీ గుళ్ల వర్షం కురిపించారన్నారు. సాయుధ బలగాల తుపాకీ తూటాలకు బలై మరణించిన వేలాది మంది కార్మికుల స్మృతి ని ప్రపంచవ్యాప్తంగా మే డే జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్న పాలకులకు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. అమరవీరుల ఆశయాలను కొనసాగించడానికి కృషి చేయాలని



మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం హక్కులను సాధించుకునేందుకు ఉద్యమించాలని చంద్ర నరేంద్ర కుమార్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, ఎస్కె నాగుల్ మీరా, గార్లపాటి వీరభద్రం, యల్లంకి మధు, సిరిపురపు వెంకటేశ్వర్లు, చెరుకుమల్లి రాజేశ్వరరావు, వల్లమల్ల సామేలు, కొండా వీరయ్య, గుడిమెట్ల సీతయ్య, నిమ్మటూరి లచ్చయ్య, దర్శనాల లక్ష్మీనారాయణ, కొండ వీరయ్య, కిలారు ముత్యాలు, ఎస్కె చాంద్ పాషా, బరగడ రమేష్, పత్తిపాటి మహేష్, గార్లపాటి శివకృష్ణ, బర్ల బాబురావు, పసుపులేటి పవన్, తాతా నరసింహారావు, కత్తి గోపి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంగణ నియామకాలలో ఎంపికైన 22 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థులు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రముఖ కంపెనీ ఎక్స్లెన్స్ఆర్ సొల్యూష్యన్స్ కు తమ కళాశాలకు చెందిన 22 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. వివిధ విభాగాలకు చెందిన చివరి సంవత్సర విద్యార్థులకు నిర్వహించిన ఎంపికలలో తమ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచి ఉద్యోగాలు సాధించగలిగారని తెలిపారు. విద్యార్థులు విలువలతో కలిగిన క్రమశిక్షణతో పని చేయాలని దిశానిర్దేశం చేసారు.హైదరాబాద్ సైబర్ టవర్స్ కేంద్రంగ నడపబడుతున్న ఎక్స్లెన్స్ఆర్ సొల్యూషన్స్కు ఫుల్ స్టాక్ డెవలపర్ మరియు క్వాలిటీ అస్యూరెన్స్కు సంబంధించిన ఉద్యోగాలను బుధవారం నిర్వహించామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. రాత పరీక్ష మరియు గ్రూప్ డిస్కషన్స్ ద్వారా ఎంపికలు నిర్వహించగా ఈ.సి.ఈ., సి.ఎస్.ఈ. కు చెందిన 22 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు రెండు నెలల పాటు శిక్షణను అందిస్తారని, తదనంతరం వార్షిక ఆధాయంగా 3 నుండి 6 లక్షల వరకు అందుకుంటారని తెలిపారు.జావా, పైథాన్ వంటి డిమాండ్ ఉన్న కోర్సులతో పాటు సాఫ్ట్వేర్ టెస్టింగ్కు అంతర్జాతీయంగ ఆధరణ ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డా.జి. రాజ్ కుమార్ తెలిపారు. సాఫ్ట్వేర్ క్వాలిటీ టెస్టింగ్లో సెలీనియంకు మంచి ఆదరణ ఉందని



ఎంపికైన విద్యార్థులు ప్రావీణ్యం సాధించడం ద్వారా మంచి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవచ్చని తెలిపారు. సి.ఎస్.ఈ. నుండి 17 మంది ఫుల్ స్టాక్ డెవలపర్ గా మరియు ఈ.సి.ఈ నుండి 5 మంది విద్యార్థులు క్వాలిటీ అస్యూరెన్స్ సెలీనియం టెస్టర్గా ఎంపికవడం హర్షణీయం అని తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

కార్యక్రమంలో ఎక్స్ఎల్ఆర్ సొల్యూషన్స్ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ ఆర్. అవినాష్ మరియు హెచ్.ఆర్ శిల్ప తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, డాఎం యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ పాల్గొన్నారు.

# 10వ తరగతి నారాయణ ఒలింపియాడ్ మరియు నారాయణ ఈ టెక్నో టాపర్లు..




**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మంలోని నారాయణ స్కూల్స్కు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎస్ ఎస్ సి బోర్డు పరీక్షలలో అసాధారణ ఫలితాలు సాధించినందుకు మేము గర్విస్తున్నాము అని ఏజీఎం రాంకీ అన్నారు . సాధించిన వారిలో సాహు శ్రీ వర్ధన్ - 573/600 , శంకర్ నందన్ - 570/600 , రుక్తా సుల్తానా



- 569/600 లు టాపర్లుగా ఉన్నారు . ఈ సందర్భంగా ఆర్ ఐ క్రాంతి మరియు రెండు బ్రాంచుల ప్రిన్సిపాల్స్ శ్రీమతి అమల (ఒలింపియాడ్) మరియు శ్రీమతి రేఖ (ఇ టెక్నో) విద్యార్థుల కృషి మరియు అంకితభావాన్ని ప్రశంసించారు . విద్యా నైపుణ్యం పట్ల పాఠశాల నిబద్ధతను కూడా వారు హైలైట్ చేశారు . అదనంగా , అకడమిక్ డీన్లు శ్రీ మాధవరావు మరియు షరీఫ్ , అంకితభావంతో కూడిన ఉపాధ్యాయుల బృందంతో కలిసి వారి హృదయపూర్వక అభినందనలు మరియు యువ విజేతలకు ప్రోత్సాహకరమైన మాటలను పంచుకున్నారు . ఈ గుర్తింపు ఖమ్మంలోని నారాయణ స్కూల్స్కు గర్వకారణంగా నిలుస్తుంది మరియు అందరు విద్యార్థులు రాణించడానికి ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు .

# కృష్ణవేణి విద్యార్థులను అభినందించిన కలెక్టర్,ఎమ్మెల్యే

**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-**



ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన కృష్ణవేణి విద్యార్థులను జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, శాసనసభ్యులు కూనంనేని సాంబ శివరావు గురువారం అభినందించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ లో 1000 కి 994 మార్కులు సాధించిన కె హాసిని, బైపీసీ లో 1000 కి 994 మార్కులు సాధించిన బి జోష్న లను ప్రశంసించారు. అదేవిధంగా జూనియర్ ఇంటర్ ఎంపీసీలో 470కి 468 మార్కులు సాధించిన ఆర్ భువన కృతి, బి పవిత్ర లను, బైపీసీలో 440కి 436 మార్కులు సాధించిన ఆయేషా ముమ్మాదిని అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి జిల్లా ప్రగతిని రాష్ట్రవ్యాప్తంగా ఇనుమడింప చేసిన విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో ఇంకా మంచి మార్కులు తెచ్చుకొని తమ జీవితాలను వెలుగు బాటలో ఉండే విధంగా కృషి చేస్తూ తల్లిదండ్రుల ఆశలను సఫలీకృతం చేయాలని ఆకాంక్షించారు. అదేవిధంగా శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లా డుతూ కొత్తగూడెం నియోజకవర్గం నుండి విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించడం గొప్ప విశేషమని భారత దేశ అభివృద్ధికి తమ వంతు కర్తవ్యం గా పాటుపడుతూ దేశ సమగ్ర అభివృద్ధి కి దోహదపడాలని ఆకాంక్షించారు. తల్లితండ్రుల ఆశయ సాధనకు కృషి చేయాలని విద్యార్థులు ఈ విధమైన మార్కులు సాధించడానికి కృషిచేసిన అధ్యాపక వర్గానికి, యాజమాన్యానికి శుభాభినందనలు తెలియజేశారు.

# పదవ తరగతి ఫలితాల్లో మాస్టర్ మైండ్ ప్రభంజనం

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-**



ఇల్లందు పట్టణంలోని మాస్టర్ మైండ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఎండి అర్షియా తన్వీర్ 600 మార్కుల గాను 561 మార్పులు సాధించి పట్టణంలో పాఠశాల విలువను పెంపొందించింది. ఎస్.యోగేష్ 527 మార్కులు, ఎల్ లోకేష్ 523 టీ. నందిని 505 మార్కులు సాధించి మాస్టర్ మైండ్ ఘనకీర్తిని చాటారని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ సర్వేశ్వరరావు పేర్కొన్నారు. పదో తరగతి ఫలితాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థిని, విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు.

# నాచారం హై స్కూల్ లో వికసించిన విద్యా కుసుమం కోలా లోహిత స్కూల్ ఫస్ట్..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) -**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో మండల పరిధిలోని నాచారం గ్రామ హై స్కూల్ లో చదువుతున్న కోలా లోహిత స్కూల్ ఫస్ట్ క్లాస్ లో పాస్ అయింది. ఈ సందర్భంగా అశ్వరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారే ఆదినారాయణ పదో తరగతి ఫస్ట్ క్లాస్ లో విజయం సాధించిన కోలాలోహితను అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ క్రమంలోనే మండల అభివృద్ధి అధికారి రవీంద్రారెడ్డి లోహితను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జల్లిపల్లి కిషోర్ ఉన్నారు.

# మేడే స్ఫూర్తితో సమరశీల పోరాటాలు

**-శ్రమ దోపిడీని ఎర్ర జెండా సహించబోదు : బాగం**

**-ఎర్రబారిన కామంచికల్**

**-సిపిఐ ఆధ్వర్యంలో ప్రదర్శన, బహిరంగ సభ**

**ఖమ్మంరురల్ సూర్య మేజర్ న్యూస్ :**

మేడే స్ఫూర్తితో సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. ఎర్ర జెండా నేతృత్వాన మాత్రమే హక్కుల సాధన జరిగిందని భవిష్యత్తులో సైతం ఎర్ర జెండానే ప్రజలకు అండ, దిక్సూచి అని ఆయన తెలిపారు. కామంచికల్లో మేడేను పురస్కరించుకుని సిపిఐ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన -నిర్వహించారు. కామంచికల్ గ్రామం ఎర్రబారింది. సమీప గ్రామాల నుంచి వచ్చిన సిపిఐ, ఏఐటియుసి కార్యకర్తలు ఎర్ర చొక్కాలు ధరించి భారీ ప్రదర్శన నిర్వహించారు. కామంచికల్ చుట్టు పక్కల గ్రామాల్లో అరుణ పతాకాలను ఆవిష్కరించి మేడే -ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కామంచికల్లో జరిగిన మేడే సభలో హేమంతరావు మాట్లాడుతూ హక్కుల కోసం, ప్రజా -సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ నేతృత్వాన ఏఐటియుసి ఆధ్వర్యంలో బహుముఖ పోరాటాలు -నిర్వహించడం జరిగిందన్నారు. అనేక పోరాటాల ఫలితంగా ప్రజలకు ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు హక్కుల సాధన జరిగిందని హేమంతరావు తెలిపారు. శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పని గంటల కాలాన్ని తగ్గించమని జరిపిన పోరాటం ప్రపంచ కార్మికులకు ఒక స్ఫూర్తినిచ్చిందని ఆయన తెలిపారు. మారిన సామాజిక పరిస్థితులు, యాంత్రీకరణ, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం నేపథ్యంలో శ్రమ దోపిడీ పెరుగుతుందన్నారు. పాలకులు యాజమాన్యాలకు వత్తాసు పలకడం కార్మిక వర్గాన్ని పట్టించుకోక పోవడం జరుగుతుందని ఆయన ఆరోపించారు. మోడీ మరో అడుగు ముందుకేసి అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న హక్కుల హననానికి పూనుకున్నారని తెలిపారు. 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చే ప్రయత్నం జరుగుతుందన్నారు. కార్పొరేట్ సంస్థల యజమానులు శ్రమ కాలాన్ని పెంచుతూ మాట్లాడుతున్న మాటలు పని గంటలను పెంచాలన్న డిమాండ్ వెనక మోడీ ప్రభుత్వంతో పాటు కార్మిక వ్యతిరేక శక్తుల కుయుక్తి దాగి ఉందని ఆయన తెలిపారు. ప్రస్తుతం దేశంలో కనిపించని నియంతృత్వం నడుస్తుందని ప్రశ్నించేతత్వాన్ని చంపేయాలని పాలకులు ప్రయత్నిస్తున్నారన్నారు. ఒక పక్క నక్సలిజం నిర్మూలన పేరుతో అడవుల్లో అంతర్గత యుద్ధాన్ని ప్రభుత్వమే కొనసాగిస్తుంటే మరో పక్క



అర్బన్ నక్సల్స్ పేరుతో ప్రశ్నించే వారిని బంధించాలని చూస్తున్నారని హేమంతరావు తెలిపారు. ఒక పక్క హక్కుల హననం జరుగుతుంటే మరో పక్క పెరుగుతున్న ఆర్థిక అంతరాలు భవిష్యత్తుపై భయాన్ని కలిగిస్తున్నాయన్నారు. కోట్ల రూపాయల సంపద ఒక శాతం పెట్టుబడిదారుల చేతుల్లో పోగుబడిందని ఆయన తెలిపారు. పేదలు మరింత పేదలవుతున్న నేపథ్యంలో కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. కమ్యూనిస్టుల అవసరాన్ని పేదలు, లౌకిక, ప్రజాస్వామిక వాదులు గుర్తించారని అతి త్వరలోనే యావత్ సమాజం కమ్యూనిస్టుల అవసరాన్ని గుర్తించి ఎర్రజెండా నీడన పోరాటాలకు సిద్దం కాక తప్పదని హేమంతరావు తెలిపారు. ఖమ్మం రూరల్ మండలంలో ప్రత్యేకించి కామంచికల్ పరిసర గ్రామాల్లో పేదల అభ్యున్నతి కోసం పోరాడిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి మాత్రమే ఉందన్నారు. అప్పుడు, ఇప్పుడు ఎప్పుడైనా ఈ ప్రాంతంలో పేదలకు అండ సిపిఐ 1/2 మాత్రమేనని ఆయన తెలిపారు. సిపిఐని తగ్గించాలని చూసినా, సిపిఐలో పనిచేస్తున్న వారిని ఇబ్బందులు పెట్టాలని చూసినా వారు రాజకీయంగా కనుమరుగైపోయారు తప్ప కమ్యూనిస్టు పార్టీ మాత్రం పురోభివృద్ధి సాధించిందన్న విషయాన్ని గుర్తెరిగి మసలుకుంటే మంచిదని ఆయన తెలిపారు. తొలుత గూడూరు పాడు నుండి ద్విచక్ర వాహన ర్యాలీ మొదలై పిట్టల వారి గూడెం, గుండాల తండా, తనగంపాడు, తీర్థాల మీదుగా కామంచికల్లు చేరుకుంది. కలింగి మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు సిద్దినేని కర్ణకుమార్, జిల్లా నాయకులు పుచ్చకాయల కమలాకర్, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఉసికల రవి, సీతారాములు, బొప్పి గాంధీ, షాహీన్, నర్సింహారావు, వేములపల్లి రాధాకృష్ణ, నువ్వుల మోహన్రావు, మీరా, దాసరి అశోక్, సురేష్, శారద, బొప్పి నాగేశ్వరరావు, గుండ్ర భరత్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మికులారా ఏకంకండి

**-మేడే సందర్భంగా జండాను ఆవిష్కరిస్తున్న మండల భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు వేల్పుల రవికుమార్**

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మే 1 :**

ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కల్లూరు పట్టణంలో మండల భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో పుల్లయ్య బంజర్ రోడ్డు ఎల్లంకి స్టేట్ లో గల భవన నిర్మాణ కార్యాలయం వద్ద గురువారం ముందుగా 139వ మేడే ను పురస్కరించుకొని మండల భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు వేల్పుల రవికుమార్ జండా ఆవిష్కరణ చేశారు అనంతరం రాష్ట్రీయ రహదారి వెంపటి రాధాకృష్ణమూర్తి హాస్పిటల్ రోడ్డు ప్రక్కన గల స్తూపం వద్ద కూడా జెండాను ఆయన ఆవిష్కరించారు కార్మిక సోదరులు ప్రతి ఒక్కరు డప్పు వాయిద్యాలతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మీడియాతో ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని దినం కోసం చికాగో నగరంలో జరిగిన విరోచత పోరాటం ఉధృతమై అనేకమంది కార్మికులు క్రమ తమ ప్రాణాలను ఫణంగా పెట్టి సాధించుకున్న 8 గంటల పని ధినాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను నేటి కార్మిక వర్గం తెలుసుకోవాల్సన ఆవశ్యకతను నేటి కార్మిక వర్గం తెలుసుకోవాల్సిన అవసరం ఉందని 139 సంవత్సరాల మేడే ఉత్సవాలను పట్టణంలో డబ్బులు బ్యాండ్ మేళాలతో పట్టణమంతా భారీ ర్యాలీ నిర్వహిస్తూ ఈ మేడే ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు మండలంలో బిల్డింగ్ వర్కర్స్ ఆటో వర్కర్స్ ఫుట్పాత్ వ్యాపారుల సంఘం కాంట్రాక్ట్ వర్కర్ ఇంకా అనేక ప్రాంతాల్లోమండలం లోనే అనేక గ్రామాల్లో మేడే



వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఈ వేడుకల్లో కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మోర్తాల పిచ్చిరెడ్డి మల్లాది బసవయ్య ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ అలీ మాజీ అధ్యక్షులు షేక్ జానీ ఉప్పు నరసింహారావు వడ్రాణపు సత్యం రాందాస్ మల్లికార్జునరావు మేకల రాజా అల్లు ఆశీర్వాదం ఎండి హనీఫ్ పొన్నం కృష్ణ కంభంపాటి బాలస్వామి కంభంపాటి చిన్న వెంకటేశ్వర్లు వేల్పుల ఏసుబాబు ఎక్కిరాల వెంకటరత్నం చెన్నారావు పగడాల నాగేశ్వరరావు ప్రకాష్ రెడ్డి సోడాబత్తుల రంగయ్య నరసింహారావు వివిధ కార్మిక సంఘాల నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**

కార్మికుల ఐక్యత దేశ అభివృద్ధికి సూచికని ఐ ఎన్ టి యు సి మండల గౌరవ అధ్యక్షులు తిరుపతి గోవిందరావు అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా గురువారం మండల పరిధిలోని పందిళ్ళపల్లి రైల్వే స్టేషన్ వద్ద ఐ ఎన్ టి యు సి జండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులందరూ ఉద్యమ స్ఫూర్తితో ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని సూచించారు. ప్రపంచ కార్మిక దినోత్సవానికి దేశంలోని ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని, సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరూ మే డే ను ఘనంగా జరుపుకుంటారని, మేడే దేశంలోని ఒక పండుపండుగల కార్మికులు జరుపుకోవడం సంతోషకరమన్నారు. మండలంలోని పలు కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిపిఎం, సిపిఐ పార్టీ కార్యాలయాల్లో నాయకులు ఘనంగా నిర్వహించారు. గ్రామ గ్రామాన మేడే పతాకం రెపరెపలాడింది. ఆటో కార్మికులు, భవనిర్మాణ కార్మికులు ఆయా గ్రామాల్లో కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పందిళ్ళపల్లి రైల్వే స్టేషన్ వద్ద జరిగిన ప్రపంచ కార్మిక దినోత్సవ కార్యక్రమంలో చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు ఐ ఎన్ టి సి నాయకులు మిరియాల మిరియాల నరసింహారావు తోట వెంకటేశ్వర్లు చిర్రబోయిన ఆనందరావు వందరాది హమాలి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి పౌండేషన్ కార్యాలయానికి ల్యాబ్ టాప్ వితరణ




**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మే 1 :**

స్ఫూర్తి ఫౌండేషన్ కల్లూరు కార్యాలయం నందు గురువారం ప్రభుత్వ మెడికల్ అధికారి వైద్యులు నవ్యకాంత్ చేతులు మీదుగా లాప్టాప్ ఆవిష్కరణ చేశారు. ఈ లాప్టాప్ ను ఆఫీస్ అవసరాల నిమిత్తం యు ఎస్ ఏ దాతలు బహుకరించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా నవ్యకాంత్ మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ వారు జిల్లా వ్యాప్తంగా చేస్తున్న కార్యక్రమాలు చాలా గొప్పగా ఉన్నాయి, ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో జరగాలని, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ కి ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రతినిధి వరకా రామారావు కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉబ్బన నాగరాజు మాట్లాడుతూ ఈ స్ఫూర్తి ఫౌండేషన్ మన కల్లూరు ప్రాంతంలో ఉండటం పేద విద్యార్థుల పాలిట వరంగా భావిస్తున్నాను, ఈ సేవలు మున్ముందు మరెన్నో కొనసాగాలని కోరుకుంటున్నానని అన్నారు. వరకా రామారావు మాట్లాడుతూ ఈ కార్యక్రమాలన్ని జరగటానికి కారకులై ముందుండి నడిపించిన శ్రీవ్యాల్ కి ధాతలకు స్ఫూర్తి ఫౌండేషన్ కల్లూరు నుండి హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వాలంటీర్లు ఉబ్బన బాబురావు, జల్ది రామకృష్ణ, బి వీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రమ దోపిడీని అరికట్టేది ఎర్రజెండా పార్టీలే..

**చింతకాని సూర్య మేజర్ న్యూస్..**

ప్రపంచ దేశాలలో నేటికీ పెద్ద పెద్ద సంస్థలలో, కంపెనీలలో గ్రానైట్ ఫ్యాక్టరీలలో, సిమెంట్ ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికుల యొక్క శ్రమను సంస్థల యజమానులు నేటికీ దోపిడీ చేస్తూనే ఉన్నారని. సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మండల కార్యదర్శి రాచబంటి రాము తెలిపారు . గురువారం మండల పరిధిలో మేడే సందర్భంగా ముందుగా పార్టీ కార్యాలయం పై ఎర్రజెండా పతాకం ఎగరవేసి వారు మాట్లాడుతూ ప్రతిరోజు కష్టపడి చెమటోడ్చి పనిచేసే అసంఘటిత కార్మికులకు పనికి సరిపడిన వేతనం అందించాలని రోజుకు 24 గంటల పని ఉంటే దానిని 18 నుండి 16 గంటలకు తగ్గించాలని, పనికి తగిన ప్రతిఫలం అందించాలని, యజమానులపై తిరగబడి పోరాటాలు నిర్వహించి చికాగో నగరంలో అసంఘటిత కార్మికుల పక్షాన నిలబడి వారి సమస్యలు పరిష్కరించేందుకు పోరాటాలు చేస్తున్న తరుణంలో పారిశ్రామికవేత్తలు చేసిన తిరుగుబాటులో వీర మరణం పొందిన అసంఘటిత కార్మికుల నెత్తుటి మరకలు నుంచి వచ్చిందే ఈ ఎర్రజెండా మేడే అని తెలిపారు. ఈరోజునే మే డే గా గుర్తించి అసంఘటిత కార్మికుల ప్రతి సంవత్సరం మే డే వేడుకలను గొప్పగా నిర్వహిస్తారన్నారు . ఆనాటి నుండి ఈనాటి వరకు కార్మికుల పక్షాన నిలబడిన జెండాలే ఎర్రజెండా పార్టీలని వారు తెలిపారు ఎక్కడ పేదోడికి కష్టం వస్తే అక్కడ





నిలబడి వారికి న్యాయం చేసే దిశగా సిపిఎం పార్టీ ఉంటుందని తెలిపారు. చింతకాని, పందిళ్ళపల్లి, బొప్పారం మత్కేపల్లి నామవరం, నాగులవంచ, రేపల్లెవాడ, పాతర్లపాడు, నరసింహాపురం తిమ్మినేనిపాలెం గ్రామాలలో మేడే వేడుకలను జరిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం మండల కార్యదర్శి వత్సవాయి జానకిరాములు, మండల కమిటీ సభ్యులు దేశ బోయిన ఉపేందర్, సిఐటియు మండల కార్యదర్శి గద్దం రమణ, లింగం కోటేశ్వరరావు, నన్నకు కృష్ణమూర్తి, గద్దం కోటేశ్వరరావు, కిలారి. బుచ్చిబాబు, తదితరులు మేడే వేడుకల్లో పాల్గొన్నారు.

# కష్టపడితే ఫలితం పొందుకోవటం తథ్యం

## - సత్తుపల్లి ఏఈ శరత్ .

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి శాసనసభ్యులు గౌరవనీయులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్నంలో నవభారత్ టెక్నో కళాశాల లో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ విద్యార్థులకు విజనరీ డైరెక్టర్ జొన్నగడ్డ రాజు సమక్షంలో జరుగుతున్న కార్యక్రమంలో సత్తుపల్లి ఏఈ శరత్ మాట్లాడుతూ తన ఒక జీవిత అనుభవాన్ని, తండ్రి లేనప్పటికి జీవితంలో ఏదో ఒకటి సాధించాలని సంకల్పంతో, మందలపల్లి మోడల్ స్కూల్లో చదివి, కల్లూరు ఇంటర్మీడియట్ కళాశాలలో చదివి బీటెక్ చదివి మూడు సంవత్సరాలు ఉద్యోగం సాధించాలని కఠోర శ్రమ కఠోర దీక్షతో కుటుంబ సభ్యుల సహకారంతో చదివి ఈరోజు మీ ముందు మాట్లాడుతున్నాను. మీరు కూడా కష్టపడితే ఏదో ఒక రోజు దాని ఫలితాలు మీరు పొందుకుంటారని, శ్రమించనిది విజయం లేమని తెలిపారు...ఇలాంటి కోచింగ్ మీకు నిర్వహిస్తున్న సత్తుపల్లి శాసనసభ్యులకు ప్రత్యేకమైన



ధన్యవాదాలు తెలుపుతున్నాను.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గాదె నర్సింహారెడ్డి మే డే శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఒక్కళ్ళు కఠోర శ్రమతో జీవితంలో ఉన్నత స్థాయి చేరాలని మనస్ఫూర్తిగా కోరుతూ విజనరీ యాజమాన్యం సత్తుపల్లి ఏఈ కి చిరు సత్కారం చేయడం జరిగింది కార్యక్రమంలో విజనరీ డైరెక్టర్ ఖమ్మంపాడు రామకృష్ణ, అధ్యాపకులు గోపాల్ రావు, ఎండి రేష్మ, కరిముల్లా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మికులు కర్షకుల పక్షాన నిలిచేది ఎర్రజెండానే......

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**



భారత కమ్యూనిస్టు పార్టీ చింతకాని మండల పార్టీ కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏపూరి రవీంద్ర బాబు మే డే సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చింతకాని మండల పార్టీ కార్యదర్శి పావులూరు మల్లికార్జున మాట్లాడుతూ కార్మికులు కర్షకులు పక్షాన ఎల్లప్పుడూ నిరంతర పోరాటాలు చేసేది ఎర్రజెండా మాత్రమేనని అన్నారు. ఎంతోమంది వీరులు త్యాగాల ఫలితంగా కార్మికులు స్వాతంత్ర ఫలాలు అందాయని ఎనిమిది గంటల పని విధానం ఎర్రజెండా మూలంగా సాధ్యమైంది అని ఎంతోమంది కార్మికుల కార్మిక నాయకుల త్యాగాల రోజు పుట్టిన ఈ మేడే అని ఈ భూ ప్రపంచం మానవాళి ఉన్నన్ని రోజులు ఎర్రజెండా ఎప్పటికీ నిలిచి ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూచిపూడి రవి రైతు సంఘం మండల అధ్యక్షులు దొబ్బల వెంగళరావు సిపిఐ మండల సహాయ కార్యదర్శి లు దూసరిగోపాలరావు అబ్బూరి మహేష్ మండల నాయకులు కొల్లి రవి సింగారపు సత్యనారాయణ అవులూరి రామిరెడ్డి జానకిరామ్ చలమల అనిల్ పాల్గొన్నారు

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌ను తిప్పి కొట్టండి

## –టి యు సి ఐ డిమాండ్




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

కార్మిక వర్గం పోరాట సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 15 చట్టాల ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తుందని మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా ఆమోదించి అమలు చేయడం వలన కార్మికులను కట్టు బానిసలుగా మార్చబోతుందని దీనికి వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ( టియుసిఐ) ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు సి వై పుల్లయ్య జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్ జిల్లా నాయకులు కే పుల్లారావు కార్మికులకు పిలుపునిచ్చారు. 139 మే డే సందర్భంగా పెనుబల్లి మండలంలో లంక సాగర్ ప్రభుత్వ హాస్పటల్ నందు టి యు సి ఐ ఆధ్వర్యంలో అరుణ పతాకాలను ఎగరవేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులరేషన్ కై సమాన పనికి సమాన వేతనంక ఉద్యోగ సామాజిక భద్రతతో జీవించడానికి సరిపడే లివింగ్ వేతనాలకై పీఎఫ్ ఈఎస్ఐ సంక్షేమ బోర్డుల కోసం పోరాడాలని వారు అన్నారు. అసంఘటిత కార్మిక వర్గానికి ఎలాంటి సోషల్ సెక్యూరిటీ లేదని సంక్షేమ రాజ్యంలో సామాజిక భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాన్నిదని కానీ ఆ బాధ్యతను మరిచిపోయిందని అన్నారు. ఒక ప్రక్క కార్పొరేట్లకు 15 లక్షల కోట్లు రాయితీలు కారు చౌకగా ప్రభుత్వ రంగ సంస్థలను అప్పగించడం జరుగుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ జిల్లా నాయకులు బీరెల్లి లాజర్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేందర్ ,కే రమేష్, పాపారావు, సీతయ్య సత్యం ,నరసింహారావు ,రాజు ,లక్ష్మి, బేబీ మారేశ్రావ్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన రమేష్ స్కై స్కూల్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో రమేష్ స్కై స్కూల్ విద్యార్థులు విజయభేరి మోగించారు. ఎస్ లాస్య శ్రీ 582 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచింది. చెన్ను హేమ సంధ్య 566, ఎస్ గాయత్రి 566 మార్కులు సాధించారు మొత్తం 23 మంది విద్యార్థుల్లో పది మంది విద్యార్థులు 500 పైగా, 13 మంది విద్యార్థులు 415 పైగా మార్కులు సాధించి 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు రమేష్ స్కూల్ ప్రిన్సిపాల్ కురివేటి రమేష్ బాబు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరస్పాండెంట్ లలితా భవాని, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు అభినందించారు .ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, సహకరించిన ఉపాధ్యాయ బృందానికి, తల్లిదండ్రులకు కురువేటి రమేష్ బాబు, లలిత భవాని లు కృతజ్ఞతలు తెలిపారు.




# రొంపిమళ్లలో విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**



ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మధిర మండల పరిధిలోని రొంపిమళ్ల గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన శీలం మల్లికార్జున్‌రెడ్డి (33) తన ఇంట్లో విద్యుత్ బోర్డుకు కూలర్ కు సంబంధించిన ప్లగ్ పెడుతున్న క్రమంలో విద్యుత్ షాక్ గురై చనిపోయినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న మధిర రూరల్ ఎస్ఐ లక్ష్మీ భార్గవి తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుడి తల్లి శీలం లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి ఇంకా వివాహం కాలేదు. మల్లికార్జున్ రెడ్డి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# కార్మికులు ఏకమై హక్కులను కాపాడుకుందాం

### -ఘనంగా 139 వ మే డే ఉత్సవాలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**




పంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా సిపిఎం -సిఐటియు - ప్రజా సంఘాల ఆధ్వర్యంలో 139 వ మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్మిక హక్కులు కాలరాస్తున్న కేంద్ర, పాలకులకు తగిన బుద్ధి చెప్పాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు చలమాల విఠల్ రావు అన్నారు. పెనుబల్లి మండల కేంద్రం వి.ఎం. బంజర్ సెంటర్ నందు సిపిఎం, సిఐటియు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆనందోత్సాహాలతో ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహించారు. సాయిబాబా గుడి నుండి రింగ్ సెంటర్,హాస్పటల్ వరకు మరియు అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎర్ర ఎర్రని జెండాలు ఎగరవేసి, కార్మికులందరూ మే డే శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముందుగా సిపిఎం పార్టీ జెండాను జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు ఆవిష్కరించారు. సిఐటియు దిమ్మ వద్ద జెండాను సీనియర్ సీఐటీయూ నాయకులు తాంద్ర రాజేశ్వర ఆవిష్కరణ చేశారు. హమాలీ యూనియన్ జండా ఆవిష్కరణలు మిద్దె స్వామి, అన్నపురెడ్డి లక్ష్మయ్య, గుజ్జ వెంకటేశ్వర్లు ఎగరవేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జెండాను కొప్పుల గోవిందరావు, మరొక జెండాను చందు, పెయింటర్స్ వర్కర్స్ జెండాను అంజి, మెకానిక్స్ యూనియన్ జండాను యూసెఫ్, సెంట్రింగ్ వర్కర్స్ జెండాను కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జెండాను గాయం తిరపతి రావు, చెమట విశ్వనాథం ఎగరవేశారు. మండలంలోని లంకపల్లి, సుందరయ్య కాలనీ, కొత్త లంకపల్లి, మండల పాడు, రామచంద్ర బంజరు, మండల పాడు క్రాస్ రోడ్, లంక సాగర్, టేకులపల్లి, బ్రహ్మలకుంట, ఉప్పల చిలక, ఎడ్ల బంజరు, పార్థసారథి పురం, భావనపాలెం, పెరికుంట, కొత్త కారాయి గూడెం, తుమ్మలపల్లి, గ్రామాలలో సిపిఎం ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు జండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు, సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, సిపిఎం మండల కమిటీ సభ్యులు నల్లమల్ల అరుణ ప్రతాప్, చెమట విశ్వనాథం, చలమాల నరసింహారావు, మిట్టపల్లి నాగమణి, తడికమళ్ళ చిరంజీవి, సండే సత్యం, భూక్య ప్రసాద్, గుడిమెట్ల బాబు, చిలకా రామచంద్రుడు, పోతిని బుచ్చియ్య, వివిధ రంగాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# పనిచేసే వారికి ఎల్లవేళలా ప్రశంసలు లభిస్తాయి

### - పసుపులేటి పదవీ విరమణసభలో ఆర్టీసీ డి ఎం.
### - ఘనంగా పసుపులేటి పదవి విరమణ.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



ప్రజల కోసం పనిచేసే వారికి అన్నివేళలా అన్ని వర్గాల నుంచి ప్రశంసలు లభిస్తాయని సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి అన్నారు.సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న పసుపులేటి సుబ్బారావు ఉద్యోగ విరమణ సభ స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో జరిగింది.అధికారులు, సిబ్బంది,బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆయన సేవలను ప్రశంసిస్తూ పూలమాలలు, శాలువాలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు.విశ్వశాంతి స్కూల్ ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలోడిపో మేనేజర్ రాజ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ..గత 38 సంవత్సరాలుగాసుబ్బారావు ఆర్టీసీలో వివిధ హోదాలలో అంకితభావంతో సంస్థ అభివృద్ధికి అలుపెరగని కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. దీనికి ప్రతిఫలంగా 7 సార్లు ఆయన ఆర్టీసీ అధికారుల నుంచి అవార్డులు అందుకోవడం జరిగిందన్నారు.కుటుంబ బాధ్యతలు , ఉద్యోగ బాధ్యతలు విజయవంతంగా నిర్వహించడంతో పాటు ఆర్థికంగా వెనకబడిన తన బంధువుల పిల్లలకు ఆశ్రయం కల్పించి వారి ఉన్నత చదువులకు తోడ్పాటు అందించి తద్వారా వారు మంచి స్థానంలో నిలబడటానికి సుబ్బారావు, సుశీల దంపతులు చేసిన కృషిని అభినందించారు. సహాయ డిపో మేనేజర్ విజయ శ్రీ మాట్లాడుతూ ఆర్టీసీ కండక్టర్ గా, ఏడిసిగా, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్గా సుబ్బారావు సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఎంఎఫ్ సాహితి, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు. సుబ్బారావు నివాసంలో ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా ప్రస్తుతం వివిధ హోదాలలో ఉన్న బంధువులు ఈ సందర్భంగా ఆయన సేవలను ప్రస్తావిస్తూ ఘనంగా సత్కరించారు.

# మే 20న కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా జరిగే సమ్మెను విజయవంతం చేయండి

### - ఘనంగా సిపిఐ, ఎఐటియుసి ఆధ్వర్యంలో139 వ మేడే ఉత్సవాలు
### - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, మందడపు రాణి

**మధిర సూర్య మేజార్ న్యూస్**



సిపిఐ ఎఐటియుసి మధిర పట్టణ మరియు మండల కమిటీల ఆధ్వర్యంలో 139వ మేడే ఉత్సవాలను వివిధ గ్రామాల్లో, పట్టణ కూడలిల్లో ఎర్రజండాలను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు మాట్లాడుతూ 1920లో భారతదేశంలో ఎఐటియుసి ఆవిర్భావం తరువాత కార్మిక వర్గ హక్కుల కోసం శ్రమ దోపిడికి వ్యతిరేకంగా అనేక చారిత్రాత్మక పోరాటాలు జరిపి కార్మిక హక్కులు సాధించుటలో ఎఐటియుసి పాత్ర మరువలేనిది అని అన్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న కార్మిక వర్గాలు అనుభవిస్తున్న హక్కులలో ఏ ఒక్కటి కూడా పోరాటాలు జరుపకుండా సాధించుకోలేదని తెలిపారు. నేడు భారత దేశంలో మోడి ప్రభుత్వం వచ్చిన తరువాత 44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి 4లేబర్ కోడ్స్ తీసుకువచ్చి కార్మిక వ్యతిరేకినని మోడి ప్రభుత్వం నిరూపించుకుంది అని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా, కార్మికులకు వ్యతిరేకంగా అనుసరిస్తున్న తీరుకు నిరసనగా ఈ నెల 20న జరుగు దేశవ్యప్త సమ్మె జయప్రదం చేయటంలో కార్మిక సోదరులందరు కలసి రావాలని బెజవాడ రవి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండలం కార్యదర్శి పూట్ల కొండలరావు, ఎఐటియుసి డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు, మడుపల్లి లక్ష్మణ్, చావా మురళి, మండల కార్యవర్గ సభ్యులు రామానుజం, శిలువేరు శ్రీను, శేషగిరి, కామేశ్వరరావు, నాగకృష్ణ, ఎఐటియుసి మండల కార్యదర్శి పూట్ల రామకృష్ణ, మున్సిపల్ వర్కర్ యూనియన్ నాయకులు నాగేంద్రం, నరేష్, ఆటో యూనియన్ నాయకులు అక్కులు, శ్రీను యాదవ్, గుమ్మస్తాల సంఘ నాయకులు చెరుకూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# “మే”డే ఘనంగా నిర్వహించడం నాయకులు కార్మికులు.. సిపిఐ

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి మే) మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ తనకం చందర్రావు ఎగరవేయడం జరిగినది.మే డే ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని నినదించిన కార్మికులు.పండుగను ఘనంగా జరుపుకున్న కార్మికులు కర్షకులు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉంగరాల సుధాకర్ రైతు సంఘం మండల నాయకులు పుచ్చకాయల శ్రీనివాసరావు మండల సీనియర్ నాయకులు తాతా వెంకటేశ్వర్లు పాటి అనంత రాములు గుగులోతు మంగు నర్సింగ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కార్మికుల కష్ట సుఖాల్లో ఎల్లప్పుడూ తోడు, నీడగ ఉంటాము - ఎమ్మెల్యే మట్టా

### - సింగరేణి ఓ సి కార్మికుల తో కలిసి “మేడే “ వేడుకల్లో పాల్గోన ఎమ్మెల్యే మట్ట దంపతులు.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్బంగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్ విజయకుమార్ దంపతులు కిష్టారం సింగరేణి ఓ సి కార్మికులు తో కలిసి “మేడే “ వేడుకల్లో పాల్గోని జెండా ఆవిష్కరించి, కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేసినరు.ఎమ్మెల్యే మాట్లాడుతూ మేము గెలిచిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం సహకారం తో సత్తుపల్లి సింగరేణి కార్మికులు సమస్యలు ఎన్నో పరిష్కరించాము అని, సింగరేణి కాంట్రాక్టర్ లతో మాట్లాడి 5 నెలలు పెండింగ్ లో వున్న కార్మికుల జీతాలు, పీ ఎఫ్ లు ఇప్పించటం జరిగింది అని తెలిపారు..సింగరేణి జీ ఏం తో, పీ వో తో మాట్లాడి స్థానిక సమస్యలు పరిష్కరించటం మరియు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ లు కూడా కార్మికులకు అందించటం జరిగింది అని తెలిపారు. సింగరేణి లో స్థానికులకు 80% ఉద్యోగాలు అందించాలి అని తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రివర్యులు బట్టి కి, శ్రీ తుమ్మల కి, శ్రీ పొంగులేటి తెలియజేయ్యటం వారందరి సహకారం తో సత్తుపల్లి సింగరేణి లో నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పించటం జరిగింది అని తెలుపుతూ కార్మికుల కష్ట సుఖాల్లో ఎల్లప్పుడూ తోడు, నీడగ ఉంటామని డాక్టర్ మట్టా దంపతులు తెలిపినారు. ఈ కార్యక్రమం లో సింగరేణి పి వో నరసింహ రావు, సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,మాజీ వైస్ చైర్మన్ సుజాల రాణి,సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, ఇమ్మనేని ప్రసాద్ రావు, కిష్టారం గ్రామ కాంగ్రెస్ నాయకులు, సింగరేణి ఉద్యోగులు, కార్మిక సోదరులు, కాంట్రాక్టర్ లు మరియు కాంగ్రెస్ నాయకులు, సింగరేణి కాంగ్రెస్ అనుబంధ సంస్థ ఐ ఎన్ టి యు సి సభ్యులు పాల్గొన్నారు.

# పని గంటల పెంపుదలను కార్మిక వ్యతిరేక లేబర్ కోర్సును తిప్పి కొట్టండి

## –139 మే డే కార్యక్రమంలో పౌర హక్కులసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే రవి పిలుపు




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

నేడు దేశంలోనీ పెట్టుబడిదారులు కార్మిక రక్తన మరింతగా పీల్చిపి చేసి సంపద పోగు చేసుకోవడానికి 12 గంటల పనిని పెంపుదల ముందుకు ప్రభుత్వంతో చేతులు కలిపి తీసుకురావడం కోసం ప్రయత్నిస్తుందని అదేవిధంగా కార్మికులు సాధించుకున్న 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకురావడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని వీటిని కార్మికులు పోరాటాల ద్వారా తిప్పికొట్టాలని పౌరుహక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే రవి కార్మికులకు పిలుపునిచ్చారు . 137 వ మేడే సందర్భంగా సత్తుపల్లి మండలంలో రుద్రాక్ష పల్లి కాకర్లపల్లి సత్తుపల్లి సింగరేణి లో మేడే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. మేడే సందర్భంగా సింగరేణిలో అరుణ పతాకాన్ని కూకలకుంట్ల రవి ఆవిష్కరించడం జరిగింది. అనంతరం కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ దేశంలో 47 కోట్ల మంది శ్రమజీవులలో కేవలం ఏడు కోట్ల మందికి మాత్రమే ఉద్యోగ సాంఘిక భద్రత తగిన వేతనాలతో జీవిస్తున్నారని మిగతా 40 కోట్ల గ్రామ జీవులందరికీ సరిపడ వేతనాలు లేక బ్రతుకు భద్రత లేక కొట్టుమిట్టాలాడుతున్నారని రాజ్యాంగం కోర్టుల గురించి ఉప్పల వల్లించే పాలకులు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పును రాజ్యాంగం ప్రకారం ఎందుకు అమలు చేయడం లేదో సమాధానం చెప్పాలని మనిషి జీవించటానికి సరిపడే వేతనాలు ఎందుకు నిర్ణయించడం లేదని సమాధానం కేంద్ర ప్రభుత్వం చెప్పాలని వారు అన్నారు. అనంతరం ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ( పి ఎస్ సి డబ్ల్యూ యు) రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అమర్లపూడి శరత్ కోశాధికారి సీఐ పుల్లయ్య మాట్లాడుతూ శ్రామిక వర్గం జీవించటానికి లివింగ్ వేతనాలను సరిపడా విధంగా ఇవ్వాలని అందుకు కార్మిక వర్గం పోరాడాలని, కార్మిక వర్గం సాధించిన 404 కార్మిక చట్టాలలో 15 చట్టాలను ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేసి మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా ఆమోదించి అమలు చేయటం వలన కార్మికులను కట్టు బానిసలుగా మార్చుకుంట ున్నారని,ట్రేడ్ యూనియన్ హక్కులైనా సమ్మె వేతనాల గురించి బేరసారాలు లేకుండా చేయటం అధిక పని గంటల నియమితకాల పరిమితి గల ఎంప్లాయ్మెంట్ ఉండే విధంగా నిబంధన పరిశ్రమల మూసివేత మరియు కార్మికుల తొలగింపులకు కొలతరం అవకాశాలను కోడ్స్ లో పొందుపరిచారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు గంట శ్రీనివాసరావు, మండల కార్యదర్శి తాటి రాజు, కార్మికులకు సంఘీభావం తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో దారావత్ వెంకటేశ్వరరావు, శ్రీను, చెన్నారావు, వెంకటేశ్వరరావు, రవి, వెంకటేష్, కృష్ణ, మురళి, వెంకటేశ్వరరావు.

# కార్మిక వర్గాలు ఐక్య ఉద్యమాలు నిర్వహించాలి

### – ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ

### –ముష్టికుంట్ల లో ఘనంగా మేడే వేడుకలు,–'రెడ్ ర్యాలీ' నిర్వహించిన సిపిఎం శ్రేణులు





**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా కార్మికు వర్గం ఐక్య ఉద్యమాలు నిర్వహించినప్పుడే ఎర్రజెండా లక్ష్యం నెరవేరినట్లవుతుందని సిపిఎం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ముష్టికుంట గ్రామంలో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో గురువారం మేడే వేడుకలను అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఆ పార్టీ కార్యకర్తలు గ్రామంలోని రెడ్ ర్యాలీ నిర్వహించారు. సిపిఎం కార్యాలయం వద్ద సిపిఎం పతాకాన్ని బుగ్గవీటి సరళ ఎగురవేశారు. గ్రామంలోనే వివిధ కూడలలో ఏర్పాటుచేసిన సిపిఎం దిమ్మలపై సిపిఎం నాయకులు ఎర్ర జెండా లను ఎగురవేశారు. ఈ సందర్భంగా బుగ్గవీటి సరళ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను అమలు చేయకుండా పెట్టుబడిదారీ విధానాలకు ఉపయోగపడే చట్టాలను మాత్రమే అమలు చేస్తున్నారని విమర్శించారు. చికాగో నగరంలో పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం జెండా ఎర్రజెండా కార్మికుల రక్తం నుంచి పుట్టిందన్నారు. ఎర్రజెండా లక్ష్యం కార్మికుల హక్కుల సాధనే ధ్యేయం అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా కార్మిక చట్టాలను రద్దు చేసుకుంటూ వస్తుందన్నారు. ఉన్న చట్టాలను అమలు చేయకుండా పెట్టుబడిదారీ విధానాలకు అనుకూలంగా ఉండే కార్మిక చట్టాలను తీసుకువస్తూ కార్మికుల శ్రమ దోపిడీని చేస్తుందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం మతాల, కులాల పేరుతో దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తుందని ఈ ప్రయత్నాలను కార్మిక వర్గం తిప్పి కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కొంగర వెంకటనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బంధం వెంకటరాజ్యం, మాజీ సర్పంచ్ కొమ్ము శంకర్రావు, సిపిఎం మండల కమిటీ సభ్యులు దొప్ప కొరివి వీరభద్రం, కందికొండ శ్రీనివాసరావు, బంధం శ్రీనివాసరావు, పిల్లల మర్రి వెంకట అప్పారావు, బూర్గుల అప్పాచారి, పిల్లలమర్రి నాగేశ్వం రావు, బొడ్డుపల్లి కోటేశ్వరరావుషేక్ హస్సన్, ధారగాని కృష్ణమూ ర్తి, దారగాని కొండలు, బోయినపల్లి కృష్ణమూర్తి, బొడ్డుపల్లి నాగచంద్రుడు, బొడ్డుపల్లి బ్రహ్మం, బొడ్డుపల్లి కోటేశ్వరావు పాల్గొన్నారు.

# బోనకల్‌లో ఘనంగా "మేడే" వేడుకలు

### –ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య 112వ జయంతి



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

139వ ప్రపంచ కార్మికుల దినోత్సవం "మేడే" దినోత్సవాన్ని వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బోనకల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. నిరాడంబరుడు, త్యాగధనుడు, సిపిఎం పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మేధావి పుచ్చలపల్లి సుందరయ్య 112వ జయంతి ఘనంగా నిర్వహించారు. బోనకల్ లోని స్థానిక సిఐటియు కార్యాలయం వద్దవద్ద కార్మిక వర్గాల సమక్షంలో సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు కార్మిక జెండాను ఎగరవేశారు. భవన నిర్మాణ రంగం మండల కార్యదర్శి ఎస్ కె బుజ్జి ఆ సంఘం జెండాను ఆవిష్కరించారు. బోనకల్ – జగ్గయ్యపేట ఆటో వర్కర్స్ సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం అధ్యక్షులు ప్రభాకర్ ఆటో కార్మికుల పక్షాన జెండాను ఎగురవేశారు. మేడే సందర్భంగా పది రంగాల్లో పనిచేసే కార్మికులు బోనకల్ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బోనకల్ గ్రామంలోని మరో రెండుచోట్ల సిపిఎం, కార్మిక సంఘం నాయకులు గంగుల శివ, ఉప్పర శీను లు ఎర్ర జెండాలను ఎగురవేశారు.బోనకల్ గ్రామ భవన నిర్మాణ నాయకులు కిలారు. సురేష్, గుగులోతు పంతు, భూక్యా జాలు, గంగుల శివ మేడే జెండాను ఎగరవేశారు.పుచ్చలపల్లి సుందరయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరావు పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, గుగులోతు నరేష్, తెల్లాకుల శ్రీనివాసరావు, వివిధ కార్మిక సంఘాల నాయకులు, పంచాయతీ కార్మికులు,ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం భీభత్సం సృష్టించిన ఈదురు గాలులు..

### –నెలకొరిగిన విద్యుత్ స్తంభాలు,చెట్లు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే1)మండలంలో బుధవారం రాత్రి వీచిన ఈదురు భీభత్సన్ని సృష్టించారు. ఈదురు గాలులతో పెద్ద చెట్లు, విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. దీంతో విద్యుత్, ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కల్గింది. గిద్దవారిగూడెంలో పెద్ద చెట్లు విరిగాయి. రెండు విద్యుత్ స్తంబాలు నెలకొరిగాయి. కారేపల్లి క్రాస్ రోడ్‌లో భూక్యా శంకర్ కు చెందిన ఐదెకరాల బొప్పాయితోట ఈదురు గాలులలు నెలకొరిగింది. చేతికి వస్తున్న దశలో తోట ధ్వంసం కావటంతో రైతు దిక్కుతోచని స్థితిలో ఉన్నాడు. తనకు రూ.10 లక్షల నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. కారేపల్లి%–%కారేపల్లి క్రాస్ ప్రధాన రహదారివెంట చెట్లు విరిగి విద్యుత్ తీగలపై పడటంతో విద్యుత్ తీవ్రంగా శ్రమించి వాటిని తొలగించి విద్యుత్ సరఫరాను పునరుద్దించారు. విశ్వనాధపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ సంపత్‌కుమార్ సందర్శించారు. కొనుగోలు కేంద్రంలో పూర్తి రక్షణ చర్యలు చేపట్టటంతో ఎలాంటి నష్టం వాటిల్లలేదు.



# కులగణనచారిత్రాత్మకనిర్ణయం

## బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్



**లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** ప్రధాని మోదీ నాయకత్వంలో రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ రాబోయే జనాభా లెక్కింపులో కులగణనను చేర్చాలని తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైందని బీజేపీ మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీనాయక్ అన్నారు. గురువారం మండలపరిధిలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు, కుల సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు దీనికి సహకరించాలని వారు విజప్తి చేశారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలగబోతోందని, అత్యంత శాస్త్రీయంగా కేంద్రం నిర్వహించే ఈ సర్వేలో కులాల వారీగా జనాభా వివరాలు తెలుస్తాయని పేర్కొన్నారు. ఏ కులానికి నష్టం వాటిల్లకుండా రిజర్వేషన్ల అమలులో న్యాయం జరుగుతుందన్నారు. మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ విజయమంటూ ఆ పార్టీ నేతలు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కులగణనకు వ్యతిరేకి అని, ఆ పార్టీ ఏనాడూ దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించకపోవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వే తప్పుల తడక అని ఆరోపించారు. దేశంలో కొన్ని ఏళ్ల తర్వాత మోదీ ఈ ప్రక్రియను తిరిగి ప్రారంభించడం పారదర్శక పాలనకు నిదర్శనమని కొనియాడారు. దేశాన్ని 48 ఏళ్లపాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు బీసీల జనగణన చేపట్టలేదని పార్లమెంట్ కో కన్వీనర్ జల్లారపు శ్రీనివాసరావు విమర్శించారు. బీజేపీ 2014లో ఒక ఓబీసీ బిడ్డను ప్రధానమంత్రిని చేసిందని, కేంద్ర మంత్రివర్గంలో 27 మంది ఓబీసీలను, 12 మంది ఎస్సీలను, 8 మంది ఎస్టీలను, 5 గురు మైనారిటీలకు స్థానం కల్పించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో. గోవిందా చారి. కవిత. ధనలక్ష్మి. పారపర్తి వెంకన్న .నవీన్ కుమార్ అరుణ. కళాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** 139 వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్బంగా కొత్తగూడెం బస్టాండ్ దగ్గరలోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయంలో టిబిజికేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యులు డివివి నాగేంద్రప్రసాద్, కంచర్ల శ్రీనివాస్, కార్పొరేట్ యేరియా బ్రాంచ్ సెక్రటరీ టి.శివకుమార్, సెంట్రల్ వర్క్‌షాప్ అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ అమరేందర్, అహరోన్, అశోక్, బాచి, శ్రీకాంత్, నిజాం, హైమద్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# అత్తపై వేడి నీళ్లు పోసిన కోడలు

## ప్రాణాయాపస్థితిలో కొట్టుమిట్టాడుతున్న అత్త



**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని గొందిగూడెం గ్రామానికి చెందిన అత్తా కోడళ్ళు ఘర్షణ పడుతుంటే స్వయాన్న ఊర్మిళ అక్క ఈశ్వరి వారి ఇరువురి మధ్య ఘర్షణలో జోక్యం చేసుకుందని ఆవేశంతో పెద్దత్త పై కోడలు వాసం నవీన మరిగే వేడి నీళ్లను ఆమె ఒంటిపై పోసింది. వేడి నీళ్లు పోయడంతో ఆమె కేకలు వేయడంతో బంధువులు చేరుకొని కాలిన గాయాలతో ఉన్నటువంటి ఊర్మిళను మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బంధువులు కోడలు నవీన పై అశ్వాపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

# కాపుకృష్ణని సన్మానించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ లో టిబిజికెయస్ గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వారి స్వగృహంలో బిఆర్ఎస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘాల నాయకులతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. దేశ, రాష్ట్ర ప్రగతి కోసం కష్టించి పనిచేస్తున్న శ్రమజీవులకు అండగా నిలబడి వారి సంక్షేమం కోసం హక్కుల సాధన కోసం వారి వెంట నిలబడి నిస్వార్థంగా సేవలు అందిస్తున్న ఆయా కార్మిక సంఘాల నాయకుల సేవలను గుర్తించి మే డే దినోత్సవం సందర్భంగా టిబిజికెయస్ గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శాలువ కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అందులో భాగంగా టిబిజికెయస్ ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ ని కార్మిక వర్గానికి అందిస్తున్న నిస్వార్ధ సేవకు ఆయనకు అరుదైన గౌరవం లభించింది..టిబిజికెఏస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి సమక్షంలో టిబిజికెఏస్ గౌరవ అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శాలువ కప్పి ఘనంగా సత్కరించి మేడే శుభాకాంక్షలు తెలిపారు. పెట్టుబడి దారి శ్రమ దోపిడీ నుంచి కార్మిక వర్గాన్ని కాపాడాలని మే డే స్పూర్తితో పోరాట వారసత్వం కొనసాగిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని ఆమె పిలుపునిచ్చినట్టు ఆయన తెలిపారు.

# సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు

## చికాగో మృత వీరులకు విప్లవ జోహార్లు



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-** మండల కేంద్రం అశ్వారావుపేటలో సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా కార్యాలయంలో ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్, టియుసిఐ అనుబంధం బస్ స్టాండ్ వద్ద, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కాంట్రాక్టు వర్కర్స్ వద్ద, నారాయణపురం గ్రామంలో ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ టియుసిఐ అనుబంధం నాలుగు సెంటర్‌లలో టియుసిఐ ఆధ్వర్యంలో మేడే జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినెపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ 1886 మే 1న పాలకవర్గాల దమనకాండలో చికాగో నగరంలో కార్మిక వర్గం రక్తం చిందించిన రోజు అని అన్నారు. అలాగే మోడీ పాలన అన్ని రంగాల ప్రజల ముఖ్యంగా కార్మిక వర్గం పాలిట శాపంగా మారిందని విమర్శించారు. రాజ్యాంగం ప్రకారం ఎందుకు అమలు చేయడం లేదో సమాధానం చెప్పాలన్నారు. మనిషి జీవించడానికి సరిపడే వేతనాలను ఎందుకు నిర్ణయించ లేదో సమాధానం కావాలన్నారు. పాలకులు కుట్రలను మేడే సందర్భంగా అర్థం చేసుకోవాలని, సరిపడే వేతనాలకై పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మడకం రామకృష్ణ, పాయం పోతురాజు, ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ టియుసిఐ అనుబంధం పుట్ట సత్తిబాబు, జుజ్జురి శ్రీనివాసరావు, మహేష్‌రావు, నార్లపాటి చిలకరావు, చిన్నంశెట్టి స్వామి, నిమ్మల మురళి, నగేష్, అల్లం వెంకన్న, మడకం మంగరాజు, ప్రభుత్వ వైద్యశాల కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాచర్ల వెంకటేశ్వర్లు, నార్లపాటి సుజాత, తగరం శోభారాణి, పూకే నాగమణి, తెల్లం సమత, జే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మేడే అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యతకు సంకేతం







## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్

**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్) -** మేడే అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యతకు సంకేతమని, కార్మిక వర్గ విజయానికి చిహ్నమని కార్మిక వర్గ ప్రతిఘటన వల్లనే 8 గంటల పని దినం చట్టం చేయబడిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ అన్నారు. గురువారం139వ మేడే దినోత్సవం సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ఆఫీస్ హమాలి అడ్డ, భవనిర్మాణ కార్మికుల కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించి మేడే జెండాలు ఎగరవేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ అధిక పని గంటలకు వ్యతిరేకంగా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అనేకమంది కార్మిక యోధులు త్యాగాలు చేశారని అన్నారు. కానీ నేడు బిజెపి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం భారత కార్మిక వర్గాన్ని అణిచివేసి మేడే నాటి పూర్వపు దుర్మార్గపు రోజుల్లోకి తీసుకొని పోయేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నదని అన్నారు. కార్మిక వర్గం అనేక ఏళ్లుగా పోరాటాలు త్యాగాలతో కార్మిక వర్గం సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకురావటం దుర్మార్గమని అన్నారు. లేబర్ కోడ్‌లు ద్వారా పెట్టుబడుదారులు తృప్తి పరచడం కోసమేనని కార్మికుల్ని కట్టు బానిసలుగా మార్చడం అని అన్నారు. పాలకులు అనుసరిస్తున్న ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం మరింత పట్టుదలతో పోరాడుతూ మేడే అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలను ఉధృతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కె నరసింహారావు, సిపిఎం మండల కార్యదర్శి సోడెం ప్రసాదు, అప్పన్న కామేశ్వరావు, వెంకన్న బాబు , చెన్నారావు, లక్ష్మణరావు, ఏసు, నాగేంద్ర, మడిపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని సన్మానించిన యారం పిచ్చిరెడ్డి

**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) -** మేడే సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి ని మినిమం వెజ్ బోర్డ్ మెంబర్, ఐటిసి ఐఎన్ టియుసి ప్రధాన కార్య దర్శి యారం పిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ప్రతిమను అంద జేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి




పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి,మినిమం వెజ్ బోర్డు చైర్మన్ జనక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు శుభా కాంక్షలు తెలిపారు.

# ఉత్తమ సిఐగా రివార్డుని అందచేసిన ఎస్పీ



**పినపాక, సూర్య (మేజర్ న్యూస్)-** బయ్యారం సిఐగా విధులు నిర్వహిస్తున్న వి.వెంకటేశ్వర్లు కి జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ గురువారం ఉత్తమ సిఐ గా క్యాష్ రివార్డుని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ప్రజాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి మెరుగైన సేవలు అందించిన సి.ఐ.ని ఆయన అభినందించారు.

## బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** మే డే కార్మికుల దినోత్సవ సందర్భంగా పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో కొత్తగూడెం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం జెండా ఆవిష్కరించి, మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి, సలహాదారులు గుమ్మడి ప్రసాద్, ట్రెజరర్ కుడిపాక కోటేశ్వరరావు, కమిటీ మెంబర్లు మంగీలాల కాసిం, రియాజ్, సారయ్య, నల్లూరి భాస్కర్, అల్లం నాగేశ్వరరావు, సుబ్బారావు, కార్మికులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో మేడే వేడుకలు



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్ )-** వంండ లంలోని టేకులచెరువు, నకిరిపేట గ్రామాలలో గురువారం మేడేను పుర స్కరించుకొని సిఐటియు ఆధ్వర్యంలో మేడే వే డుకలను ఘనంగా నిర్వహించారు. బూర్గంపా డు మండలం టేకుల చెరువు శాఖ ఆధ్వర్యంలో మే డే సందర్భంగా సిపిఎం జెండా, సిఐటియు జెండాలను ఎగుర వేశారు. టేకులచెరువు గ్రా మంలో టేకుల చెరువు శాఖ కార్యదర్శి బోలా శ్రీశైలం, పాండవుల బుచ్చి రాములు, కాక ధర్మ య్య, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొ న్నారు. అదేవిధంగా ఐటీసీ ప్లాంటేషన్ నకిరి పేటలో సిఐటియు మండల కన్వీనర్ పాండవుల రామనాథం ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో ప్లాంటేషన్ వర్కర్స్ నాయన సంజీవయ్య, తేజావత్ లక్ష్మణ్,భారీ జంపయ్య, భయం లక్ష్మణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ కార్మికులారా ఏకంకండి

**కార్మిక హక్కులను సాధించుకుందాం**

**అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం**

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్**




**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్ ) –** ప్రపంచ కార్మికులందరూ ఏకంకావాలని, కార్మిక హక్కు లను సాధించుకుందామని,అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్దామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ అన్నారు.గురువారం మేడే ను పురస్కరించుకొని బూర్గంపా డు మండలంలో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యం లో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండలంలో 20 కేంద్రాలలో జెండా ఆవి ష్కరణ లు జరుపుకోవడం చేశారు.సారపాక సెంటర్లో ర్యాలీ ప్రదర్శనగా చేశారు.ఈ సందర్భంగా సిఐ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ మాట్లాడుతూ ప్ర పంచ కార్మికులు సాధించుకున్న 8 గంటల పనిని, హ క్కులను కేంద్రం బిజెపి ప్రభు త్వం 12 గంటలకు పెం చుతున్నారని ఆయన అ న్నారు.39 కార్మికుల చట్టాల ను నాలుగు లేబ ర్ కోడ్ల గా మార్చి కార్మికుల హక్కుల ను కాలరా స్తుందని ఆయన అన్నారు. అలాగే వ్యవసా య కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటే శ్వర్లు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపా ధి హామీ పని నిరుపేద వ్యవసాయ కార్మికులకు లేకుండా దూరం చేసే విధంగా ప్రయత్నిస్తుందని కుట్ర పన్నుతున్నారని ఆయన అన్నారు. హక్కు లను కాపాడుకునే విధంగా ఉపాధి కార్మికులతో పాటు కార్మికులందరూ కలిసి పోరా టంలోకి రా వాల్సిన అవసరం ఉందని ఆయన అన్నా రు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, అబిదా, భయ్యా రాము, రాయల వెంకటే శ్వర్లు, పాండవుల రామనాథం, కనకం వెంకటేశ్వర్లు, గుంటుక కృష్ణ ,పాషా, హుస్సేన్ పి చంద్రరావు ధర్మ ,మరి యమ్మ, నాగమణి, మీనా,నిమ్మల అప్పారావు, అంకు శం, శ్రీను, మల్లయ్య, హమాలి కార్మికుడు శ్రీను, రమణ య్య, బిక్కి, బిచ్చు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఎలక్ట్రిషన్ల ఆధ్వర్యంలో మేడే పండుగ



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)** ఇల్లందు మండలంలోని ప్రైవేట్ ఎలక్ట్రిషన్ ఆధ్వర్యంలో ఇల్లందు లేబర్ అధికారి నరసింహారావు చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.గురువారం స్థానిక సుభాష్ నగర్ లో మేడే పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేతివృత్తుల వారంతా కార్మికులేనని అమెరికాలోని చికాగ్ నగరంలో కార్మికులు చేసిన సమ్మె పోరాటంతో వారు చేసిన బలిదానాల వల్ల నేడు ప్రపంచవ్యాప్తంగా కార్మికులందరికీ ఎనిమిది గంటల పని దినం ఖరారు కావడం తొ కార్మికులందరూ ప్రతి సంవత్సరం మేడే పండుగను జరుపుకుంటామని తెలిపారు. సమస్యలను సాధించాలంటే పోరాట మార్గమే ఏకైక మార్గమని వారన్నారు. ఈ కార్యక్రమంలో రామ్ కోటి, బిక్షపతి, విజయ్, నరేందర్ రెడ్డి, భూక్యకోటి, సుమన్,శీను,రాము, చంద్రమౌళి, నరసింహారావు, లక్ష్మీనారాయణ, శ్రీకాంత్, శ్రీనివాస్ రావు, కన్నా,షఫీ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలోఘనంగా మేడే వేడుకలు



**ఆళ్ళపల్లి సూర్య(మేజర్న్యూస్)-** వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామపంచాయతీలలో పార్టీ జెండాలు ఆవిష్కరించి మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో వారు మాట్లాడుతూ 1886లో షికాగోలోని హే మార్కెట్లో జరిగిన కార్మికుల ప్రదర్శనే ఈ మేడే పుట్టుకకు పునాది వేసిందని ఆయన తెలిపారు. కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం గురించి నినదిస్తూ 1886, మే1న చాలామంది కార్మికులు పోరాటం చేపట్టారని దానికి మద్దతుగా నాలుగు రోజుల తరవాత షికాగోలోని హే మార్కెట్లో చాలామంది ప్రదర్శన నిర్వహించారని,కానీ ఆ ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో కొందరు కార్మికులు చనిపోయారని రోజులో కేవలం 8 గంటలు మాత్రమే పనివేళలు ఉండాలన్నదే ఆ ప్రదర్శనలో పాల్గొన్న వారి ప్రధాన డిమాండ్ అన్నారు.షికాగోలో జరిగిన కార్మిక ప్రదర్శనలో చనిపోయిన వారికి గుర్తుగా మే 1ని కార్మిక దినోత్సవంగా జరుపుకుంటమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గోగ్గేల కృష్ణయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు కొమరం హనుమంతరావు, నరెడ్ల రాంబాబు, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్కే రహీం, వార్డు సభ్యులు రేసు సురేందర్ పార్టీ మండల నాయకులు దీకొండ మల్లేష్, కసనబోయిన నరేష్, అరేం రామకృష్ణ, మద్దెల వెంకటేశ్వర్లు. రమేష్, కుంట నవీన్, సమీర్, సాయి, కందిమల్ల కుమారస్వామి, సత్య మోజు వినోద్, నిట్ట ప్రవీణ్, చింత చింటూ, దొంగరి మహేష్, వల్లాల పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మేడే సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్





**క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి.**

**ఎంపీడీవో డి శ్రీను, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య**

**క్రీడా ప్రాంగణం మల్లుపురి శేఖర్ ప్రాంగణంగా నామకరణం**

**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ,శరీర దృఢత్వం కలుగుతుందని అంతేకాకుండా స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని ఎంపీడీవో డి శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య లు అన్నారు. మే డే సందర్భంగా సిపిఐ యూత్ ఆధ్వర్యంలో మల్లుపురి శేఖర్ స్మారకార్థకంగా రెండు మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఆళ్లపల్లి మండల కేంద్రంలో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వలన శారీరక ధృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని వారు అన్నారు. అలాగే ఈ క్రీడ ప్రాంగణానికి మల్లుపురి శేఖర్ ప్రాంగణంగా నామకరణం చేశామని , గతంలో శేఖర్ క్రికెట్ కెప్టెన్ గా, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నో టోర్నమెంట్లు నిర్వహించారని ఈరోజు వారు లేకపోవడం ఎంతో బాధాకరమని అందుకే ఆయన జ్ఞాపకార్థంగా ఈ టోర్నమెంట్ ని నిర్వహిస్తున్నామని వారన్నారు. ఆటలలో గెలుపు ఓటములు సాధ్యమని స్నేహపూర్వకంగా ఆటలు ఆడుకోవాలని వారు తెలిపారు. ఈ రెండు మండలాల సాయి క్రికెట్ టోర్నమెంట్ కి సుమారు 40 టీంలు వచ్చాయని, మొదటి బహుమతి రూ 20వేలు, షీల్డ్, రెండవ బహుమతి రూ 15వేలు ప్లస్ షీల్డ్ అలాగే బెస్ట్ బౌలర్ బెస్ట్ బ్యాట్స్మెన్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ మ్యాన్ ఆఫ్ ది సిరీస్ లకు షీల్డ్ లు ఉంటాయని వారు తెలిపారు. అలాగే ఈ క్రికెట్ టోర్నమెంట్ కి సహకరించిన వ్యాపారస్తులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు కొమరం హనుమంతరావు, నరెడ్ల రాంబాబు, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్కే రహీం, వ్యాపారస్తులు నరెడ్ల వెంకన్న, గుంటోజు శ్రీనివాస్, వార్డు సభ్యులు రేసు సురేందర్ పార్టీ మండల నాయకులు దీకొండ మల్లేష్, కసనబోయిన నరేష్, అరేం రామకృష్ణ, మద్దెల వెంకటేశ్వర్లు. రమేష్,క్రికెట్ మేనేజ్మెంట్ సభ్యులు కుంట నవీన్, సమీర్, సాయి, కందిమల్ల కుమారస్వామి, సత్య మోజు వినోద్, నిట్ట ప్రవీణ్, చింత చింటూ, దొంగరి మహేష్, వల్లాల పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టియుసి ఆధ్వర్యంలో 139వ ప్రపంచ కార్మికుల దినోత్సవ వేడుకలు



**కార్మికులకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేత వెంకటరెడ్డి**

**ఐఎన్టియుసి జెండా ఆవిష్కరించిన కార్మిక నాయకుడు వెంకటేష్**

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలో గురువారం ఐఎన్టియుసి ఆధ్వర్యంలో ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలో జరిగిన మేడే వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి హాజరయ్యారు.హమాలీ,కాంట్రాక్టు కార్మికులు,ఆటో కార్మికులు,వ్యవసాయ మార్కెట్ హమాలీల సమక్షంలో ఐఎన్టియుసి యూనియన్ జండా ను కాకాటి వెంకటేష్ ఎగరవేసారు.అనంతరం వెంకటరెడ్డి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు.మే డే ను ఉద్దేశించి తెలంగాణ ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు మాట్లాడుతూ 18వ దశకంలో కార్మికులు శ్రామికుల శ్రమ దోపిడికి వ్యతిరేకంగా 1884లో అమెరికాలోని చికాగో నగరంలో ప్రైవేటీకరణ పారిశ్రామికరణ గ్లోబలైజేషన్ విధానానికి 18 గంటల పని దినానికి వ్యతిరేకంగా పురుడుపోసుకున్న ఉద్యమమే ప్రపంచ కార్మిక ఉద్యమమన్నారు.1886లో చికాగో నగరంలో హే మార్కెట్ వద్ద ప్రజాస్వామ్యబద్ధంగా శాంతియుతంగా నిరసన ర్యాలీ జరుపుతున్న సుమారు 40 వేల మంది కార్మికులు పై దురాక్రమంగా అమెరికా ప్రభుత్వ పోలీస్ కాల్పులలో కార్మికులు చనిపోవడం, వందలాదిమంది గాయపడటం జరిగిందని తెలిపారు.ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న కార్మిక నాయకులను ఉరి తీయడం దుర్మార్గమైన చర్యను చూసి చలించి పోయిన ప్రపంచ కార్మికులు సైతం స్పందించి ప్రపంచవ్యాప్తంగా అలముకున్న ఉద్యమమే కార్మిక ఉద్యమమని, %శ్రీ%ఈ ఉద్యమంలో ఎందరో కార్మిక నాయకులు,కార్యకర్తలు ప్రాణాలు కోల్పోవడం జరిగిందన్నారు.ప్రపంచ కార్మికుల పోరాటానికి నియంత ప్రభుత్వాలు తలవంచక తప్పలేదని,ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే 8 గంటల పని దినమని తెలిపారు.త్యాగధనుల ను స్మరించుకుంటూ జరుపుకునే ప్రపంచ పండగే మే డే గా జరుపుకుంటున్నామని,కార్మికులందరికి వేల్పుల నరసింహారావు మే డే శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరిమధుసూదన్ రావు, కాంగ్రెస్ పార్టీ యువజన మండల అధ్యక్షులు కంచర్ల హరీష్, జిల్లా నాయకులు దొండపాటి శ్రీనివాసరావు(వాస)ఏపూరి నరసింహారావు, రామిశెట్టి నాగేశ్వరరావు,తోట శీను,నర్వనేని పుల్లారావు, కొండం జోగారావు,మోదుగు రామకృష్ణ, ముత్తినేని గోపి,పురస్తపురపు శీను, పోతురాజు నాగరాజు, మంద దేవేందర్,పాతర్లపాటి సతీష్, దేవరకొండ కిరణ్, మాదుగుల నాగరాజు, షేక్ మహబూబ్, కత్తి గోపి,లాకావత్ రమేష్, కాంపాటి బాబు,అక్కుల నరసింహారావు, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ వికాసం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి





**ప్రతి రైతు వ్యవసాయ భూమిలో ఫామ్ పాండ్ కచ్చితంగా ఏర్పాటు చేయాలి**

**ప్రతినెల మొదటి మరియు మూడవ శుక్రవారం డ్రైడే నిర్వహించాలి**

**నెలాఖరుకల్లా ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేయాలి**

**ప్రతి మండలానికి ఒక ఇటుక తయారీ యూనిట్**

**పెండింగ్ రేషన్ కార్డులు దరఖాస్తులను వారంలోగా పరిష్కరించాలి**

**త్రాగునీటి సరఫరాలో సమస్యలను పరిష్కరించాలి**

**అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)- రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా వ్యాప్తంగా పురోగతిలో ఉన్న పలు కార్యక్రమాలు మే నెల కార్యాచరణ పై జిల్లా వ్యాప్తంగా ఉన్న జిల్లా అధికారులు,తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఏపిఎంలు, పంచాయతీ సెక్రటరీ లు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా భూగర్భ జలాల అభివృద్ధి కోసం ప్రభుత్వ ప్రతి ప్రభుత్వ కార్యాలయాలు, అంగన్వాడి సెంటర్లు, ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, ఆసుపత్రులు, రహదారుల వెంట ఇంకుడు గుంతల నిర్మాణం, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు విస్తృతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలో బోరు ద్వారా వ్యవసాయం చేస్తున్న రైతుల జాబితాను తయారు చేయాలన్నారు. తద్వారా బోరు ద్వారా వ్యవసాయం చేసే ప్రతి రైతు వ్యవసాయ క్షేత్రంలో ఫామ్ పౌండ్ నిర్మాణం కచ్చితంగా ఏర్పాటు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఫామ్ పౌండ్ నిర్మాణాల ద్వారా భూగర్భ జలాల అభివృద్ధితోపాటు చేపల పెంపకం ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అన్నారు. నిర్మించిన ప్రతి ఇంకుడు గుంతలు, ఫామ్ పౌండ్ వివరాలను జల్ సెం చెయ్ జెన్ భాగీ దారి పథకంలో భాగంగా ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ అధికారులు గ్రామాల్లో పట్టణాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రజల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించాలని ప్రతినెల మొదటి, మూడవ శుక్రవారం డ్రై డే నిర్వహించాలన్నారు. వ్యర్థ నిర్వహణలో భాగంగా జిల్లాలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్లు ఇల్లందు, చుంచుపల్లి, అశ్వరావుపేట, మణుగూరులో స్థాపనకు ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో త్రాగునీటి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. త్రాగునీటి సరఫరా లో తలెత్తే సమస్యలను త్వరితగతను పూర్తి చేయాలని, త్రాగునీటి సరఫరా ఇబ్బందులు తలెత్తినప్పుడు ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు సరఫరా చేపట్టాలని ఆదేశించారు. 2025-26 ఆర్థిక సంవత్సరం ఉపాధి హామీ పథకం లక్ష్యాలను సాధించాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా వంద రోజుల పని దినాలు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో పడుతున్న ఫామ్ పౌండ్స్, రోడ్డు ఫార్మేషన్, ట్రంచ్ వర్కులు పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ భూముల్లో ఫామ్ పౌండ్స్ ఉచితంగా ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మిస్తున్నామని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. మీ చివరి నాటికి ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అందరికీ ఏకరూప దుస్తులకు తయారీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 2025-26 వన మహోత్సవంలో భాగంగా విస్తృతంగా మొక్కలు నాటేందుకు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వనమాత్సవాంలో భాగంగా చింత, రాగి, సుబాబులు, వెలగా, సిస్సు ఔషధ మొక్కలైన ఇప్ప, కరక్కాయ, తులసి, మొక్కలను నాటాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో సీడ్ బ్యాంకు ఏర్పాటుచేసి విద్యార్థులు విత్తనాలు సేకరించే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఆయా కార్పొరేషన్లలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలన్నారు. పరిశీలించిన పూర్తి చేసి అర్హుల జాబితా సిద్ధం చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రేషన్ కార్డు దరఖాస్తులను వారంలోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎన్నికల దరఖాస్తులు ఫామ్ 6,7, 8 లను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పేదలలో బహు పేద లకు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. జాబితాలో పేరు రానటువంటి పేదవారు ఉన్నట్లయితే వారిని కూడా జాబితాలో పొందుపరచాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి,సిపిఓ సంజీవరావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అనసూయ, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర, భూగర్భ జల అభివృద్ధి శాఖ ఎ డి రమేష్, మిషన్ భగీరథ ఈ ఈ లు తిరుమలేష్, నళిని, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చికాగో అమరవీరుల పోరాటం నేటి కార్మికులకు స్ఫూర్తిదాయకం- ఐఎఫ్టియు




**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) :** 139వ మే డే సందర్భంగా గురువారం ఇల్లందు పట్టణంలోని భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐఎఫ్టియు ) కార్యాలయం వద్ద ఐ ఎఫ్ టు యుఏరియా కమిటి ఆధ్వర్యంలో మేడే జెండాను ఆవిష్కరించారు.ఐఎఫ్టియు కార్మిక అరుణ పతకాన్ని ఐ ఎఫ్ టు యుజిల్లా నాయకులు బి ఎన్ కాంతారావు ఎగురవేసి కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. 1886 సంవత్సరం మే 1వ తేదీన అమెరికాలోని చికాగో నగరంలో కార్మికవర్గమంతా తమ పనులు బంద్ పెట్టి సమ్మెకు దిగారనీ, లక్షలాది మంది కార్మికులు మార్కెట్ స్ట్రీట్ వద్ద తమ నిరసనను తెలియజేస్తుండగా పెట్టుబడిదారులు, వారి తొత్తులు, నిరంకుశ పాలక వర్గం కలిసి పోలీసులతో ఉక్కుపాదం పాదం మోపుతూ కార్మికులపై లాఠీఛార్జ్ ప్రయోగించారని, అయినప్పటికీ కార్మికవర్గం వెనకడుగు వేయకుండా సమ్మెను కొనసాగించారన్నారని తెలిపారు.నిరసన తెలియజేస్తున్న లక్షలాది మంది కార్మికులపై కాల్పులు జరుపగా 8 మంది కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలొదిలారని,ఆ నెత్తుటి మడుగులో రక్తంతో తడిసిన వారి దేహాలు ఎర్రజెండాలుగా ఎగురుతూ పెట్టుబడిదారులను, వారి తొత్తు ప్రభుత్వాలను గజగజ వణికించాయన్నారు. చికాగో కార్మికుల ప్రాణత్యాగాల వల్ల రోజుకు 8 గంటల పనిదినం చట్టబద్ధత సాధించిందనీ, శ్రమదోపిడీ నుండి ప్రపంచ కార్మికులు విముక్తి పొందారనీ, అందుకే ప్రపంచ కార్మికులందరూ ఒక్కతాటిపైకి వచ్చి ఐక్యంగా తమ బానిస సంకెళ్లను తెంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మేడే పోరాటస్ఫూర్తితో కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను త్రిప్పికొట్టాలనీ, ప్రభుత్వ రంగ సంస్థలను స్వదేశీ, విదేశీ బడా పెట్టుబడిదారులకు, కార్పోరేట్లకు కట్టబెట్టడాన్ని ప్రతిఘటించాలనీ, మధ్య భారతంలో ఆదివాసుల హననాన్ని ఆపాలనీ, పహెల్గాం దుర్ఘటనపై న్యాయ విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టుయు నాయకులు ప్రేమ్ కుమార్, ఎం డి గౌస్, పిడిఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ సాంబ తదితరులు పాల్గొన్నారు.

# కులగణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం చరిత్రాత్మకం



**బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు**

**ప్రధాని నరేంద్రమోదీ కి హృదయపూర్వక ధన్యవాదములు.**

**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-** జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం చరిత్రాత్మకమని బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర క్యాబినెట్ లో తీసుకున్న నిర్ణయానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీకి హృదయపూర్వక ధన్యవాదములు. తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజాభిప్రాయం మేరకు, సామాజిక సమరసతను దృష్టిలో ఉంచుకుని జనగణనలో భాగంగా కులగణన చేయాలని నిర్ణయించడం గొప్ప నిర్ణయయమని పేర్కొన్నారు.కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు కుల గణన పేరుతో స్వార్థపూరిత రాజకీయాలకు తెరలేపాయని, దీన్నో రాజకీయ అస్త్రంగా వాడుకుని.. ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేందుకు ప్రయత్నించాయని, కానీ, ప్రజాప్రయోజనాలను కాపాడే విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని మరోసారి రుజువు అయిందని పేర్కొన్నారు.

# ఐఎన్టియూసి ఆధ్వర్యంలో ఘనంగా మే డే కార్యక్రమం

**జెండా ఆవిష్కరించిన త్యాగరాజన్**



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐఎన్ టియూసి ప్రధాన కార్యాలయంలో కొత్తగూడెం రీజినల్ ఐఎన్టియూసి ఆధ్వర్యంలో ఘనంగా మేడే కార్యక్రమం నిర్వహించారు.కొత్తగూడెం ఏరియా వైస్ ప్రసిడెంట్ రజాక్, కార్పొరేట్ ఏరియా వైస్ ప్రసిడెంట్ పీతంబార్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రసిడెంట్ త్యాగరాజన్ పాల్గొని కార్మిక దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించి కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ మే 1,1886 పాలకవర్గాల తమన కాండలో చికాగో ( అమెరికా) కార్మిక వర్గం రక్తం చిందించిందని ఉరి కొయ్యలను ఐటం లెక్క చేయక సాధించిన పోరాటాల ఫలితంగానే ఎనిమిది గంటల పనిని ప్రపంచం ఆమోదించవలసి వచ్చిందని ఒకనాడు కరువుతో అల్లాడి లక్షలాదిమంది అమ్మానుషంగా చంపివేయటం జరిగిందన్నారు. వ్యవసాయ రంగం విప్లవాత్మక మార్పులతో ప్రపంచానికే తిండి గింజలు అందించే శక్తి వచ్చిందని కరువు కాటకాల నుంచి బయటపడ్డారు కానీ పాలకుల చెల్లెల ఫలితంగా తిండి లేక అలమటించేసి రావడం సిగ్గుచేటన్నారు. నేడు యాత్రికరణతో శ్రామికుడు ఎనిమిది గంటల పనిని నాలుగు గంటలలో చేస్తున్నాడని కానీ పెట్టుబడిదారులు కార్మికుల రక్తాన్ని మరింతగా తీర్చిదిప్పి చేసి సంపద పోగేసుకోవడానికి 12 గంటల పనిని పెంపుదలను ముందుకు తీసుకొచ్చారు కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కొండ్స్ లో అని గంటల పెంపు ప్రతిపాదించిందని కార్మిక వర్గం పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాలలో 15 చట్టాలను ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తూ మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కొండ్స్ గా ఆమోదించి అమలు చేయడం వల్ల కార్మికులు కార్మికులు చాలా నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు సెంట్రల్ సెక్రటరీ అభిషేక్ మరియు సెంట్రల్ కమిటీ మెంబెర్స్ నాగభూషణం, రాజేశ్వరరావు, స్వామి, పరమేష్, చిన్నీ, విప్లవ రెడ్డి,పోశం శ్రీనివాస్,వలస కూమర్, సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి, కొత్తగూడెం కార్పొరేట్ బ్రాంచ్ సెక్రటరీలు లలితా లక్ష్మీ, మహేష్ కుమార్, ఎం అశోక్ వెంకటస్వామి, జల్లి కిరణ్, పిట్ సెక్రటరీ చిలక రాజయ్య, గోపి కుమార్, ఎండీ సత్తార్ పాషా, సురేందర్, జల్లారపు శ్రీనివాస్, సోమశేఖర్, ఎస్ రామస్వామి, రవీందర్, సాంబమూర్తి, భరత్, శ్రీనివాస్, పి కృష్ణ మధు, రెహమాన్, రాజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణలు

## చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక ఉద్యమాలు చేపట్టాలి

### కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్-ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం కొత్తగూడెం కార్పొరేట్ లో బంగ్లోస్ వద్ద మేడే జెండా ఆవిష్కరణ నిర్వహించారు.అనంతరం వివిధ డిపార్ట్మెంట్స్ లో జరిగిన మేడే కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య ఉపాధ్యక్షులు,కే డబ్ల్యు క్రిస్టోఫర్ లు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా మే 20 వ తేదీన జరిగే సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను,హక్కులను హరించే లేబర్ కోడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.మేడే అమరవీరుల స్ఫూర్తితో భవిష్యత్తులో కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు ఎం.చంద్రశేఖర్, నరసింహ, రాజు, కృష్ణమూర్తి, కళ్యాణ్, చుక్కయ్య, సుజాత, సుశీల, రాజేశ్వరి, రాజేష్, రాములు, మహేందర్, భాస్కర్, పండు ,ప్రభాకర్ ,హుస్సేన్, వినోద, అనసూర్య, వాసవి, విజయలక్ష్మి, విజయ్ కృష్ణ, రాము, గుర్రం శ్రీను,సూర్య, మంగిలాల్, తరుణ్,సందీప్ కుమార్, సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

# 10వ వార్డులో రెపరెపలాడిన 139 వ మేడే జెండాలు

## కార్మికుడికి అండ దండ ఒక ఎర్ర జెండా నే

### మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు



కొత్తగూడెం (అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)- జిల్లా పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా వాడవాడలా139 వ మేడే జెండా కార్యక్రమాన్ని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు మరియు పదో వార్డు మాజీ కౌన్సిలర్ మునిగడప పద్మ ఆధ్వర్యంలో వార్డులోని అంబేద్కర్ చమన్ వెనక, నేతాజీ బస్తి , ఇందిరమ్మ కాలనీ, నాగయ్య గడ్డ బర్మా క్యాంప్ ఐదు ప్రాంతాల్లో మే డే కార్మికుల జెండా ఆయా ప్రాంతాల్లోని సీనియర్ నాయకులు తమ్మ రాజమ్మ, మహబూబ్ అలీ, మార్తమ్మ తో జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మునిగడప వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మిక, కర్షక, సంఘటిత, అసంఘటిత కార్మికులకు అండ ,దండ ఒక ఎర్రజెండా మాత్రమేనని ఎర్రజెండా నీడలో కార్మికుల హక్కులు కాపాడుతున్నాయని ఆయన అన్నారు 1886లో చికాగో నగరంలో కార్మికుల రక్తంతో తడిచిన జెండానే ఎర్రజెండాఅని ఈ సందర్భంగా వారు ప్రజలకు తెలియజేశారు. ప్రస్తుతం కొత్తగూడెం నియోజకవర్గం ఎర్రజెండా నీడలో అభివృద్ధి చెందుతుందని మన శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు గారి నాయకత్వంలో ఇవాళ కొత్తగూడెం కార్పొరేషన్ గా అవతరించిందని గుర్తు చేశారు. మహిళలకు నీటి కష్టాలు ఉండొద్దని ఇంటింటికి కిన్నెరసాని మంచి నీళ్లు అందించేందుకు పనులు వేగవంతంగా కొత్తగూడెం టౌన్ లో జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భయన ఈశ్వరయ్య, అజరయ్య ,శాఖా కార్యదర్శులు తమ్మ సత్తి, సూరిమేని జనార్దన్, తమ్మ ప్రేమ్ కుమార్, రామ్ రాకేష్, ఉపతల శ్రీను ,సుబ్బని పాపారావు, రాజు, గుంజ వెంకన్న, సుభానాలి, రాజేశ్వరరావు, తమ్మ శ్రావణ్, నసీం, భూపతి ,మేడిపల్లి కవిత, బూర వెంకటమ్మ ,పాముల రాధ, దేవపుత్ర రాజమణి , చల్ల రమ్య, నందిని, కోటేశ్వరి, బోల్లొద్దుల నిశాంత్, అక్బర్ ,మీరా, సుమంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ -82 ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు

పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)- ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా పాల్వంచలోని స్థానిక కెటిపిఎస్ హెచ్ – 82 కార్యాలయం వద్ద మేడే జెండా ఆవిష్కరించి చికాగో అమరులకు నివాళులు అర్పించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షకార్యదర్శులు జయరాజు, క్రిష్టా రెడ్డి లు మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం ఎంతోమంది నేలకొరిగారని, వారి త్యాగాల ఫలితంగానే నేడు కార్మికులు అనేక హక్కులు అనుభవిస్తున్నారని వారి స్ఫూర్తితో పోరాడాలని వారి ఆశయసాధనకోసం కార్మికులు ఐక్య ఉద్యమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ – 82 నాయకులు వెంపటిఅనిల్, మహేశ్వరం శ్రీనివాస్, మసూద్, అడుసుమల్లి హనుమంతరావు , జావ్వు, రవీందర్, సమి, సాంబ, రాంబాయి, శోభ, మోహిన్ పాషా, సురేష్, కే.రవీందర్, శ్రీకాంత్,నవీన్, తదితర నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాల పరిరక్షణ ఉద్యమ దినంగా 'మేడే' నిలవాలి

## ఏఐటీయూసీ నేతలు కే.సారయ్య నజీర్ అహ్మద్



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)- పేదల పక్షాన నిలబడి వారి హక్కు సాధనకై పాలకులను నిలదీసే బలమైన గొంతుక ఎర్ర జెండా అని, ఎర్ర జెండా ఎంత బలపడితే పేదలకు, శ్రామిక వర్గానికి సరైన న్యాయం జరుగుతుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బందం నాగయ్య అన్నారు. 139వ మేడే ఉత్సవాలను సిపిఐ, ఏఐటీయూసీ కార్యాలయంలో, గనులపై జెకెఓసి, సివిల్ డిపార్ట్మెంట్ ,ఎస్ %ఓ%పీసీ,సింగరేణి హస్పిటల్ ,24 ఏరియా ,కొమరయ్యవిగ్రహం,మార్కెట్ యార్డ్ ,జిసిసి గోడౌన్ ,వార్షికోత్సవాల స్థూపం ,21 పిట్, విఠల్ రావు విగ్రహం, అష్ఫల్ స్థూపం వద్ద,పోలంపల్లి రాజీవ్ నగర్ మరియు బస్తిలలో,తదితర ప్రాంతాల్లో ఎర్ర జెండా లను నాయకులు ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1986లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పనివిధానంకోసం జరిగిన సమ్మె ఉద్యమంలో పాలకులు, యాజమాన్యం జరిపిన కాల్పుల్లో మరణించిన కార్మికుల రక్తంతో తడిసిందే ఈ ఎర్రజెండా అని పేర్కొన్నారు. వారి అమరత్వంతోనే ఎనిమిది గంటల పనివిధానంతోపాటు అనేక కార్మిక చట్టాలు, హక్కులు ఏర్పడ్డాయని, చికాగో అమరుల స్ఫూర్తితో భారతదేశంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా జరిగిన ఉద్యమాలకు ఏలికలు దిగిరాక తప్పలేదన్నారు. బ్రిటీష్ రాజ్యంలో, ఆ తర్వాత స్వతంత్ర భారతంలో పాలకులతో పోరాడి, త్యాగాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను ఏకమొత్తంగా బిజెపి ప్రభుత్వం రద్దు చేస్తోందని, మేడే స్ఫూర్తిగా సాధించుకున్న ఎనిమిది గంటల పనిదినాన్ని, యూనియన్లు ఏర్పాటు చేసుకునే హక్కును, సమ్మె చేసే హక్కును కూడా హరించి యాజమాన్యాలకు కార్మికుల శక్తిని దోచిపెట్టే కుట్రలకు పాల్పడుతోందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చట్టసభల్లో ఉన్న మందబలంతో కార్మిక, ఉద్యోగ, ప్రజా, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువస్తూ గోసపెడుతోందని, పోరాడి సాధించుకున్న 44 చట్టాలను యజమానులకు అనుకూలంగా నాలుగు కోడులుగా మార్పు చేసిందని అన్నారు. మోసపూరిత కుట్రలు, కుతంత్రాలతో మోడీ ప్రభుత్వం పాలన సాగిస్తోందని, లాభాల్లో నడుస్తున్న సింగరేణి గనులు, రవాణా, టెలికాం, రైల్వే, బ్యాంకులు, ఎల్ఐసి, రక్షణ రంగం, ఇస్రో లాంటి తదితర ప్రభుత్వరంగ సంస్థలను కూడా ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు అప్పణంగా కారు చౌకగా బంగారు పళ్ళెంలో పెట్టి అందిస్తున్నారని విమర్శించారు. ప్రజలకోసం కాకుండా ఆర్థిక బకాసురులకు, ఆర్థిక నేరగాళ్ళగా మోడీ ప్రభుత్వం కొమ్ముకాస్తోందని విమర్శించారు. దేశ సంపద, కార్మిక చట్టాల పరిరక్షణ ఉద్యమ దినంగా దేశ వ్యాప్తంగా మేడేను జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జాన శ్రీనివాస్, , సిపిఐ మండల కార్యదర్శి ఉడుత ఐలయ్య,గుగులోత్ కృష్ణ ,టి వెంకటేశ్వర్ రావు ,పిట్ కార్యదర్శులు ,భుషణం, నూనె శ్రీనివాస్,చాంద్ పాష, ఎస్ రవి, హుస్సేన్, అనీత, నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, చిక్కా శ్రీనివాస్,23 వ వార్డు కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు చౌడపొయిన రామ్మూర్తి,బైరవేని సదానందం, మదు, బొల్లి కొమరయ్య,వడ్ల శ్రీనివాస్, జంగంపల్లి మోజెస్ ,మంచాల వెంకటేశ్వర్లు, బొప్పశెట్టి సత్యనారాయణ,బొడ రవి , షెక్ వలి,రవిశంకర్, మురహరి, సురేష్, దీన్ దయాల్, యాకుబ్ పాష, తదితరులు పాల్గొన్నారు.

# 139 మే డే సందర్భంగా లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఐఎఫ్‌టియు పిలుపు

## ఐఎఫ్టియు ఆధ్వర్యంలో పట్టణంలో ప్రదర్శన.




ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోర్సులు చేయాలని 1039వ మే డే సందర్భంగా ఐఎఫ్ టియు పిలుపునిచ్చిందని కొక్కు సారంగాపాని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. కార్మికులను కట్టు బానిసత్వానికి గురిచేసే లక్ష్యంతో మతోన్మాద ఆర్ఎస్ఎస్,బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా 139వ మేడేను ఇల్లందులో ఘనంగా నిర్వహించారు. ఇల్లందు ఐఎఫ్టియు కార్యాలయంలో డి. మోహన్ రావు అధ్యక్షతన ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం ప్రదర్శనగా బుగ్గ వాగు బ్రిడ్జి నుండి కొత్త బస్టాండ్ ఆటో అడ్డ వద్ద ఎల్.ధనుంజయ్ అధ్యక్షతన జరిగిన సభలో ఐఎఫ్‌టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి, ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి.రాసుద్దీన్, తెలంగాణ ప్రగతిశీల ఆటో%ఓ%మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు తోడేటి నాగేశ్వరావు, ఇల్లందు ఏరియా కమిటీ కార్యదర్శి నరాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ పరిశ్రమల అమ్మకాలను నిలిపివేయాలని,కనీస వేతనం నెలకు26వేల రూపాయలు ఇవ్వాలని,ఆటో, మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆటో కార్మికులకు 12వేల రూపాయలు ఇవ్వాలని,సింగరేణిని ప్రైవేట్ పరం చేయొద్దని, గ్రామపంచాయతీలో మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. 139వ మేడే సందర్భంగా కార్మికవాడల్లో డి బ్లాక్, సి హెచ్ పి,21 ఫీట్ ఏరియా సత్యనారాయణపురం,సుభాష్ నగర్, బస్టాండ్ సెంటర్, గవర్నమెంట్ హాస్పిటల్,బిబిఆర్ మిల్ అడ్డల వద్ద, వంకోందావ్ర ం, పోలారం, కొమరారం బొజ్జాయిగూడెం ఏరియాలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు ఏరియా కమిటీ అధ్యక్షులు డి. మోహన్ రావు,భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు రావూరి ఉపేందర్ రావు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రామిశెట్టి నరసింహారావు,తొగర సామెల్, జి.ఎల్.బి.కె.ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల శ్రీనివాస్, పోశం బాబు,హమాలి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పందిర్లపల్లి వీరన్న,మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రేళ్ళ నాగలక్ష్మి, ,ఐ ఎఫ్ టి యు జిల్లా,ఏరియా కమిటీ నాయకులు ఆదెర్ల అంజయ్య,పల్లి సుధాకర్,డి. నూనెశ్వరరావు,టి యు ఎం చారి,గంగారపు కోటయ్య,గంట వెంకటేశ్వర్లు, ఎల్.ధనంజయ్, బి.లాలు,మహేందర్, మండల వెంకన్న,రాసాల లింగం,మండల వీరయ్య, సింగారపు శ్రీనివాస్, జి.సదయ్య,మోరే వెంకటేశ్వర్లు,రాజు లోద్,విజయ్,టీ. సర్వయ్య,పి.లక్ష్మణ్, పులిమామిడి శ్రీను, బాలు,రమేష్,డి.లాలు తదితరులు పాల్గొన్నారు.

# చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక ఉద్యమాలు చేపట్టాలి




### ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ పిలుపు

### ఘనంగా 139 వ మే డే వేడుకలు

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ల ఆధ్వర్యంలో గురువారం కొత్తగూడెం కార్పొరేట్ లో బంగ్లోస్. పార్టీ ఆఫీస్. బస్టాండ్. ఆనందగని ఇతర ఏరియాల్లో 139వ మేడే జెండా ఆవిష్కరణ లు చేయడం జరిగింది.అనంతరం జరిగిన సమావేశాల్లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ. జిల్లా సహాయ కార్యదర్శి పెద్ద బోయిన సతీష్ లు మాట్లాడుతూ చికాగో అమరవీరుల స్ఫూర్తితో ఈనాడు అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఈ సందర్భంగా మేడే పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా మే 20 వ తేదీన జరిగే సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను,హక్కులను హరించే లేబర్ కోడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సంఘటిత. అ సంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మిక హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం అంతా కూడా ఏకతాటిపైకి వచ్చి ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సందర్భంగా వారు అన్నారు ముఖ్యంగా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మిక హక్కులు అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న దొంగ వైఖరికి నిరసనగా పెద్ద ఎత్తున రాబోయే రోజుల్లో సింగరేణి కాంటాక్ట్ కార్మికుల ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు ఈ సందర్భంగా కార్మికుల జీతాలు పెంచుతామని గొప్పలు చెబుతున్న సింగరేణి యాజమాన్యం నేటి వరకు జీతాలు పెంచకుండా మోసం చేస్తున్నాయని అన్నారు. అటు రాష్ట్ర ప్రభుత్వం కూడా వీరిని మోసం చేస్తూవస్తున్నాయని మీరు అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.మేడే అమరవీరుల స్ఫూర్తితో భవిష్యత్తులో కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ మేడే జెండా ఆవిష్కరణలు టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి పెద్ద బోయిన సతీష్ బస్టాండ్ వద్ద జెండా ఆవిష్కరించగా. ఆఫీస్ వద్ద పార్టీ జిల్లా నాయకులు జాటోత్ కృష్ణ. బంగ్లాస్ లో సీనియర్ నాయకుడు శంకర్. ఆనంద్ గని లో మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకుల చంద్రశేఖర్. తదితరులు జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు వై గోపాలరావు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ ఏరియా నాయకులు ఎం రాజశేఖర్. ఆనంద్.కంచర్ల జ్యోతి నాగమ్మ. రోజా. డిపార్ట్మెంట్ కార్మికులు కాంతి,మల్లేష్ సుజాత,విజయ కుమారి, రాజేష్, లోకేష్, సరళ, శారద, అస్లీ, తదితరులుపాల్గొన్నారు.

# పాల్వంచ ఆశ్రమ పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** పాల్వంచ ఆశ్రమ బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా పాఠశాలల్లోని ప్రతి తరగతి గదిని కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలు, చేయవలసిన మరమత్తులు గురించి పూర్తి వివరాలను ప్రధాన ఉపాధ్యాయులు బద్రుని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పున ప్రారంభం నాటికి పాఠశాలల్లో అన్ని సమస్యలు మరియు మరమ్మతులను పూర్తి చేయాలన్నారు. పాఠశాల భవనానికి రంగులు వేయడం కొరకు ఎంత ఖర్చవుతుంది ఏ రంగులు వేయాలి తదితర విషయాలపై అధికారులతో చర్చించారు. జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద ఈ ఆశ్రమ పాఠశాలను ఎంపిక చేసి పాఠశాల భవనానికి రంగులు వేయాలన్నారు. అనంతరం ఇదే తరహాలో జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు నూతన రంగులు వేసి పాఠశాలలో పునః ప్రారంభం నాటికి విద్యార్థులకు నూతన హంగులతో స్వాగతం పలకాలన్నారు.ఈ పరిశీలనలో పాఠశాల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీలకు సివిల్స్‌లో ఉచిత శిక్షణ

### మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** 2026 లో యూపీఎస్సి నిర్వహించే సివిల్స్‌కు సిద్ధమవుతున్న మైనార్టీ అభ్యర్థులకు,రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ నియంత్రణ పరిధిలో పనిచేస్తున్న తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రిలిమ్స్, మెయిన్స్ కు ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డిజిటలైజ్డ్ తరగతి గదులు, ఢిల్లీ, భారత దేశంలోని ఇతర ప్రాంతాల నుండి ప్రముఖ ఫాకల్టీ, లైబ్రరీ, ఇంటర్నెట్, వై–ఫై సౌకర్యంతో హైదరాబాద్ లో శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ వివరాలను వెబ్సైట్ లో మే 24, 2025 లోపు నమోదు చేసుకోవాలన్నారు.తల్లి దండ్రుల, సంరక్షకుల సంవత్సర ఆదాయం 5 లక్షల లోపు కలిగి ఉండాలని, అర్హులైన వారికి జూన్ 5 న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జిల్లా కేంద్రాల్లో గల మైనారిటీ గురుకుల స్కూల్ లలో స్రీనింగ్ పరీక్ష నిర్వహించబడుతుందని, స్క్రినింగ్ పరీక్షలో మెరిట్ సాధించిన వారికి మాత్రమే ఈ ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని మైనారిటీ వర్గాలకు చెందిన ముస్లిం, క్రిస్టియన్, సిఖ్, జైన్, బుద్ధిస్ట్ ,పార్శి అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకై 8520860785 అనే నంబర్ కు సంప్రదించాలని తెలిపారు.

# బాధ్యతలు స్వీకరించిన మెజిస్ట్రేట్ రవికుమార్



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా బి. రవికుమార్ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె.కిరణ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, సీనియర్, జూనియర్ న్యాయవాదులు మెజిస్ట్రేట్ రవికుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# టియూసిఐ ఆధ్వర్యంలో 139 వ మేడే




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** అనుబంధ సంఘమైన ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణంలో రెండు సెంటర్లలో మేడే కార్యక్రమాలు నిర్వహించజరు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టియూసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు గోనెల రమేష్ మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించిన 44 కార్మిక చట్టంలో 15 చట్టాలను ప్రభుత్వం అడ్రస్ లేకుండా శాస్త్రం మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా ఆమోదించి అమలు చేయడం వలన కార్మికులను కట్టు బానిసలుగా మారిపోతున్నారన్నారు. ట్రేడ్ యూనియన్ హక్కులైన సమ్మె వేతనాల గురించి బేరసారాలు లేకుండా చేయడం అధిక పని గంటలు నియమిత కాల పరిమితి గల ఎంప్లాయ్మెంట్ ఉండే విధంగా నిబంధనలు పరిశ్రమలు మూసివేత ఆర్ కార్మికుల తొలగింపులకు సులభతర అవకాశాలను కోర్చులు పొందుపరిచారు హక్కులు హరించడమే తప్ప మరొకటి కాదని అన్నారు సంఘటిత కార్మిక వర్గానికి ఎలాంటి సోషల్ సెక్యూరిటీ కూడా లేదని వారన్నారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు వేల్పుల రమేష్, కుంజా భాస్కర్, రాయపారపు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు



**ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్) –** 139 వ మే డే వేడుకలను పురస్కరించుకుని సిపిఐ ఎం ఎల్ డెమోక్రసీ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు బత్తిని సత్యం అధ్యక్షతన జరిగిన మేడే వేడుకలలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బట్టు ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ కార్మికుల 8 గంటల పని దినాల కోసం చికాగో లో కార్మికులు చేసిన ఉద్యమాన్ని అనుసరిస్తూ నాటినుండి నేటి వరకు మే ఒకటవ తారీఖున మేడేగా కార్మికులందరూ వేడుక జరుపుకుంటారని అన్నారు కార్మికుల హక్కుల సాధనకు ప్రతి ఒక్కరు ఏకం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పూనెం లక్ష్మన్. తోట వీరభద్రం. సుభద్ర. యర్రయ్య. బక్కన్న. కోరం స్వామి తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మ శ్రీనివాసరావుని సన్మానించిన ఎమ్మెల్సీ కవిత



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ లో టిబిజికెయస్ గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వారి స్వగృహంలో బిఆర్యస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘాల నాయకులతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. దేశ, రాష్ట్ర ప్రగతి కోసం కష్టించి పనిచేస్తున్న శ్రమజీవులకు అండగా నిలబడి వారి సంక్షేమం కోసం హక్కుల సాధన కోసం వారి వెంట నిలబడి నిస్వార్ధంగా సేవలు అందిస్తున్న ఆయా కార్మిక సంఘాల నాయకుల సేవలను గుర్తించి మే డే దినోత్సవం సందర్భంగా టిబిజికెయస్ గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శాలువ కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అందులో భాగంగా కొత్తగూడెం ఏరియా కార్పొరేట్ టిబిజికెయస్ వైస్ ప్రసిడెంట్ తుమ్మ శ్రీనివాసరావు కార్మిక వర్గానికి అందిస్తున్న సేవలకు ఆయనకు అరుదైన గౌరవం లభించింది.టి బి జి కె యస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ సమక్షంలో టిబిజికెయస్ గౌరవ అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శాలువ కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పెట్టుబడి దారి శ్రమ దోపిడీ నుంచి కార్మిక వర్గాన్ని కాపాడాలని మే డే స్ఫూర్తితో పోరాట వారసత్వం కొనసాగిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని ఆమె పిలుపునిచ్చినట్టు ఆయన తెలిపారు.

## బిల్డింగ్ కన్స్ట్రక్షన్ అల్ వర్కర్స్ అసోసియేషన్ కార్యాలయంలో మే డే



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం బిల్డింగ్ కన్స్ట్రక్షన్ అల్ వర్కర్స్ అసోసియేషన్ కార్యాలయంలో మే డే సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అధ్యక్షులు గాజుల రాంచందర్, బండ్ల కృష్ణా , నామొజు గోవిందా చారి, వెంకటేశ్వర్లు, పుల్లయ్య, హాఫిస్, చందర్, రమణ, లక్ష్మి నారాయణ, బ్రహ్మమ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ట్రైనీ కలెక్టర్



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ను గురువారం ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమం లో స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలపై అవగాహన అవసరం

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** కార్మికులు తన చెమట చుక్కలను చిందించి వారి శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ జరుపుకునే రోజే కార్మిక దినోత్సవం అని తెలిపారు. గురువారం కన్స్ట్రక్షన్ అండ్ బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మీటింగ్ హాల్, మార్కెట్ ఏరియా కొత్తగూడెంలో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి ముఖ్యఅతిథిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులకు కార్మిక చట్టాల పైన అవగాహన అవసరమని తెలిపారు. దేశం బాగుపడాలంటే కార్మికుల శ్రమే కీలకం అని అన్నారు. చిన్నారులను పనిలో పెట్టుకోవద్దని అన్నారు. ప్రతి కార్మికుడు ఇ- శ్రమ్ కార్డు, ప్రైవేట్ ఇన్సూరెన్స్ ను చేయించుకోవాలని అన్నారు. కార్మికుల మధ్య లింగ వివక్ష లేదని పని ప్రదేశాల్లో అందరికీ సమాన హక్కులు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, బిల్డింగ్ వర్కర్స్ అధ్యక్షుడు గాజుల రామచందర్, గౌరవ అధ్యక్షులు గోవింద చారి, ప్రధాన కార్యదర్శి బండ్ల కృష్ణ, కోశాధికారి దేవినేని వెంకటేశ్వర్లు, సలహాదారు టీ.పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాబూక్యాంప్‌లో మే డే వేడుకలు



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని బాబూక్యాంప్ గవర్నమెంట్ స్కూల్ దగ్గర 139వ మే డే సందర్భంగా ఏర్పాటు చేసినా జెండాను 14వ వార్డ్ సిపిఐ నాయకులు రామయ్య ఆవిష్కరించారు. నాయకులూ మాట్లాడుతూ సంఘటిత అసంగటిత కార్మికులు కు ముందుగా 139 వ మేడే శుభాకాంక్షలు. రోజుకు 18 గంటల పని దినాల్ని 8 గంటలకు తగ్గించాలని 1886 వ సంవత్సరం లో అమెరికాలో చికాగో అనే నగరం లో హే మార్కెట్ లో జరిగిన కార్మికుల ప్రదర్శన ఈ మేడే పుట్టకకు పునాది వేశారన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ భద్రాద్రి జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గారాసి వెంకన్న, చుంచుపల్లి మండల సహాయ కార్యదర్శి - బాబుక్యాంప్ మాజీ ఉపసర్పంచ్ పోలమూరి శ్రీనివాస్,చుంచుపల్లి మండల కౌన్సిల్ సభ్యులు ఎండీ బాబ్జి,కొత్తగూడెం మున్సిపాలిటీ 14వ వార్డ్ సిపిఐ నాయకులు రామ్మూర్తి,మద్దెల రాము, రాజు, జయసూర్య,పృథ్వి,భాగ్య రాజు,వాసు, పెయింటర్ బాబు, అఖిల్, బాబుక్యాంప్ డీవీకే యూత్ సభ్యులు జోగా అమ్ములు, లక్క మౌళి, గంగాధర్ పాల్గొన్నారు.

## 25వ వార్డులో ఘనంగా మే డే సంబరాలు



**కొత్తగూడెం మున్సిపాలిటీ సూర్య(మేజర్ న్యూస్)-** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని గాజులరాజ్యం బస్తీ 25 వార్డులో ప్రపంచం కార్మికుల దినోత్సవం(మే డే )మాజీ కౌన్సిలర్ సాహెరా బేగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిధి సిపిఐ జిల్లా కార్యదర్శి యస్ కే సాబీర్ పాషా హాజరై జండాని ఆవిష్కరించి వార్డు ప్రజలకు కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అయన కార్మికులని ఉద్దేశించి మాట్లాడుతూ మే డే అనేది కార్మికుల హక్కులు, కష్టాలు కోసం పోరాడిన వారి త్యాగలను గుర్తుచేసుకునేందుకు ప్రతి సంవత్సరం మే 1న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఒక ప్రత్యేకమైన రోజని తెలిపారు. దీనినే అంతర్జాతీయ కార్మికుల రోజు అని కూడా అంటారన్నారు. 1880లో చివర్లో అమెరికాలో కార్మికులు తమ పని 8గంటలకు తగ్గించాలని డిమాండ్ చేసారని, దీనికోసం 1886 మే 1న కార్మికులు సమ్మె చేసారని, ఈ సమ్మె కి మద్దతుగా చికాగోలో హే మార్కెట్ కూడాలి వద్ద ఒక పెద్ద ప్రదర్శన జరిగిందన్నారు. కానీ ఆ సమ్మె ఉద్రిక్తంగా మారి పోలీసులు కాల్పులు జరిపారని ఆ కాల్పులలో కార్మికులు చనిపోయారని వారి చావుని స్మరించుకుంటూ అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు యం డి. యూసుఫ్, రామ స్వామి, ధర్మయ్య, కొమరయ్య, మల్లేష్ అన్న, భూక్యా. శ్రీను, రవి, బండారి రాములు,మౌలానా, రాజ కొమరయ్య,కటుకూరి ఆనంద్, సైండ్ల రాజు,రోహిణి నాథ్, శంకర్, రాజ రావు, అబ్దుల్ రెహ్మన్,రాయాలింగు,యండి. మసూద్, యండి సాదిక్, బాబుల్, రాజు, కీర్తన్, ఇమామ్, భాగ్యరాజ్, రాము,మహిళలు సరోజ, విజయలక్ష్మి,రమ, కృష్ణవేణి, రాజకుమారి, శాంత కుమారి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట మండలంలో ఎమ్మెల్యే జారె సుడిగాలి పర్యటన







**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్) -** మండలంలో శాసన సభ్యులు జారె ఆదినారాయణ గురువారం పర్యటించారు. ముందుగా గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ప్రజాపాలన నిర్వహించారు.అనంతరం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి పలువురు విద్యార్థులను అభినందించారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా క్యాంపు కార్యాలయంలో వేడుకలు నిర్వహించి పలు గ్రామాలకు చెందిన గ్రామపంచాయతీ సిబ్బందిని సన్మానించారు. అనంతరం నాగుపల్లి గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి క్రీడా శిక్షణ తరగతులను ప్రారంభించారు. అనంతరం చలమప్పగూడెం కొమ్ముగూడెం గ్రామాలలో ఇటీవల వివాహం జరిగిన నూతన వధూవరులను ఆశీర్వదించారు. గణేష్ పాడు వద్ద జరుగుతున్న బీటి రహదారి నిర్మాణ పనులు పరిశీలించారు మొద్దులగూడెం గ్రామంలో మొరంపూడి వెంకటేశ్వరరావు గారి కుమారుడి వివాహ వేడుక రిసెప్షన్ రాచూరుపల్లి పంచాయతీ దిబ్బగూడెం గ్రామంలో మాజీ ఎంపీటీసీ నాయుడు శ్రీను కుమారుడి వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మొద్దులగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇంటికి అర్హులైన దేవర్ల చెన్నమ్మ ఇంటి స్థలాన్ని పరిశీలించారు. చలమప్పగూడెం గ్రామంలో అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న మాజీ సర్పంచులు నారబోయిన నరసింహారావు, బండారి సురేష్ ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, టియుసిఐ ఆధ్వర్యంలో మే డే వేడుకలు



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)-** ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని నినాదంతో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, టియుసిఐ ఆధ్వర్యంలో దమ్మపేట మండలం లో మేడే కార్యక్రమాలు నిర్వహించారు. .దమ్మపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద లింగాలపల్లి గ్రామపంచాయతీ వర్కర్స్ ఆధ్వర్యంలో జెండా ను అఖిలభారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము ఎగరవేసారు.ఈ సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము మాట్లాడుతూ చికాగో నగరంలో 139 సంవత్సరాల క్రితం కార్మికులు వారి హక్కుల కోసం పని గంటల కోసం పోరాడుతున్న క్రమంలో అప్పుడున్న ప్రభుత్వాలు కార్మికులపై కాల్పులు జరపడం వలన వేలాది మంది కార్మికులు మరణించారు రక్తం ఏరులై పారుతున్న క్రమంలో కార్మికుడు తన చొక్కాను ఎర్రటి రక్తంలో ముంచి ఎగరవేసిన జెండానే నేడు మేడే అని కొనియాడారు కార్మిక అందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులను చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నో త్యాగాల ఫలితంగా కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను రవీంద్ర మోడీ ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్ కోళ్లను తీసుకురావడం వెనక పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగా నరేంద్ర మోడీ పాలన కొనసాగుతుందని కార్మికులను వారి హక్కుల నుండి వారి పని బాధ్యతలనుండి ఏంటి వేయటమేనని ఇది సంఘటిత అసంఘటిత కార్మికులకు నరేంద్ర మోడీ విధానాలు కార్మికులకు శాపంగా మారాయిన్నారు.ఈ మేడే కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం పాలను డివిజన్ అధ్యక్షులు పండూరి వీరబాబు పి వై ఎల్ పాల్వంచ డివిజన్ అధ్యక్షులు కాక వెంకటేష్, కుంజ కాంతారావు, కురసం పోతురాజు, టియుసిఐ మండల నాయకులు రోక్కోల అనిల్ కుమార్, పి వై ఎల్ మండల నాయకులు సున్నం జగన్, వూకే మహేష్,పిఓడబ్ల్యూ మండల నాయకురాలు గంగాధర నాగమణి, కుంజా రవి, కుంజా రాజు, కుంజా పాపారావు, సుమారు 50 మంది కార్మికులు, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ ఏరియాలోని వివిధ డిపార్ట్మెంట్లలో మే డే



కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్)- 139వ మే డే దినోత్సవ సందర్భంగా కార్పొరేట్ ఏరియా లోని వివిధ డిపార్ట్మెంట్లలో జెండా ఎగురవేసి చికాగో అమరవీరులకు నివాళులు అర్పించడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి. రమణ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా అధ్యక్షుడు సాబీర్ పాషా, యూనియన్ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.వీరస్వామి, ఏరియా బ్రాంచ్ సెక్రటరీ మల్లికార్జున రావు, యూనియన్ సలహాదారు డి.శేషయ్య మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ మే డే అని, 1886లో అమెరికా లోని చికాగొ నగరంలో 8 గంటల పనివిధానం కోసం జరిగిన సమ్మె సందర్భంగా పాలకులు, యాజమాన్యం జరిపిన కాల్పుల్లో మరణించిన కార్మికుల రక్తం తో తడిసిందే ఈ ఎర్ర జెండా అని వారు తెలిపారు. వారి అమరత్వం



తో నే 8 గంటల పనివిధానం తో పాటు అనేక కార్మిక చట్టాలు, హక్కులు, పొందడం జరిగిందని, చికాగో అమరుల స్ఫూర్తితో భారత దేశం తో పాడు ప్రపంచ వ్యాప్తంగా జరిగిన ఉద్యమాలకు పాలకులు దిగి రాక తప్పలేదన్నారు. వర్క్ షాప్ సివిల్ డిపార్ట్మెంట్ మెయిన్ వర్క్ షాప్, సెంట్రల్ స్టోర్ మెయిన్ హాస్పిటల్ మరియు హెడ్ ఆఫీస్ ఎదురుగా గల కొమరయ్య గారి విగ్రహం దగ్గర శేషగిరి భవనం నందు జెండా ఆవిష్కరణ పెద్ద ఎత్తున మన డెలిగేట్స్ సమక్షంలో జరిగినది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వర్క్ షాప్ పిట్ సెక్రెటరీ రామ్ శంకర్, ఆఫీస్ బేరర్ కే డబ్ల్యూ క్రిస్టఫర్, రవీందర్ నితిన్ మరియు సివిల్ డిపార్ట్మెంట్ సెక్రటరీ జె రమేష్, రబ్బాని, ప్రవీణ్ మెయిన్ వర్క్ షాప్ పిట్ సెక్రెటరీ సుధీర్, దినేష్, కుమారస్వామి, సెంట్రల్ స్టోర్ నాగయ్య, మెయిన్ హాస్పిటల్ ఫిట్ సెక్రెటరీ అనంతలక్ష్మి, సరిత, ఎస్ అండ్ పి సి పిట్ సెక్రెటరీ బొంతు శ్రీను, లక్ష్మయ్య, మడపల్లి శ్రీను, సునీల్, విక్టర్, శ్రీహరి హెడ్ ఆఫీస్ ఫిట్ సెక్రెటరీ శ్యామ్ రీజియన్ కాంట్రాక్ట్ లేబర్ ఇంచార్జ్ ఇ. కృష్ణ, డిపార్ట్మెంట్లో గల పిట్ కమిటీ సభ్యులు కాంట్రాక్ట్ వర్కర్స్ అందరూ పాల్గొన్నారు.

# హత్య కేసులో ఐదుగురికి జీవిత ఖైదు




**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ఐదుగురికి జీవిత ఖైదు విధిస్తూ గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... దుమ్ముగూడెం మండలం లచ్చగూడెం కు చెందిన కారం తులసి తన భర్త రామకృష్ణ అలియాస్ చిన్న రామకృష్ణ వ్యవసాయ కుటుంబం క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అనే ప్రైవేట్ ఆర్గనైజేషన్ లో వాలంటరీగా పనిచేస్తున్నాడని వారి గ్రామ భూమి విషయంలో గ్రామ కులస్తులు సొందే ముద్ద రాజు కుటుంబానికి మరియు వారి కుటుంబానికి రెండు సంవత్సరాల నుండి తగాదాలు జరుగుచున్నవని ఇట్టి విషయంలో రెండు సార్లు గ్రామ పెద్దలు పంచాయతీ పెట్టి పరిష్కారం అనుకున్న గొడవలు ఆగలేదు. అని అట్టి భూమికి మమ్మల్ని దుమ్ముగూడెం తాసిల్దార్ వెళ్ళవద్దని చెప్పగా ఆ భూమి గురించి పట్టించుకోవడం మానేసినామని అయినప్పటికీని ముదిరాజు అతని కొడుకు రవీలు తన భర్త ఎక్కడ కనిపించిన భూమి మీకు కావాలా! మీ అంతు చూస్తామని ఎప్పటికైనా మిమ్మల్ని చంపుతామని చంపి తీరుతామంటూ భయపెట్టేవారని, మేము వారు కూడా మమ్మల్ని ఏమి చేస్తారో అని భయపడుతూనే ఉన్నాము ఈ క్రమంలో 2020 ఫిబ్రవరి 10న తెల్లవారుజామున ఒంటిగంట ప్రాంతంలో తన భర్త తన కుమార్తెలతో కలిసి నిద్రపోతుండగా గుర్తు తెలియని వ్యక్తులు ముగ్గురు వచ్చి తన భర్త కాళ్లు చేతులు పట్టుకోగా మరో వ్యక్తి కత్తితో తన భర్తను గొంతు కోశాడని తనకు మేలుకొని అడ్డుకోబోగా తనను చంపడానికి ప్రయత్నం చేస్తూ కర్రతో తలపై కొట్టారని ఒక వ్యక్తి కత్తితో చేతి పైన గాయంపరిచారని విడిపించుకుని ఇంటి బయటకు వచ్చి గట్టిగా అరవగా చుట్టుపక్కల వారు వచ్చేసరికి వారు ముగ్గురు చుట్టూ తన ఇంటి చుట్టూ ఉన్న ముగ్గురు కలిసి పారిపోయారని తన భర్తను వెంటనే భద్రాచలం గవర్నమెంట్ హాస్పిటల్కు తీసుకొని వెళుచుండగా మార్గమధ్యంలో చనిపోయాడని కచ్చితంగా సొందే ముదిరాజు అతని కొడుకు రవి లు,ఇతరులు కలిసి హత్య చేశారని ఈ దారుణం వేరే వాళ్ళు చేసే అవకాశం లేదని ఫిర్యాదు చేయగా అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ నల్లగట్ల వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తులో భాగంగా దుమ్ముగూడెం మండలం లచ్చగూడేంకు చెందిన సోందే రవి బాబు, సొందే ముద్ద రాజు, పెనుబల్లి భద్రయ్య, సొందే అర్జున్, పోడియం నాగేష్, పోడియం లచ్చు ఏ లచ్చయ్య,పోడియం భద్రయ్యలు చెర్ల మండలం గుంపెనగూడం కు చెందిన పాయం సతీష్ లు గతంలో జరిగిన భూతగాదాలు దృష్టిలో పెట్టుకొని, సొంది రవిబాబు సోందే ముద్దు రాజులు కిరాయి రౌడీలను తీసుకొని వచ్చి వారికి అడ్వాన్సు ఇచ్చి వారి కుటుంబాన్ని చంపడానికి ప్రయత్నం చేశారని అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ నల్లగట్ల వెంకటేశ్వర్లు కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు నడుస్తున్న క్రమంలో పోడియం భద్రయ్య పెనుబల్లి భద్రయ్య చనిపోయారని వారి పై కేసు కొత్తవేశారు.కోర్టులో 14 మంది సాక్షుల విచారణ అనంతరము సొందే రవిబాబు, పోడియం నగేష్,పోడియం లచ్చు అలియాస్ లచ్చయ్య, సోందే ముద్దరాజు, పాయం సతీష్ ల పై నేరం రుజువు కాగా జీవిత ఖైదు మరియు రూ 4వేల జరిమానా అందరికీ విధిస్తూ తీర్పు చెప్పారు. సొందే అర్జున్ పై నేరము రుజువు కాలేదని కోర్టు భావించి నిర్దోషిగా విడుదల చేశారు. ప్రోసిక్యూషన్ ను పబ్లిక్ ప్రాసెక్యూటర్ పి.వి.డి. లక్ష్మి వాదించగా, నోడల్ ఆఫీసర్ జి.ప్రవీణ్,లైజాన్ ఆఫీసర్ ఎన్.వీరబాబు (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పిసి ఏ.తిరుపతి లు సహకరించారు.

# పారిశుధ్య కార్మికులకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)-** ప్రభుత్వ హాస్పిటల్లో మేడే సందర్భంగా100 పడకల ఆసుపత్రిని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సందర్శించారు. అనంతరం ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటైజ్ కార్మికులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం తదుపరి హాస్పటల్లో సెమీ ఆటోమేటిక్ యనలేజర్ బయో కెమికల్ మిషన్, నూతన ఫ్రిడ్జ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే సందర్భంగా శానిటైజ్ కార్మికులకు బహుమతులు అందజేయడం చాలా సంతోషకరమని వంద పడకల హాస్పిటల్ ను సొంత ఇల్లులాప్రతిరోజు సుప్రపరుస్తూ పేషెంట్లను సొంత కుటుంబ సభ్యుల పలకరిస్తూ మెరుగైన సేవలు అందిస్తున్నారని, కరోనా కష్టకాలంలో ప్రాణాలను పారిశుద్ధ్య కార్మికులు చేసిన సేవలు మరువలేమని తెలియజేశారు. హాస్పిటల్లో వైద్యులు పేషంట్లకు మెరుగైన వైద్యం అందిస్తున్నారని వైద్యుల కోరిక మేరకు హాస్పటల్లో డాక్టర్ల కొరత లేకుండా భర్తీ చేసామని ఆయన అన్నారు.ప్రతిరోజు ఒపీ సంఖ్య క్రమంగా పెరుగుతుందని కొత్తగా మన హాస్పిటల్ లో గైనకాలజిస్ట్ ను నిర్మించుకున్నామని ఈ నెలలో 50 మందికి పైగా గర్భిణీ స్త్రీలకు డెలివరీ చేసారు అని ఇదే విధంగా మెరుగైన వైద్యం ప్రజలకు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరును తీసుకురావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోమణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిరినకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, వైద్యులు, హాస్పిటల్స్ సిబ్బంది, పరిశుద్ధ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో పన్నెండు గంటల పని విధానం రద్దుకై మరో చికాగో పోరాటానికి సిద్ధం కావాలి

### సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు

### కొత్తగూడెంలో ఘనంగా మేడే దినోత్సవం



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) –** మేడే స్ఫూర్తితో పన్నెండు గంటల పని విధానం రద్దుకై మరో చికాగో పోరాటానికి కార్మిక వర్గం సిద్ధం కావాలని సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు పిలుపునిచ్చారు.139 మే డే సందర్భంగా కొత్తగూడెంలో కూలిలైన్,పాత కొత్తగూడెం ప్రగతి నగర్ లలో మేడే కార్యక్రమాలలో పాల్గొని జండా ఆవిష్కరణ చేసారు.ఆయన మాట్లాడుతూ పద్దెనిమిది గంటల పని విధానానికి వ్యతిరేకంగా ఎనిమిది గంటల పని విధానం కావాలని నూట ముప్పై తొమ్మిది సంవత్సరాల క్రితం అమెరికా దేశం చికాగో నగరంలో కార్మికులు చేసిన గొప్ప పోరాటం, అలాగే ఏడుగురు అమరవీరులు బలిదానం ఫలితంగా నేటి కార్మిక వర్గానికి హక్కులు చట్టాలు సాధించబడ్డాయని ఆయన తెలియజేశారు. నేడు కార్మికులు సాధించుకున్న హక్కులు నాటి చికాకు అమరవీరుల పోరాట ఫలితమేనని ఆయన పేర్కొన్నారు. ఆ పోరాట ఫలితమే ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని విధానం అమల్లోకి వచ్చిందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత పాలక ప్రభుత్వాలు మే డే స్ఫూర్తికి విగాథం కలిగిస్తూ కార్మికులపై పని భారాన్ని మోపుతున్నారని ఆయన విమర్శించారు. ఒకవైపు సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న క్రమంలో కార్మికుల శ్రమ తగ్గాలి కానీ దానికి విరుద్ధంగా కార్మికులను తగ్గిస్తున్నారని ఆయన ఆరోపించారు. కార్మికుల సంఖ్యను తగ్గించి తక్కువ మంది పై అదనపు భారం మోపుతున్నారని శ్రమకు తగ్గ వేతనం ఇవ్వట్లేదని అన్నారు. మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరిస్తూ నాలుగు లేబర్ కోళ్లు తీసుకొచ్చి కార్మిక వర్గంపై తీవ్రమైన పనిభారాన్ని పెంచుతుందని ఆరోపించారు. ఏ కార్మిక వర్గం అయితే తమకు 18 గంటల పని విధానం వద్దని పోరాటం చేశారు అదే కార్మిక వర్గంపై నేడు మోడీ ప్రభుత్వం పన్నెండు గంటల పని విధానాన్ని రుద్దుతోందని ఆయన విమర్శించారు. మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.ఆ పోరాటంలో భాగమే మే 20వ తేదీన జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు సందకూరు లక్ష్మి, టౌన్ కమిటీ సభ్యులు ఆవుల శ్రీరాములు, ఆలేటి శ్రీను, నాగకృష్ణ, లింగయ్య, రామ్ చరణ్, ముత్తేష్, పవన్, షాహేబీ, తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి మండలంలో ఘనంగా మేడే వేడుకలు

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్.
కార్మికుల ఐక్యత దేశ అభివృద్ధికి సూచికని కామేపల్లి మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లుఅన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా గురువారం మండల పరిధిలోని తాళ్ల గూడెం గ్రామంలో సిపిఐ జండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులందరూ ఉద్యమ స్ఫూర్తితో ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని సూచించారు. ప్రపంచ కార్మిక దినోత్సవానికి దేశంలోని ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని, సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరూ మే డే ను ఘనంగా జరుపుకు ంటారని, మేడే దేశంలోని ఒక పండుగల కార్మికులు జరుపుకోవడం సంతోషకరమన్నారు. మండలంలోని పలు కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



సిపిఐ మండల. సతకోటి సతయ్యనారాయణ. ప్రభాకర్రావు. నాయకులు పుచ్చకాయల కృష్ణ, శ్రీను, అమరబోయిన తిరపయ్య, బండి శ్రీను, సిరిపురం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కులగణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం చరిత్రాత్మకం

-బి.జే.పి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు

-ప్రధాని నరేంద్రమోదీ కి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపిన తాండ్ర



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):
జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం చరిత్రాత్మకం అని బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు అన్నారు. కేంద్ర క్యాబినెట్ లో తీసుకున్న నిర్ణయానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ కి హృదయపూర్వక ధన్యవాదములు. తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజాభిప్రాయం మేరకు, సామాజిక సమ రసతను దృష్టిలో ఉంచుకుని జనగణనలో భాగంగా కులగణన చేయాలని నిర్ణయించడం గొప్ప నిర్ణయమని పేర్కొన్నారు.కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు కుల గణన పేరుతో స్వార్థపూరిత రాజకీయాలకు తెరలేపాయని,. దీన్నో రాజకీయ అస్త్రంగా వాడుకుని.. ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేందుకు ప్రయత్నించాయని, కానీ, ప్రజాప్రయోజనాలను కాపాడే విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని మరోసారి రుజువు అయిందని పేర్కొన్నారు.

## ఘనంగా ఆంజనేయులు బర్త్డే వేడుకలు



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్
పాలేరు డివిజన్ సీనియర్ పత్రికలు గొలుసు ఆంజనేయులు పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో జర్నలిస్టుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పోలంపల్లి నాగేశ్వరరావు,పెంటమళ్ల కోటయ్య, ఎస్ నరసింహారావు,గంజి కుంట్ల వెంకన్న,మల్లెల ఉపేందర్ వడ్లమూడి వెంకటేశ్వర్లు, మల్లె బోయిన ఉపేందర్,ఎస్ అరుణ్ కుమార్, రామచంద్ర రావు, పార్టీల నాయకులు బచ్చలకూరి నాగరాజు, సున్న ఉదయ్,సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాల నివారణే లక్ష్యం...

-సంస్థ డీఈఈ (టెక్నికల్) చిన్న బాబురావు



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్
విద్యుత్ ప్రమాదాల నివారణే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు విద్యుత్ సంస్థ డీఈఈ (టెక్నికల్) వి.చిన్నబాబురావు పేర్కొన్నారు. మండలం లోని నాచేపల్లి లో విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా గురువారం పోస్టర్ ను ఆవిష్కరించారు. పంచాయతీ కార్యాలయంలో వినియోగదారులకు అవగాహన సదస్సు ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులు పొలాల వద్ద విద్యుత్ తీగలు,ట్రాన్స్ ఫార్మర్స్, మోటార్ల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.సర్వీస్ డ్యామేజ్ అవుతాయి కాబట్టి ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని అన్నారు. ఫ్యూజు పోతే రైతులు స్వయంగా వేసుకునే సహాసం చేయవద్దని సూచించారు. తమ సిబ్బందికి తెలియజేస్తే -ఏర్పాటు చేస్తారని అన్నారు.ఏదైనా సమస్యలు ఉంటే 1912 టోల్ ఫ్రీ కు సమాచారం అందించాలని సూచించారు. జంతువులను వేటాడేందుకు పొలాలకు విద్యుత్తును వినియోగిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. మరి కొంతమంది చేపల వేట కోసం విద్యుత్తును వాడుతున్నారని అన్నారు. విద్యుత్ సిబ్బంది కూడా ఎల్సీ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. జీరో యాక్సిడెంట్ ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. విద్యుత్ భద్ర వారోత్సవాల్లో వినియోగదారులు రైతులను చేతిని చేసే విధంగా అవగాహన సదస్సులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఏ.ఈ.కె.రామారావు, అబ్దుల్ ఖదీర్,సబ్ ఇంజనీర్ రమేష్ రమేష్, హనుమంతరావు ఎస్ కోటేశ్వరరావు, రైతులు,వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు ఐలయ్యకు ఆహ్వానం



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):
ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు రూరల్ మండల పరిధిలోని మంగళ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కవి రచయిత పంజాల ఐలయ్యకు ఆహ్వానం అందింది. ఈ నెల 10, 11 తేదీలలో ఏలూరులో జరిగే ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు శ్రీ శ్రీ కళావేదిక పట్టాభిషేక మహోత్సవానికి ఆహ్వానం అందించారు . ప్రపంచ కవితోత్సవం, సాహిత్య సదస్సుల లో ఐలయ్య పాల్గొననున్నారు. ఈ ఆహ్వానం పట్ల పుర ప్రముఖులు, ఉపాధ్యాయులు కవులు, రచయితలు హర్షం వ్యక్తం చేశారు.

## వధూవరులను ఆశీర్వదించిన మదుపల్లి భాస్కర్ గౌడ్....



చింతకాని సూర్య మేజర్ న్యూస్:-
మండల పరిధిలోని తిరుమలపురం గ్రామానికి చెందిన బండి సైదులు-ఉష దంపతుల కుమార్తె ప్రగతి - వీరబాబు వివాహానికి హాజరై ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో. రిటైర్ హెడ్మాస్టర్ అలవాల జనార్దన్, నేరడ మాజీ ఉప సర్పంచ్ దాసరి గోపి, నేరడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంకిని నాగేశ్వరావు, రుమలాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి వీరయ్య, బీసీ సంఘం ఓయూ ఇంచార్జి గోదా రవీంద్ర, సైదులు, రామారావు, రామకృష్ణ,లక్ష్మిపతి పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ చెన్న మోహన్ ను సన్మానించిన నేస్తం వెల్ఫేర్ సొసైటీ...



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...
కూసుమంచి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నా మోహన్ ను నేస్తం వెల్ఫేర్ సొసైటీ టీమ్ ఘనంగా సన్మానించింది. గురువారం తన పుట్టిన రోజు ను పురస్కరించుకుని కూసుమంచి గ్రామంలోని తన నివాసానికి వెళ్లిన నేస్తం టీమ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. తనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేస్తం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు చిలకల నాగార్జున మాట్లాడుతూ కూసుమంచి గ్రామపంచాయతీకి సర్పంచ్ గా పనిచేసిన సమయంలో అద్భుతంగా డెవలప్ చేసి ప్రజల మన్ననలను పొందారని అన్నారు. కూసుమంచి శివాలయం చైర్మన్ గా పని చేస్తూ శివాలయాభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. నిత్యం ప్రజల గురించి ఆలోచించే తత్వం మోహన్ ది అని ఆయన ఇలాంటి మరిన్ని పుట్టిన రోజు వేడుకలను చేసుకోవాలని, సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేస్తం వెల్ఫేర్ సొసైటీ గౌరవ సభ్యులు పెండ్ర అంజయ్య, కరాటే శివ, గోపి మదు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పోరాటం, శౌర్యానికి ప్రతీక మేడే

-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భాను ప్రసాద్



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్
మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిఐటియు,ఏఐటియుసి ,సిపిఎం, సిపిఐ,కాంగ్రెస్,టీఆర్ఎస్, ప్రజాపంథా,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే ను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కర్నాటి కృష్ణయ్య భవనం వద్ద 139వ ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా అరుణ పతాకాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భాను ప్రసాద్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కార్మికవర్గ అస్తిత్వానికి సాగిన వీరోచిత పోరాటాలు,త్యాగాలతో పునీతమైన కార్మిక సమరాల శౌర్య పతకమే మేడే అని తెలియజేశారు.కార్మికవర్గం జరిపిన పోరాటాల ఫలితంగా దేశంలో 44కార్మిక చట్టాలు రుపొందించబడ్డాయన్నారు.మే డే స్ఫూర్తి తో మరో పోరాటానికి సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల యూనియన్ నాయకులు,కార్మికులు కర్షకులు,వివిధ పార్టీల నాయకులు కార్మికుల జండాలు ఎగరవేసి ఘనంగా నిర్వహించారు.

# ఖానాపురం హవేలిలో ఘనంగా మేడే ఉత్సవాలు

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**



మే 1 ఖమ్మం నగరం 139వ ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే. కార్యక్రమాన్ని ఖానాపురం హవేలి సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఖానాపురం హవేలి పరిధిలో గల అన్ని డివిజన్లలో మొత్తం 26 కేంద్రాల వద్ద సిపిఐ(ఎం) పతాకాన్ని రెండు కేంద్రాల్లో సీఐటీయూ పథకాలను ఆవిష్కరించడం జరిగింది. మే డే సందర్భంగా తొలుత పార్టీ ఆఫీసు నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, మండల కార్యదర్శి దొంగల తిరుప తిరావు మాట్లాడుతూ ఆనాడు కార్మికులు హక్కుల కోసం పోరాడితే ఈరోజు కార్మికులు ఆ హక్కుల అమలు కోసం పోరాడాల్సిన పరిస్థితి వచ్చిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ వారి హక్కులను కాలరాస్తున్నారని, భవిష్యత్తులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికుల ఐక్యంగా పోరాడాలి అని పిలుపునిచ్చారు. మేడే స్ఫూర్తితో కార్మికులు మరిన్ని కార్మిక ఉద్యమాలు నిర్వహించాలని వారు కోరారు. ఆ ఆనాటి కార్మికులు పోరాడి సాధించిపెట్టిన హక్కుల తోటే నేటి కార్మికులు అనుభవిస్తున్న ఫలాలు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య మండల నాయకులు పోతురాజు వెంకటి, గాలి వెంకటాద్రి, కత్తుల అమరావతి, కుర్రి వెంకటస్వామి, గొర్రెముచ్చు నాగేశ్వరావు, తోట నాగరాజు, సత్తెనపల్లి శ్రీను, దంతాల నరసింహారావు, జట్ల ఆనందరావు, గాలి అంజయ్య, వంగూరు రమ, చారు ప్రసాద్, తాళ్లపూడి మంగమ్మ, పందుల నాగమణి, అమరబోయిన అంజని పార్టీ సీనియర్ నాయకులు ధనియాకుల నాగేశ్వరరావు, పెద్ది నాగయ్య, నల్లమల సత్యనారాయణ, వేదగిరి మురహరి, మాచర్ల గోపాల్, వై.వి.నారాయణరావు, బొగ్గరపు పాపారావు, తుమ్మలపల్లి నాగరత్నమ్మ, డి విజయ, దంతాల కేశవులు, పిన్నింటి శ్రీనివాసరావు యూత్ నాయకులు చల్లా మహేష్ సాయికుమార్, తుమ్మెట్ల వినోద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది సేవా దృక్పథంతో పని చేయాలి....

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.,-ప్రజలకు వేగవంతంగా మెరుగైన వైద్యసేవలు అందించాలి.**

**-గ్రామాలలో సాధారణ కాన్పులను ప్రోత్సహించేందుకు గర్భిణులకు అవగాహన కల్పించాలి.**

**రఘునాథపాలెం గ్రామంలోని పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

పల్లె దవాఖానా ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వారి పట్ల సేవా దృక్పథంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం రఘునాథపాలెం మండల కేంద్రంలోని పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాథమిక వైద్యసేవలు, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణ మొదలగు వివిధ అంశాలను కలెక్టర్ పరిశీలించారు. పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు అందించనున్న వైద్య సేవలు, ఔషధ వివరాలను, గర్భిణులకు అందించు వైద్య సేవలు, రాబోయే వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు, స్థానికంగా వచ్చే రోగాలు వాటి పై వైద్య సిబ్బంది చేపట్టే నివారణ చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, డాక్టర్లు, సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి, పల్లె దవాఖానలో, ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న సేవల గురించి గ్రామ ప్రజలకు వివరించాలని, వారితో మమేకమై ప్రభుత్వపరంగా అందిస్తున్న వైద్య సేవలపై భరోసా కల్పించాలని, గ్రామ పరిధిలో ఉన్న గర్భిణీలు అనీమియాతో బాధపడకుండా ఐరన్ టాబ్లెట్లు విధిగా అందించాలని, ఏఎన్ఎంలు దగ్గర ఉండి గర్భిణీలు క్రమం తప్పకుండా ఐరన్ టాబ్లెట్లు వేసుకునే విధంగా చూడాలని తెలిపారు.ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ప్రవర్తన విధానం మరింత మెరుగ్గా ఉండాలని, మనం ప్రజలకు సేవ చేయడం కోసం ఉన్నామనే ఆలోచనా విధానంతో పని చేయాలని, పేషెంట్లతో మర్యాదగా ప్రవర్తించడం, సేవా దృక్పథంతో పని చేయడం వైద్య శాఖలో చాలా అవసరమని అన్నారు.

ఆసుపత్రి సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడానికి వీలు లేదని, ఆసుపత్రి సిబ్బంది సకాలంలో హాజరు కావాలని అన్నారు. ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల గురించి, ఎన్ని సాధారణ, సిజేరియన్ ఆపరేషన్లను చేసింది అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని, ఈ దిశగా మొదటి నుండే గర్భిణిలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని, ప్రసవం దగ్గరికి వచ్చిన గర్భిణీ మహిళను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేయాలని అన్నారు.మందుల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసుకొని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్కడా మందుల కొరత ఉండటానికి వీల్లేదని అన్నారు.ఆనతరం 108 అంబులెన్స్ ను పరిశీలించి సిబ్బందితో కలెక్టర్ మాట్లాడారు. ప్రజలకు వారు ప్రాథమికంగా అందించే చికిత్స విధానం అడిగి తెలుసుకున్నారు. ఇంక ఏమైనా వసతులు, వైద్య అవసరాలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మీరు రోగులకు అందించే సహాయం ఎంతో విలువైనదని వారిని కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్యాధికారులు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నూతన జిల్లా విద్యా శాఖ అధికారిని మర్యాద పూర్వకంగా కలిసిన పి.ఆర్.టి.యు జిల్లా నాయకులు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన సామినేని సత్యనారాయణ ను పి ఆర్ టి యు ఖమ్మం జిల్లా నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు , రాయల నరసింహారావు, ఖమ్మం అర్బన్ మండల అధ్యక్షులు గుడిపూడి శ్రీనివాస్ , వేముల బిక్షం, తదితరులు పాల్గొన్నారు



## శ్రీ సమ్మక్క అమ్మవారికి ఘనంగా పసుపు కుంకుమల సమర్పణ

**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :-**



మండల పరిధిలోని అయ్యవారిగూడెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల మహా జాతర సంద ర్భంగా గురువారం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు పసుపు కుంకుమలు ఘనంగా సమర్పిం చారని ఆలయ పూజారి నాగిరెడ్డి తెలిపారు. ఉదయం నుండి ఆలయం వద్ద భక్తుల ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 10 గంటల నుండి గ్రామంలోని పెద్దలు గ్రామస్తులు మంగళ వాయిద్యముల నడుమ పసుపు, కుంకుమలు, పూలు,పండ్లు అమ్మవార్లకు సమర్పించారు. సాయంత్రం నాలుగు గంటలకు సారలమ్మ గోవింద రాజులను గ్రామస్తుల,భక్తుల ఆధ్వర్యంలో గద్దె పైకి తీసుకొని వచ్చారు.రెండో తారీకు శుక్రవారం అమ్మవారికి గ్రామస్తులు భక్తులు బోనాలు సమర్పిస్తారని ఆలయ పూజారి తెలిపారు. సాయంత్రం నాలుగు గంటల నుండి అమ్మవార్ల వనప్రవేశం కార్యక్రమం జరుగుతుందని, ఈ మహా జాతర ఉత్సవములకు మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి భక్తులు అత్యధిక సంఖ్యలో వచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవార్ల అనుగ్రహం పొందాలని పూజారి నాగిరెడ్డి తెలిపారు.

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



క్యాబినెట్ లో జన గణన కుల గణన కు దేశ ప్రధాన మంత్రి మోడీ గారు మరియు క్యాబినెట్ మంత్రులు ఆమోదం తెలిపినందుకు గాను దేశ ప్రధాన మంత్రి మోడీ గారికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ కామేపల్లి మండల కేంద్రంలో బీజేపీ మరియు టీడిపి నాయకులు కలిసి మోడీ గారి చిత్ర పటానికి మండల అధ్యక్షుడు మాజీ సర్పంచ్ రామారావు ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీను నాయక్ బాగం రంగారావు గారు జిల్లా నాయకులు పోలూరు రామచంద్రయ్య గారు మండల ఉపాధ్యక్షులు అజ్మీరా సెట్య నాయక్ కొమ్మినేని భద్రయ్య గారు ఆమిరినేని వెంకటేశ్వరరావు గారు మండల ప్రధాన కార్యదర్శి ఆంగోత్ భాస్కర్ ఝుర్పాల కృష్ణ నాయక్ దళిత మోర్చ మండల అధ్యక్షుడు నాగార్జున గారు బాగం వెంకటయ్య గారు మేకల కృష్ణ గారు శ్రీనివాస చారి గారు టీడిపి మండల నాయకులు మాజీ సర్పంచ్ హరి నాయక్ పెరసానీ ప్రసాద్ గారు కొమ్మినేని సత్యనారాయణ గారు పాల్గొన్నారు

## మోతుకూరి చంద్రకళ రామకృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

నగరంలోని చర్చి కాంపౌండ్ రోడ్ నందు మోతుకూరి చంద్రకళ రామకృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా 25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి పూర్ణచందర్రావు పాల్గొని మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సేవా దృక్పదంతో ఉంటారని అదే విధంగా ఈ ట్రస్టు ముందు ముందు మరెన్నో సేవా కార్యక్ర మాలు చేయాలని కోరారు అనంతరం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు మోతుకూరి చంద్రకళ మాట్లాడుతూ ఈరోజు మా వారు చనిపోయిన రోజు అని అదేవిధంగా మేడే సందర్భంగా కార్మి కులకు ఎండలో దాహం తీర్చేందుకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేశామని ముందు ముందు మరెన్నో కార్యక్రమాలు చేపడతామని తెలిపారు .ఈ కార్యక్రమంలో పవన్, సైదులు,నరసయ్య, రాజేష్, వీరభద్రం, కొం డల్, మధు, నరేష్, శ్రీకాంత్, చిట్టిబాబు, సురేష్, ఉదారపు సత్యన ందం, గజ్జెల ఓదెలుభవాని, గజ్జెల చైతన్య ఋషి, రాధమ్మ, శ్రీనివాస్, పురుషోత్తం, శంకర్, మురళీకృష్ణ, త్రివేణి, మానస, నిక్షిత, షబానా, వినోద్, ఉపే ందర్, తిరుమల రావు, నాగభూషణం, సాయి, శివ, రాధమ్మ, మౌ నిక, అరవింద్, వనిత, రఘు, పద్మ, బెజవాడ సరస్వతి పాల్గొన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు ఖమ్మం నగరంలో





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం నగర టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పత్తి మార్కెట్ ప్రాంగణంలో %దీ=ుఖ% దడ్వాయి సంఘ ఆధ్వర్యంలో మరియు శ్రీ శ్రీ సర్కిల్ నందు %దీ=ుఖ% ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి బిఆర్ఎస్ నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, గుండాల కృష్ణ, కూరాకుల నాగభూషణం, బిరెడ్డి నాగచంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్.జె.సి. కృష్ణ మార్కెట్ వద్ద మేడే జెండా ఆవిష్కరించగా శ్రీ శ్రీ సర్కిల్ నందు బిరెడ్డి నాగ చంద్ర రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు మాట్లాడుతూ “మే డే అనేది మదర్స్ డే, ఫాదర్స్ డేలాగా ఒకరోజు జరుపుకునే సంబరంగా కాదు. ఇది శ్రమికుల పోరాట చరిత్రను గుర్తుచేసే ఉద్యమ దినం. ప్రపంచ వ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం మొదలైన దీక్షా పర్వం. చికాగో నగరంలో జరిగిన చారిత్రాత్మక సంఘటనల వల్లే ఈ రోజు 24 గంటలలో 8 గంటలు మాత్రమే పని చేయాలన్న న్యాయం కార్మికులకు లభించింది,” “కార్మికుల శ్రమ లేకుండా ఏ నిర్మాణం ఉండదు, కార్మికుల కష్టానికి వేతనాలు పెంచాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు దానిమీద దృష్టి పెట్టకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వం వెంటనే గత ప్రభుత్వంలో రెండు సంవత్సరాలకు ఒకసారి పెంచినటువంటి కార్మికుల కూలి పెంపు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు ,శ్రమను గౌరవించని సమాజానికి భవిష్యత్తు ఉండదు! ఈ మేడే రోజున, గత %దీ=ూ% ప్రభుత్వం లో ఖమ్మం అభివృద్ధి యాత్రను మనం గర్వంగా గుర్తు చేసుకోవాలి. మాజీ ముఖ్యమంత్రి శ్రీ కెసిఆర్ గారు తెలంగాణకు కొత్త దిక్సూచి చూపించారు. ఆ దిశగా పువ్వాడ అజయ్ గారు ఖమ్మంలో ప్రతి మూలలో అభివృద్ధిని చేకూర్చారు ు అద్భుత రోడ్లు, ఆధునిక పార్కులు, నూతన మార్కెట్లు, పక్కా డ్రైనేజీ సదుపాయాలు! ఇది కేవలం పాలకుల శక్తితో కాదు, కార్మికుల శ్రమతోనే సాధ్యమైంది. ఈ రోజు ఆ శ్రమకు జోహార్లు పలుకుదాం!”గుండాల కృష్ణ గారి సందేశం:“మేడే ు శ్రమికుల గర్వదినం! ఈరోజు కేవలం ఓ జండాను ఆవిష్కరించడం కాదు%ొ% అది శ్రమకు ఇచ్చే గౌరవానికి ప్రతీక. ఖమ్మం మార్కెట్ చరిత్రలో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించిన ఘనత మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారికి దక్కుతుంది దశాబ్దాలుగా దడవాయి కార్మికులు ఎదుర్కొంటున్న లైసెన్సుల సమస్యకు తెరదీస్తూ పెద్ద ఎత్తున లైసెన్సులు మంజూరు చేయించి దడవాయిలకు గుర్తింపు, భద్రత కల్పిస్తూ, జీవనోపాధికి భరోసా ఇచ్చిన నాయకత్వం అజయ్ కుమార్ గారి పాలనలోనే కనిపించింది. అంతేకాకుండా, మార్కెట్ కమిషన్ దారులు ఎన్నేళ్లుగా ఎదుర్కొంటున్న లైసెన్సుల సమస్యకు పరిష్కారం చూపించిన ఘనత కూడా ఆయనదే. ఆధారాల తక్కువ కారణంగా ఎన్నో కుటుంబాలు నష్టపోయిన ఈ వ్యవస్థలో, ప్రభుత్వం పరంగా సమన్వయం చేసి, కమిషన్ దారులకు కొత్త లైసెన్సులు మంజూరు చేయించడం పువ్వాడ గారి విజ్ఞతకు నిలువెత్తు నిదర్శనం. శ్రమను గౌరవించి, అభివృద్ధిని జరుపుకుందాం,రాబోయే రోజుల్లో కార్మిక రంగాన్ని మరింత బలోపేతం చేయటానికి మా సహకారం మీకు ఎప్పుడు ఉంటుంది అని మేడే శుభాకాంక్షలు తెలియజేసారు కూరాకుల నాగభూషణం గారి సందేశం:“మానవ చరిత్రలో శ్రమకంటే గొప్ప శక్తి లేదు! ఈ మేడే రోజున మనం గుర్తించాల్సింది %-% శ్రమికుల విజయగాథ. ఖమ్మం నగరం అభివృద్ధి చెందింది ఎందుకంటే ప్రభుత్వం లక్ష్యం పెట్టింది, కార్మికులు లక్ష్యం సాధించారు. కెసిఆర్ గారి కలలు, పువ్వాడ అజయ్ గారి కృషి, కార్మికుల శ్రమ – ఈ మూడు కలిసి ఖమ్మాన్ని అభివృద్ధిలో రాష్ట్రానికి ఆదర్శంగా నిలిపాయి. ఈరోజు మన బాధ్యత – కార్మికులకు గౌరవం, హక్కులకు రక్షణ, మరియు శ్రమకు పూజ!”రెడ్డి నాగచంద్ర రెడ్డి గారి సందేశం:“శ్రమ ఒక పవిత్ర యజ్ఞం. మేడే ు ఆ యజ్ఞానికి నివాళిఈ రోజున ఖమ్మం అభివృద్ధిని మనం చూసి గర్వపడాలి. కెసిఆర్ గారి నాయకత్వంలో పటిష్ట ప్రణాళికలు రూపుదిద్దుకున్నా, వాటిని భూమిపై నిలిపింది కార్మికుల శ్రమ. పువ్వాడ అజయ్ గారి దృష్టితో ఖమ్మం మెరుగైన నగరంగా రూపాంతరం చెందింది శుభ్రమైన రోడ్లు, విస్తృత పార్కులు, నగరానికి కొత్త రూపం. ఈ రోజు మనం ఓ మాట చెబుదాం ుకార్మికుడికి గౌరవమే అభివృద్ధికి బాట అని కొనియాడార ుఈకార్యక్రవ ంలో స్థానిక 29వ డివిజన్ అధ్యక్షుడు ఎర్ర అప్పారావు, కార్పొరేటర్ జ్యోతి రెడ్డి ,కూరాకుల వల్లరాజు, పసుమర్తి రాంమోహన్ ,తోట వీరభద్రం, రుద్ర గాని ఉపేందర్, మొక్కల రాజేష్, డోన్ వాన్ రవి,మాజీ కౌన్సిలర్లు మెంతుల శ్రీశైలం, కొప్పెర నరసింహారావు , పాలడుగు పాపా రావు,దడాల రఘు, వంగాల వెంకట్, మాటూరు లక్ష్మీనారాయణ, దడ్వాయి సంఘ నాయకులు మోటే కుమార్, ముత్యబోయిన లక్ష్మీనారాయ ుణ, నూకల వెంకటరమణ, నగర ప్రచార కార్యదర్శి సకీన,%దీ=ుఖ% ఆటో యూనియన్ నాయకులు సత్తార్ మియా,పత్తిపాక రమేష్, 31 వ డివిజన్ అధ్యక్షుడు దండగుల రాంబాబు ,భోజట్ల రామ్మోహన్, దరిపల్లి శ్రీనివాస్ అబ్బాస్ ,వాంకుడు సురేష్, వీరేందర్, అశోక్, ఉస్మాన్, హెచ్చు ప్రసాద్, అరెంపుల వీరభద్రం, నారమళ్ళ వెంకన్న, చిలుమూరు కోటి,బైరెడ్డి సత్యనారాయణరెడ్డి, షేక్ మదర్, మేడబోయిన పెద్ద మల్లేష్, ఉపేంద్ర చారి, నాగేంద్రబాబు, గెలమయ్య ఇంటి మాధవి,మాతంగి అనిల్, సాగర్, భాశెట్టి పని కృష్ణ, అద్దంకి శివ, పతాన్ నన్నే, వడ్డే వినోద్, బైరుమళ్ళ మధు, కట్ల రవి, బాసాని వెంకన్న, ధారావత్ నరేష్, పిల్లిగుండ్ల సతీష్, కందుల నాగరాజు, బి రెడ్డి ప్రకాష్, భాష పొంగు వెంకటేశ్వర్లు, వీరేందర్, కూచిపూడి కిషోర్, %న%డోన్మాన్ శ్రీను, నరాల సాయి, భరత్ , వెంకట్, ఎల్లయ్య, ఉపేందర్, రాము, వీరభద్రం, ఆలస్యం చిన్న రవి ,రామకృష్ణ, కిట్టు, సతీష్, ప్రవీణం, కోటి, రాజు, ఆటో కార్మిక నాయకులు ఎస్కె ఖలీల్, విజయ్, శ్రీను, చారి, బన్ను, మహేష్, సాయి, నాగరాజు, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

**-పహల్గామ్ ఉగ్రవాదులను బహిరంగంగా ఉరితీయాలి**

**-రాజ్యాంగ వ్యతిరేక వక్ఫ్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి**

**-ఎల్ హెచ్ పీఎస్, వీరనారీ మాతా సావిత్రీబాయి పూలే ఆశయసాధన సమితి ఆద్వర్యంలో నిరసన**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని ఆదివాసీలపై దాడి ఉగ్రవాదుల దాడితో సమానమైనదని, పహల్గామ్ లో అమాయక పౌరులను హతమార్చిన ఉగ్రవాదులను బహిరంగంగా ఉరితీయలని అదే విధంగా రాజ్యాంగానికి వ్యతిరేకంగా రూపొందించిన వక్ఫ్ సవరణ చట్టం 2025ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ లంబాడీ హక్కుల పోరాట సమితీ నంగారా భేరీ, వీరనారీ మాతా సావిత్రీ బాయి పూలే ఆశయ సాధన సమితి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో గురువారం జిల్లా పరిషత్ సెంటర్ లోని డాక్టర్ బీఆర్ అంబెద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితీ (ఎల్ హెచ్ పీఎస్)- నంగారాభేరీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాణోతు భద్రు నాయక్, వీరనారీ మాతా సావిత్రీబాయి పూలే ఆశయసాధన సమితి భూక్యా ఉపేంద్ర బాయి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక చైర్మన్ ఎస్కే.నజీమా, వీరనారీమణుల ఆశయ సాధన సమితీ అధికార ప్రతినిధి త్రివేణి మాట్లాడుతూ.. మావోయిస్టులను హతమార్చేందుకుగాను కేంద్రం ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీల జీవితాలను అస్తవ్యస్తం చేస్తోందని తన పౌరులపైనే పాశవికంగా ఉగ్రవాదుల వలే దాడులను దిగడం సమంజసం కాదని పేర్కొన్నారు. దేశీయ, పారిశ్రామిక వేత్తలను అటవీ సంపదను కట్టబెట్టేందుకే ఈ ఆపరేషన్ కగార్ ఉద్దేశంగా ఉందని ఆరోపించారు. ఈ ఆపరేషన్ తో అటవీ స్వరూపం, ఆదివాసీల అస్తిత్వం పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పహల్గామ్ ఉదంతం మన మానవత్వానికే మాయని మచ్చ వంటిదని అభివర్ణిస్తూ.. ఉగ్రవాదులు అక్కడ అంత స్వేచ్ఛగా సంచరిస్తూ.. పలువురి ప్రాణాలను హరించి అంతే స్వేచ్ఛగా వారు వెళ్లిపోవడం మన వైఫల్యమనని విమర్శించారు. కాశ్మీర్ వంటి సున్నిత ప్రదేశంలో కేంద్ర బలగాల మోహరింపు లేకపోవడం విస్మయం కలిగిస్తోందని, ఈ దుర్మార్గానికి ఒడిగ్టిన ఉగ్రవాదులను వెతికి పట్టుకుని బహిరంగంగా ఉరి తీయాలని డిమాండ్ చేశారు. పేద ముస్లింల అభివృద్ధికి వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు వక్ఫ్ సవరణ చట్టం 2025ను తీసుకువచ్చామని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం ముస్లింలకు సంబంధించిన విషయంలో ముస్లిమేతరులకు చోటుకల్పించండం వక్ఫ్ భూముల అంశంలో కబ్జాలకు పాల్పడిన వారికి విదించే శిక్షను, జరిమానాను తగ్గించడం వెనుక దురుద్దేశ్యాలు స్పంస్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. ఆపరేషన్ కగార్ పహల్గామ్, వక్ఫ్ సవరణ చట్టం ఇలా పలు అంశాలలో కేంద్ర ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ.. అసలైన విషయాలు నిరుద్యోగం, ద్రవ్యోల్బణం నుంచి దృష్టి మరలిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు కే.విజయ , జిల్లా నాయకురాలు లలితా బాయి, జయమ్మ, జాన్సీ , ప్రమీల,సుభద్ర , రజియా, లక్ష్మి, సుధ , మేరీ, శ్రీదేవి, చందన, కవిత, శ్రీలత, రాణి, కోమలీ , సుజాత, సంధ్య, సరోజని, భవాని, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే

**- ఖమ్మం జిల్లా జెఎస్ఎస్ డైరెక్టర్ వై. రాధాకృష్ణ**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం మే 01 ఖమ్మం పట్టణంలోని ముస్తఫానగర్, శ్రీరామ్ నగర్ నందు జేఎస్ ఎస్ సెంటర్ లో మేడే ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సెంటర్స్ లో కేక్ కటింగ్ చేసి లబ్ధిదారులకు మే డే శుభాకాంక్షలు జెయస్ యస్ డైరెక్టర్ వై రాధాకృష్ణ తెలిపారు. డైరెక్టర్ మాట్లాడుతూ కార్మికులకు శ్రమకు తగ్గ గౌరవం ఇచ్చే రోజు మేడే చమటనీటిగా చూడొద్దు అది అభివృద్ధికి జీవంశ్రమజీవుల సంఘటిత శక్తికి ప్రతీక శ్రమజీవుల హక్కులకోసం పోరాడిన కార్మిక విజయగీతికా కుల మత ప్రాంత దేశాలకు అతీతంగా తమ శ్రమలో సమాజాన్ని నిర్మించి ప్రపంచం పురోగతికి బట్టలువేసే శ్రామికులకు అభినందనలు. ప్రతిఒక్కరు పోరాడాలి, పని చేయాలి, తగిన వేతనం పొందాలి అని మనరాజ్యాంగంలో ఒక హక్కు ను మన ప్రియతమా నేత డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ తెలిపినారు. ఆడ, మగ, పేద, ధనిక, చిన్న, పెద్ద తారతమ్యలను ప్రక్కన పెట్టి ప్రతి పౌరుడు ఈసమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమానికి జెఎస్ఎస్ డైరెక్టర్ వై.రాధాకృష్ణ, రిసోర్స్ పర్సన్స్ జాస్మిన్,శాంతి, పింకీ, అరీఫా,చాందిని లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నీట్ అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి.......

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,-మే 4న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష నిర్వహణ**

**-ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 నిమిషాల వరకు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి**

**-మధ్యాహ్నం 1.30 నిమిషాల తర్వాత గేట్ మూసి వేయడం జరుగుతుంది,**

**-నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి**

**-2739 మంది అభ్యర్థులకు 6 పరీక్షా కేంద్రాలు సిద్దం,-పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతి లేదు,-నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

వైద్య కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం మే 4న జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పరిధిలో మే 4న మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష రాసే 2739 మంది విద్యార్థుల కోసం 6 పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలనీ, పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు.పరీక్షకు ఒక రోజు ముందే పరీక్ష కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎక్కడ ఎటువంటి మాల్ ప్రాక్టీస్ నమోదు కాకుండా జాగ్రత్తలు వహించాలని, సీసీటీవీ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని అన్నారు.మే 4న ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 నిమిషాల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఇస్తామని, మధ్యాహ్నం 1.30 నిమిషాలకు గేట్ మూసి వేయడం జరుగుతుందని, అభ్యర్థులంతా తప్పనిసరిగా మధ్యాహ్నం 1.30 లోపే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డ్ ప్రింట్ అవుట్ తీసుకొని పరీక్ష కేంద్రాలకు రావాలని, అడ్మిట్ కార్డు లేకుండా పరీక్ష కేంద్రంలోకి అనుమతించరని, పరీక్ష హాల్ ఇన్విజిలేటర్ ఒక కాపీ అడ్మిట్ కార్డ్ కలెక్ట్ చేసుకుంటారని, అభ్యర్థులు రెండు కాపీలు తీసుకుని రావాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు https://neet.nta.nic.in పోర్టల్ నుంచి నీట్ ప్రవేశ పరీక్ష అడ్మిట్ కార్డ్ లను డౌన్ లోడ్ చేసుకోవాలని, అభ్యర్థులు ముందుగానే అడ్మిట్ కార్డ్ డౌన్లోడ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, పోస్ట్ కార్డు సైజు ఫోటో, ఫోటోతో కూడిన ఒరిజినల్ గుర్తింపు కార్డు (ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, రేషన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్పోర్ట్...) తప్పనిసరిగా తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్, ట్యాబ్లెట్, బ్లూటూత్, స్మార్ట్ వాచ్, ఇయర్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతి లేదని, షూస్, బెల్ట్, ఆభరణాలు ధరించవద్దని, హాఫ్ హ్యాండ్స్ షర్ట్స్ వేసుకొని రావాలని, మధ్యాహ్నం 1.30 గంటలకు పరీక్ష కేంద్రం గేట్ మూసివేస్తామని, గేటు మూసిన తర్వాత ఎవ్వరిని లోపలికి అనుమతించమని, అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ టెలికాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, నీట్ పరీక్ష జిల్లా నోడల్ అధికారి నరేంద్ర, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విస్తృత స్ధాయిలో ప్రజల్లోకి భూభారతి

**-భూ భారతికి అనూహ్య స్పందన**

**-నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పూర్తి**

**-555 మండలాల్లో అవగాహన సదస్సులు పూర్తి**

**-భూ సమస్యలపై 11, 630 దరఖాస్తుల స్వీకరణ**

**-ఈ నెల 5వ తేది నుంచి జిల్లాకు ఒక మండలం చొప్పున 28 మండలాలలో భూ భారతి**

**-20 జిల్లాల్లో 45 సదస్సుల్లో స్వయంగా పాల్గొన్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**-మార్పుకు నాంది భూ భారతి : మంత్రి పొంగులేటి**

**హైదరాబాద్ :- సూర్య మేజర్ న్యూస్...**

తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యలు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా గత నెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా చారిత్రాత్మకమైన భూభారతి చట్టాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చింది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఏమాత్రం ఆటంకం కలగకుండా ఉండేలా పైలట్‌గా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, నారాయణ్‌పేట్ జిల్లా మద్దూర్, ములుగు జిల్లా వెంకటాపూర్ నాలుగు మండలాల్లో పూర్తి స్ధాయిలో అమలు చేస్తున్నారు. ఇదే సమయంలో ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతిరోజు ఒక మండలంలో రెండు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది. ఈ రెండు సదస్సుల్లో కలెక్టర్లు స్వయంగా పాల్గొనాలని ఆదేశించింది. ఇందుకోసం మండల స్ధాయిలో తహశీల్దార్ డిప్యూటీ తహశీల్దార్ ఆధ్వర్యంలో ఆరుగురు సభ్యులతో రెండు బృందాలను ఏర్పాటు చేసింది. ఈ భూభారతి చట్టం రైతులకు అర్ధమయ్యే విధంగా చట్టాన్ని అమలు చేసే అధికారులకు ప్రత్యేకంగా శిక్షణా తరగతులు నిర్వహించింది. భూభారతి చట్టంలో కీలక పాత్ర వహించిన రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక సవాల్‌గా తీసుకొని విస్తృత స్ధాయిలో జిల్లాల్లో పర్యటించి రోజుకు రెండు, మూడు అవగాహనా సదస్సులలో స్వయంగా పాల్గొన్నారు. ఏప్రిల్ 17వ తేదీనుంచి 30వ తేదీవరకు దాదాపు 20 జిల్లాల్లో సుమారు 45 సదస్సులలో పాల్గొన్నారు. నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో ఏప్రిల్ 17 వ తేదీ నుంచి 30వ తేదీవరకు రెవెన్యూ సదస్సులను పూర్తిచేశారు. ఈ సదస్సుల్లో చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూనే మరోవైపు ఆయా మండలాల్లో భూసమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు రశీదు అందజేశారు. ఒక ప్రత్యేక ఫార్మాట్ లో తయారు చేసిన దరఖాస్తులను రెవెన్యూ సదస్సుకు ముందు రోజే ప్రజలకు అందించారు. లింగంపేటలో 3,702, వెంకటాపూర్‌లో 3,969, మద్దూర్‌లో 1,341, నేలకొండపల్లిలో 2,618 మొత్తం 11, 630 దరఖాస్తులను స్వీకరించారు. ఇందులో ప్రధానంగా పీపీబీకి సంబంధించి 3,446, సాదాబైనామాలపై 2,796 దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన దరఖాస్తులన్నింటిని ఏరోజుకు ఆరోజు కంప్యూటర్ లో నమోదు చేసి సంబంధిత అధికారులకు పంపించారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా ప్రజలు స్వచ్ఛందంగా ఈ సదస్సుల్లో పాల్గొన్నారు. హైదరాబాద్ మినహా 605 మండలాలకు గాను 555 మండలాలలో బుధవారం నాటికి సదస్సులు పూర్తి అయ్యాయి. వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి జూన్ 2వ తేదీ నాటికి ఆ నాలుగు మండలాల్లో భూ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. మరోవైపు హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లో జిల్లాకు ఒక మండలాన్నిపైలట్ గా తీసుకొని 28 మండలాల్లో పూర్తిస్ధాయిలో భూభారతి చట్టాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. మార్పుకు నాంది



: మంత్రి పొంగులేటి"గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం దార్శనికతతో తీసుకువచ్చిన భూభారతి చట్టం విప్లవాత్మక మార్పుకు నాంది పలకబోతోంది. నూటికి నూరు శాతం ప్రజలే కేంద్ర బిందువుగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రైతు సంక్షేమమే లక్ష్యంగా ఈ చట్టం ఉంది. ఈచట్టానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. జిల్లాల్లో పర్యటించిన సందర్భంలో తమ భూ సమస్యలు ఈ భూభారతి చట్టంతో పరిష్కారమవుతాయనే నమ్మకం, విశ్వాసాన్ని రైతులు వ్యక్తం చేశారు. ధరణితో వారు అనుభవించిన కష్టాలను, బాధలను వ్యక్తం చేశారు. ధరణి తో వారు ఎదుర్కొన్న సమస్యలను చెప్తుంటే వారు పడ్డ కష్టం కళ్ళముందే కనిపించింది. రైతుల భూ సమస్యలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించడానికి అధికార యంత్రాంగాన్ని సంసిద్ధం చేశాం. ఇకనుండి రైతులు ఏ కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా రెవెన్యూ కార్యాలయంలోనే వాళ్ళ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ప్రజల వద్దకే అధికారులు వచ్చి పైసా ఖర్చు పరిష్కరించే విధానం నిరంతరం కొనసాగుతుంది. ఈ పైలట్ నాలుగు మండలాలలో కోర్టు పరిధిలో ఉన్న భూ సమస్యలు మినహా అన్ని సమస్యలను జూన్ 2వ తేదీ నాటికి పరిష్కరిస్తాం. ఆ నాలుగు పైలట్ మండలాల మాదిరిగానే ఈ నెల 5వ తేది నుంచి రాష్ట్రంలోని 28 జిల్లాల్లో జిల్లాకు ఒక మండలంలో పూర్తి స్థాయిలో భూ భారతిని అమలు చేస్తున్నాం.చట్టం తీసుకువస్తే సరిపోదు, ఆ చట్టం పూర్తి స్ధాయిలో అమలు జరిగినప్పుడే రైతులకు నిజమైన న్యాయం లభిస్తుంది. ఆ దిశగా మా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

# పొంగులేటి సతీమణి.. అమ్మలాంటి గుణం..

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

వేడి వేడి అన్నంలో కాస్తంత ఆవకాయ పచ్చడి, నెయ్యి వేసుకొని తినడం తెలుగు రాష్ట్రాల ప్రజలకు అలవాటు. అందుకే వేసవి కాలం వచ్చిందంటే చాలు.. చాలామంది తమ అమ్మగారింటి నుంచి వచ్చే ఆవకాయ పచ్చడి కోసం ఎదురు చూస్తుంటారు. ఇదంతా ఎందుకంటారా..? అమ్మగారింటి నుంచి ఆవకాయ పచ్చడి రావడం సహజం, కానీ అదే ఆవకాయ పచ్చడి మంత్రిగారి సతీమణి చేతుల మీదుగా తయారై మనం తినే పళ్లెంలోకి వస్తే.. ఆ సంతోషమే వేరు కదా! ఈ విషయంలో తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీసుకు వచ్చే అభిమానులు, ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు అదృష్టవంతులనే చెప్పాలి. ఇంతకీ విషయమేవి ఎటంటే..మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధురికి అమ్మలాంటి మనసు ఉందని ఆయన ఆఫీసుల్లో పనిచేసే సిబ్బంది చెబుతుంటారు. ఏటా వేసవి కాలం వచ్చిందంటే చాలు.. స్వయంగా మాధురి క్వింటాళ్ల కొద్దీ మామిడికాయ పచ్చళ్లు తయారు చేయిస్తారు. ఈ పచ్చళ్ల తయారీలో ఆమె కూడా స్వయంగా పాల్గొంటారు. మామిడి తురుము పచ్చడి, సన్న ముక్కల పచ్చడి, లావు ముక్కల పచ్చడి, అల్లం మామిడి పచ్చడి వంటి రకరకాలుగా మొత్తం పది రకాల మామిడి కాయ పచ్చళ్లు తయారు చేయిస్తుంటారు. ఇలా తయారైన పచ్చళ్లను ఏం చేస్తారో తెలుసా?మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయానికి వివిధ పనుల కోసం వచ్చే ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు, నాయకులకు మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేస్తుంటారు. ఆ సందర్భంగా మంత్రి సతీమణి మాధురి చేతుల మీదుగా తయారైన మామిడి కాయ పచ్చడిని కూడా వడ్డిస్తుంటారు. అంతేకాదు పొంగులేటి కుటుంబానికి చెందిన రాఘవ కన్ స్ట్రక్షన్స్, క్యాంపు ఆఫీసు, హైదరాబాద్ లోని తమ ఆఫీసుల సిబ్బందికీ జాడీల కొద్దీ పచ్చళ్లు పంపిస్తుంటారు. మరికొన్ని జాడీల పచ్చళ్లను తమ వియ్యంకుల కుటుంబాలకు, సమీప బంధువులకు కూడా పంపిస్తుంటారు. ఇలా ఏటా పచ్చళ్ల తయారీ ప్రక్రియను మంత్రి సతీమణి మాధురి ఎన్నో ఏళ్లుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు.

